ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 63 పేజీలు: 10+4 వెల: 6.50

నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి

బావిలో విషవాయువులు: 8 మంది మృత్యువాత

5లో

## గ్రూప్-1 నియామకాలకు మార్గం సుగమం



### అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్టు

### త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించే అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1 నియామకాలకు మార్గం సుగమం అయింది. జీవో నెం.29ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్ట్ కొట్టివేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలపై గల న్యాయపరమైన చిక్కులన్నీ తొలగిపోయినట్టయింది. కేసులన్నీ తొలగిపోవడంతో త్వరలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) అభ్యర్థులకు 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించే అవకాశం ఉంది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ చేస్తూ .. ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది.
జీవో 29 చెల్లుబాటును సవాల్‌చేస్తూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టి వేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టులపై 2024 ఫిబ్రవరిలో టిజిపిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వగా.. జూన్, 2024లో ప్రిలిమినరీ పరీక్షను అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించారు. మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రొవిజనల్ మార్కులను మార్చి 10న ప్రకటించగా.. మార్చి 30న జనరల్ ర్యాంక్స్‌ను టిజిపిఎస్‌సి ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రూప్-1 నోటిఫికేషన్‌లో జీవో నెం.29 ద్వారా తమకు అన్యాయం జరుగుతోందని కొంతమంది అభ్యర్థులు >>2

# కొత్త కోర్సులతో కొత్తబాట

### విద్యార్థి కేంద్రంగా వర్సిటీలు పనిచేయాలి

### మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులకే ప్రాధాన్యం

### అవసరమైన నిధులు, నియామకాలపై నివేదిక ఇవ్వండి

### వైస్ ఛాన్సలర్ల సమావేశంలో సిఎం రేవంత్



శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో ఐసిసిసిలో సమీక్ష నిర్వహించిన సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్4:** తెలంగాణలోని విశ్వవిద్యాలయాలన్నీ విద్యార్థుల కేంద్రంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం సూచించారు. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసిసిసిలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ విశ్వ విద్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థిక స్థోమతలేని కుటుంబాల నుంచే విద్యార్థులు వస్తున్నారని.. వారికి సరైన భవిష్యత్ కల్పించేలా మన బోధన ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్థిక స్థోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేటు విశ్వ విద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని.. వారితోఎదురయ్యే పోటీని ప్రభుత్వ విశ్వ విద్యాలయాల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే మనం బోధించాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. గతంలో నియమించిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారనే భావనతో పలు విశ్వవిద్యాలయాల్లో పెద్దగా ప్రాధాన్యం లేని కోర్సులను బోధిస్తున్నారని, వాటిని రద్దు చేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఆయా కోర్సులకు సంబంధించి ఉన్న ప్రొఫెసర్లకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలని సిఎం పేర్కొన్నారు.
కొందరు ప్రొఫెసర్లకు రిహాబిలిటేషన్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చొద్దని సిఎం సూచించారు. ఈ సందర్భంగా ఆయా >>2

## న్యూయార్క్ తరహాలో అతిపెద్ద ఎకోపార్కు

- రాజీవ్‌గాంధీ పేరుతో ఏర్పాటు
- కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాలకు మరో 1600 ఎకరాలతో పెద్ద వన్యప్రాణి సంరక్షణ కేంద్రం
- హెచ్‌సియుని ఫోర్త్ సిటీకి తరలించే యోచన
- ఉన్నతాధికారులతో సమీక్షలో డి.సిఎం భట్టి



శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్4:** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచంలోని అతిపెద్ద ఎకోపార్క్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదనలో హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ (హెచ్‌సియు), కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలభూమి మాత్రమే కాకుండా మరో 1600 ఎకరాలను కూడా సేకరించి మొత్తం 2000 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సింగపూర్‌నైట్ సఫారీ, న్యూయార్క్ సెంట్రల్ పార్క్ తరహాలో ఈ ఎకో పార్క్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లుసమాచారం. ఈఅంశంపై సమగ్రంగా చర్చించేందుకు మంత్రుల కమటీ అన్ని భాగస్వాములతో సంప్రదింపులు జరపనంది. హెచ్‌సియు ఏరియాలో చెట్ల తొలగింపు పనులను తక్షణమే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో హెచ్‌సియూ వివాదానికి చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కంచగచ్చిబౌలిలో రాజీవ్ పేరుతో ఎకోపార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సమాచారం. మొత్తం 2000 ఎకరాలలో గ్రీన్‌లంగ్స్ ఏరియా, బయోడైవర్సిటీ, ఎకోపార్క్‌ను ఏర్పాటు చేసి దానికి రాజీవ్‌గాంధీ పెట్టేందుకు మంత్రుల కమిటీ సిఫార్సులు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రుల కమిటీ ప్రతిపాదనలు ఇవ్వనున్నట్లు సమాచారం.
ఈక్రమంలో శుక్రవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అటవీ, రెవెన్యూ, హెచ్ఎండిఎ, జిహెచ్ఎంసిల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితోనూ చర్చిస్తుంది.
కమిటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సుప్రీంకోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌరసంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమా >>2

## బనకచర్లపై 'సుప్రీం'కు


### ఆ ఏపి ప్రాజెక్టుతో తెలంగాణ నీటి ప్రయోజనాలకు నష్టం

### అనుమతి లేకుండానే గోదావరి, కృష్ణా నదుల అనుసంధానానికి ఏపి యత్నం

### తెలంగాణ ప్రాజెక్టులలో పూడికతీతకు టెండర్లు: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో వాజ్యం వేస్తుందని నీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం జలసౌధలో ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి కృష్ణానదులపై అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించి ఆ రెండు నదులను అనుసంధానం చేసి ఇతర బేసిన్‌లకు నీళ్ల తరలించే యత్నం చేస్తున్నదని దీనిని తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసంఅడ్డుకోవాల్సిన అవసరంఉందని అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కారణంగా >>2



శుక్రవారం అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క

## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

### అకాల వర్షం వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు

### రైతులకు మంత్రి సీతక్క భరోసా

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** శుక్రవారం అకాల వర్షంతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, వర్షం వలన తడిసిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, నష్టమైన పంటకి అంచనా వేయాలని అధికారులకు మంత్రి సీతక్క. ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని అమృతండా, లక్ష్మీపూర్, కర్లపల్లి చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది. అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు భరోసా ఆమె కల్పించారు. అమృతండా గ్రామనివాసి బానోత్ సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించి నేనున్నానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అదేవిధంగా మొద్దులగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు >>2

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకు కాంగ్రెస్

### పిటిషన్లు దాఖలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందిన వక్ఫ్‌సవరణ బిల్లు 2025 ఉమీద్‌పై కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్‌చేసాయి. కాంగ్రెస్ ఎంపి మహ్మద్ జావేద్, మజ్లిస్ చీఫ్ హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానంలో అసదుద్దీన్ సవాల్‌చేసారు. ఈబిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని కాంగ్రెస్ >>2

## భద్రాద్రికి 'నవమి' ముస్తాబు

### సీతారాముల కల్యాణం, పట్టాభిషేక మహోత్సవం ఘనంగా జరిపేందుకు భారీ ఏర్పాట్లు

### భక్తులకు లోటు రాకుండా సౌకర్యాల కల్పన

### సమీక్ష జరిపిన మంత్రి తుమ్మల



శుక్రవారం భద్రాచలంలో శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాచలం, ప్రభాతవార్త :** అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారు లకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాములవారి కల్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాద పూర్వకంగాప్రవర్తించి అందరూతనివితీర కల్యాణం తిలకించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.
స్వామివారి కళ్యాణం వైభవపేతంగా జరి >>2

## కమిషన్ కొంచెం.. కోతలు ఘనం



### మహిళా సంఘాలకు భారంగా ధాన్యం సేకరణ

### మౌలిక వసతులకోసం భారీ వ్యయం

**హైదరాబాద్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలకు ధాన్యం సేకరణ భారంగా మారింది. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ధాన్యం సేకరణ బాధ్యతలు రెండుదశాబ్దాలుగా స్వయం సహాయక గ్రూపులకు ఇస్తున్నారు. ధాన్యం సేకరణ వ్యయం ప్రతి యేడు పెరుగుతోన్నది. కమీషన్ మాత్రం పదేళ్లుగా పెంచకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో మహిళా సంఘాలు కల్పించే షామియానా, కుర్చీలు ,తాగునీరు వంటి మౌలికవసతులకు మాత్రమే సింహాభాగం పోతున్నది. ధాన్యం సేకరణ చేసిన కమీషన్ కూడా సకాలంలో రాకపోవడంతో మహిళలు ధాన్యం సేకరణపై ఆసక్తి కనపరచడంలేదు. కమీషన్‌లో కోతలు ఉండటంకూడా వారిని ఇబ్బందుల్లోకి నెట్టుతోన్నది.
తెలంగాణ వ్యాప్తంగా 7572 కొనుగోలు కేంద్రాలు ధాన్యం సేకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. అందులో అత్యధికభాగం గ్రామీణభివృద్ధిశాఖ ఆధ్వర్యంలోని మహిళా సంఘాలకు ధాన్యం సేకరణ చేయడానికి కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తుంది. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ధాన్యానికి మహిళా సంఘాలకు క్వింటాలుకు పదే >>2




శుక్రవారం బ్యాంకాక్‌లో ఆరవ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశం సందర్భంలో వివిధ దేశాధినేతలతో ప్రధాని మోడీ

# బిమ్‌స్టెక్ దేశాల్లో యుపిఐ అమలుకు ప్రధానిమోడీ పిలుపు

**బ్యాంకాక్,ఏప్రిల్ 4:** బిమ్‌స్టెక్‌సదస్సు కోసం థాయిలాండ్‌పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ ఈదేశాలమధ్య చెల్లింపు వ్యవస్థలతో యుపిఐని అనుసంధానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చర్యతో సభ్యదేశాలమధ్య వ్యాపారం వాణిజ్యం, పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. అలాగే బిమ్‌స్టెక్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆరవ బిమ్‌స్టెక్ సదస్సులో ప్రధానిమోడీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్థానిక కరెన్సీలో వ్యాపారాన్ని ప్రోత్స హించే మార్గాలను అన్వేషించాలనిసూచించారు. విపత్తు సంసిద్ధత పునరావాసంపై ఒకరికొకరు సహకరించుకునేందుకు భారత్‌లో బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ ఏర్పాటుగురించి ప్రస్తావించారు. ఇటీవలే మైన్మార్, థాయిలాండ్‌లో భూకంపం సంభవించింది. థాయిలాండ్‌లో ఈ విపత్తు తీవ్రత స్వల్పంగానే ఉన్నా మైన్మార్‌లో తీవ్ర ప్రాణ ఆస్తినష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలో మోడీ నుంచి ఈ ప్రతిపాదన వచ్చింది. సదస్సులో బ్యాంకాక్ విజన్ 2030కి ఆమోదం లభించింది. బంగాళాఖాతంలో ఉమ్మడిశ్రేయస్సు భద్రతకు పరస్పరం కట్టుబడి ఉంటామని సభ్యదేశాలు అందులో స్పష్టంచేసాయి. బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్‌యూనస్‌తోప్రధాని భేటీ అయ్యారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో బంగ్లా చీఫ్‌తోపాటు మైన్మార్‌చీఫ్ మిన్ ఆంగ్ హ్లాయిర్‌తో కూడా భేటీ అయ్యారు. యూనస్ బాధ్యతలుచేపట్టాక భారత ప్రధానితో తొలిభేటీ ఇదే కావడం గమనార్హం. థాయిలాండ్‌నుంచి శ్రీలంకకు బయలుదేరిన మోడీ ఆదేశంలో మూడు రోజులపాటు పర్యటిస్తారు.

# కొత్త కోర్సులతో కొత్త బాట

>> యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు తమ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ల కొరత, భవనాలు, ఇతర వసతుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. యూనివర్సిటీల బాగుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం తెలిపారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు అంతా సమావేశమై తమ ఉమ్మడి సమస్యలు, అలాగే యూనివర్సిటీల వారీగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుతో సమావేశం కావాలని సీఎం సూచించారు. అనంతరం యూనివర్సిటీల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సీఎం సూచించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ఏ.శ్రీదేవసేన, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ప్రొఫెసర్ కె.పత్రాప్ రెడ్డి, డాక్టర్ టి.యాదగిరిరావు, ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రొ.జి.ఎన్.శ్రీనివాస్, ప్రొ.ఉమేష్ కుమార్, ప్రొ.సూర్య ధనంజయ్, ప్రొ.కిషన్ కుమార్ రెడ్డి, ప్రొ.టి.గంగాధర్, ప్రొ. ఏ.గోవర్ధన్, ప్రొ.వి.నిత్యానందరావు, ప్రొ.ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద ఎకోపార్కు

>> వేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సిఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సిఎస్ ఫోకస్ పెట్టారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జెఎసి సభ్యులతో సంప్రదింపులు జరుపనుంది.ప్రస్తుతం తెలంగాణలో గచ్చిబౌలి భూముల చుట్టూ వివాదం తారాస్థాయికి చేరుకుంది. 400 ఎకరాలను సుప్రీంకోర్టు కేసు ద్వారా స్వాధీనం చేసుకున్న రాష్ట్రప్రభుత్వం, టిజిఐఐసి ఆధ్వర్యంలో ఈ భూమిని పారిశ్రామిక అభివృద్ధికి వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న సమయంలో ఈ భూమిని హెచ్‌సియు విద్యార్థులు,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు టచ్ చేయొద్దని డిమాండ్ చేస్తుండటంతో, రాజకీయంగా ఈ వివాదం ముదిరింది.టిజిఐఐసి ఈ వివాదంపై స్పందిస్తూ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో హెచ్‌సియు భూములు లేవని స్పష్టం చేసింది. 21 ఏళ్ల క్రితం ప్రైవేట్ సంస్థకు కేటాయించిన భూమిని ప్రభుత్వం న్యాయపోరాటం ద్వారా తిరిగి స్వాధీనం చేసుకుంది. 2024 జూలై 19న హెచ్‌సియు రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్,రెవెన్యూ అధికారులు కలిసి సర్వే నిర్వహించి,హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని వెల్లడించింది. ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, భూవివాదం పరిష్కార మార్గాలు త్వరలో తేలనున్నాయి. వన్యప్రాణులున్న భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పర్యావరణవేత్తలు, విద్యార్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఫోర్త్ సిటీకి తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతరం ఆ ప్రదేశంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, ఎకో పార్క్ నిర్మాణం దిశగా ప్రభుత్వవర్గాలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.



శుక్రవారం బెంగళూరు ఎయిర్‌పోర్టులో చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్‌కు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# రైతుల ధాన్యానికి కటింగ్ పెడితే మిల్లర్లపై క్రిమినల్ చర్యలు

## రాబోయే వారం రోజులలో కొత్త రేషన్‌కార్డులు మంజూరు

## యాసంగి సన్నవడ్లకు రూ.500లు బోనస్ చెల్లిస్తాం

## శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్ళ మొదటి దశ ఏర్పాట్లు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల వద్ద నుంచి మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యంను కటింగ్ పెడితే చట్టపరంగా క్రిమినల్ చర్యలు చేపడతామని, అరకేజి ధాన్యం తరుగు తీసినా కేసులు పెట్టి మిల్లర్‌లను జైలుకు పంపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రం వ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని ఆయన చెప్పారు. శుక్రవారం కట్టుకాచారం గ్రామం వద్ద రూ.3కోట్ల వ్యయంతో నిర్మించనున్న రాయగూడెం టూ తక్కెళ్ళపాడు వయా కట్టుకాచారం రహదారి వరకు చేపడుతున్న రోడ్డు అభివృద్ధి, పటిష్టపర్చు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్దాపన చేసారు. అలాగే, బోదులబండ గ్రామం నందు గ్రామ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. అనంతనగర్ గ్రామం వద్ద రూ.2కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా జరిగిన ఆయా సమావేశాలలో ముఖ్యఅతిథి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రూ.950 కోట్లకు పైగా రోడ్డు నిర్మాణ పనులు మంజూర్ చేసినట్లు ఆయన చెప్పారు. కట్టుకాచారం గ్రామం మొత్తం మీద రూ.6కోట్ల 61 లక్షల పనులు మంజూర్ చేసినట్లు ఆయన చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాగానే కట్టుకాచారం గ్రామంకు బస్ సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. రాభోయే వారం రోజులలో కొత్త రేషన్‌కార్డులు మంజూర్ చేస్తామని ఆయన చెప్పారు. యాసంగి పంట కొనుగోళ్ళ లోను సన్నవడ్లకు రూ.500లు బోనస్ చెల్లిస్తామని ఆయన చెప్పారు. శ్రీరామనవమి తర్వాత రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలు అందరికి మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం గ్రీన్ చానల్ ద్వారా నాలుగు దశలలో నిధులు విడుదల జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ క్రింద సొంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం నాలుగు విడతలలో అందచేస్తామని ఆయన చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతరం విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని ఆయన చెప్పారు. రైతులకు, గృహ అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకే విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో 25లక్షల 65వేల మంది రైతులకు రూ.20వేల 671 కోట్లు నిధులను రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు ఆయన చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లుకే గ్యాస్ సిలెండర్ సరఫరా వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన చెప్పారు.

# ముంబయి ఇండియన్స్ ఆశలు చిత్తు చేసిన లక్నో సూపర్ జెయింట్స్

## 12 పరుగుల తేడాతో ముంబయి జట్టు ఓటమి



**లక్నో, ఏప్రిల్ 4:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 15వ మ్యాచ్‌గా జరిగిన లక్నో సూపర్ జెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్ల మధ్యజరిగిన శుక్రవారం మ్యాచ్ చివరివరకూ ముంబయి ఇండియన్స్ గెలుస్తుందన్న ధీమాను లక్నోజట్టు పటాపంచలుచేసింది. 12 పరుగులతేడాతో ముంబయిపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోసూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 203 పరుగులు చేసి ముంబయికి 204 పరుగుల లక్ష్యంవిధించింది. అయితే కేవలం 191 పరుగులు మాత్రమే చేసిన ముంబయి చేతులెత్తేసింది. ముంబయి స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్ ఒక్కటే అద్భుత బ్యాటింగ్‌చూపించాడు. 43 బంతుల్లో 67 పరుగులుచేసారు. ఇందులో తొమ్మిది ఫోర్లు ఒక సిక్స్ బాదాడు.చివరి ఓవర్‌లో ముంబయి గెలవడానికి 22 పరుగులు అవసరం అయింది. మొదటి బంతికి సిక్స్‌కొట్టిన కెప్టెన్ హార్థిక్‌పాండ్యా రెండో బంతికి 2 పరుగులుతీసాడు. మూడో బాల్ డాట్ అవ్వగా నాలుగోబాల్‌కూడా డాట్‌చేసాడు. బౌలర్ ఆవేశ్‌ఖాన్ ఇక ఐదో బంతికి కేవలం సింగిల్ మాత్రమే వచ్చింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఎల్ఎస్‌జి 20 ఓవర్లలో 8 వికెట్లనష్టంతో 203 పరుగులుచేసింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్, మార్క్‌రమ్‌లు అద్భుత ఓపెనింగ్ అందించారు. మార్ష్‌కేవలం 31 బంతుల్లో 60 పరుగులు చేసాడు. ఇందులో రెండు సిక్స్‌లు తొమ్మిది ఫోర్లు ఉన్నాయి.



శుక్రవారం బ్యాంకాక్‌లోని ఓ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ

# బనకచర్లపై 'సుప్రీం'కు

>> తెలంగాణకు నీటి కొరత ఏర్పడే అవకాశంఉందని అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నీటి పంపకాల ఒప్పందాలను ఉల్లంఘించేలా ఈ గోదావరి-బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తున్నారని దీనితో తెలంగాణలో సాగునీటికి, తాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు పొంచి ఉన్నాయని ఆయన భయాందోళన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందని అన్నారు. న్యాయపరమైన చర్యలు మొదలు పెట్టడానికి త్వరలోనే న్యాయనిపుణులతో ఒక సమావేశంఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. గోదావరి,కృష్ణా నదులలో తెలంగాణకు న్యాయంగా సంక్రమించే నీటి హక్కులను పొందడానికి న్యాయపోరాటం తీవ్రంగా చేస్తామని ఏఒక్క అవకాశం వదులుకోమని ఆయన తెలిపారు.అడ్వకేట్ జనరల్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు న్యాయపోరాటంకోసం అవసరమైన అంశాలతో నివేదిక రూపొందించాలని సూచించారు,. పోలవరం నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ బనకచర్ల హెడ్‌రెగ్యూలేటర్ ద్వారా రాయలసీమకు తరలిస్తారని ఆయన అన్నారు. గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డు 1980, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014కు భిన్నంగా గోదావరి నీటిని తరలిస్తున్నారని దుయ్యబట్టారు. గోదావరి నది యాజమాన్యబోర్డు, కృష్ణానది యాజమాన్య బోర్డు నుంచి ఏలాంటి క్లియరెన్స్ తీసుకోకుండానే ఆంధ్రప్రదేశ్ రెండు నదులను అనుసంధానం చేసి ఇతర బేసిన్‌లకు తీసుకొని పోతుందని ఆయన ఆరోపించారు. ఎపిఆర్ఎ 46(3)46(2)లను ఉపయోగించి కేంద్రం నిధులతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపేరుతో ఈ ప్రాజెక్టులను నిర్మించాలని చూస్తున్నదని ఆయన ఆరోపించారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కూడా ఏలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్నారని గతంలోనే తెలంగాణ అభ్యంతరం తెలిపిందని గుర్తుచేశారు. పర్యావరణం వంటిఅంశాలనుకూడా ఆంధ్రప్రదేశ్ ధిక్కరిస్తున్నదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ నిర్మించే ఏ అక్రమ ప్రాజెక్టుపై తెలంగాణ మౌనంగాఉండదని ఆయన హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలకుల కారణంగా తెలంగాణకు అన్యాయంజరిగిందని 44వేల క్యూసెక్కుల పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ 92600 క్యూసెక్కులకు కాలువ సామర్థ్యం పెంచారని ఆయన విమర్శించారు. తెలంగాణ లోని ప్రాజెక్టులలో పూడిక తీత టెండర్లు త్వరలో పిలుస్తామని తెలిపారు. చెరువుల్లో కూడా పూడికతీస్తామని తెలిపారు.

# భద్రాద్రికి 'నవమి' ముస్తాబు

>>గేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కల్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కల్యాణం టికెట్లు దేవస్థానం సిఆర్ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కల్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్‌ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్‌లో మూడు చోట్ల హెలిపాడ్లతో పాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు.

# హన్మకొండ కోర్టుకు బాంబు బెదిరింపు

**హన్మకొండ బ్యూరో,ఏప్రిల్4. ప్రభాత వార్త:** హనుమకొండలోని జిల్లా కోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపు రావడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. హనుమకొండలోని హైదరాబాద్ ప్రధాన రహదారిపై అదాలత్ ఏరియాలోని వరంగల్, హనుమకొండ జిల్లాల కోర్టు కాంప్లెక్స్‌లలో బాంబు ఉందని సమాచారం రావడంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. బాంబు స్క్వాడ్ బృందాలు, సుబేదార పోలీసు స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. కోర్టు ఆవరణలో, పార్కింగ్ స్థలంలో, భవనాలలోను తనిఖీ చేసి ఉత్త ఫేక్ ఫోన్ కాల్‌గా తేల్చారు.

# మార్గం సుగమం

>> కోర్టును ఆశ్రయించగా.. సుప్రీంకోర్టు శుక్రవారం వారి పిటిషన్‌ను తోసిపుచ్చింది. కోర్టు కేసులన్నీ క్లియర్ కావడంతో.. 563 గ్రూప్-1 పోస్టులకి సంబంధించిన నియామకాల కోసం 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలవడానికి టిజిపిఎస్‌సికి మార్గం సుగమం అయింది. కోర్టు కేసులన్నీ తొలగిపోవడంతో.. త్వరలోనే 1:2 అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం కమిషన్ నుంచి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గ్రూప్-1 పోస్టులకు సంబంధించి సుమారు 1200 మందిని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి పిలిచే అవకాశం ఉండనుంది.

# సుప్రీంకు కాంగ్రెస్

>> ఎంపి తన పిటిషన్‌లో వివరించారు. వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందిన క్రమంలో కోల్‌కత్తా, చెన్నై, అహ్మదాబాద్‌లలోని పలుచోట్ల ముస్లింలు నిరసనలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు. తమిళనాడులో సినీనటుడు విజయ్‌స్థాపించిన తమిళగ వెట్రి కజగం పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. దీనితో చెన్నై కోయంబత్తూర్ వంటి ప్రధాన నగరాల్లో టివికెకార్యకర్తలు బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. శాంతిభద్రతలకు భంగం కలుగకుండా చూసేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తం అయ్యారు. పారామిలిటరీబలగాలతోకలిసి జామియానగర్, జామియా మిలియా ఇస్లామియాతో పాటు పలు సున్నిత ప్రాంతాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల అష్టమి రా.7.32
పునర్వసు తె.5.32
వర్జ్యం మ.1.49 - మ.3.29
దు.ఉ.6.00-ఉ.7.37
శుభసమయం : లేదు
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. కుటుంబంలో ఏర్పడిన తగాదాలు పరిష్కారం.

**వృషభం :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మిథునం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి విదేశీపర్యటన అవకాశాలు పొందుతారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. జీవితభాగస్వామి నుండి ధనలాభం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. విలువైన పత్రాలు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**ధనుస్సు:** మీ అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తుసేకరణ.

**మకరం:** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. అనుకోని అతిథులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మీనం :** ఋణ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. గృహ నిర్మాణం ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి రైతును ఆదుకుంటాం

>> బర్ల సమ్మిరెడ్డి వారి తండ్రి అయినా బర్ల లక్ష్మారెడ్డి గత కొద్ది రోజుల క్రితం మృతిచెందగా, వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు నేను అండగా ఉంటానని అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఓ.సురేష్ కుమార్, ఏ.వో. జితేందర్ రెడ్డి,మండల తాహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో జోహార్ రెడ్డి, ఎంపీ ఓ, శరత్ బాబు, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానోత్ రవిచందర్, టిపిసిసి సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి,జెట్టి సోమయ్య, భూక్య సుమలత, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాడబోయిన రవి, గణపాక సుధాకర్,మిర్యాల యాదగిరి రెడ్డి, బద్దం లింగారెడ్డి, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, జక్కు రణదీప్ గౌడ్, భూక్య రాజు, రస్పుత్ సీతారాం నాయక్, తండా కృష్ణ, తండ రవి,తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, అమృత్ తండా, లక్ష్యం పురం, కర్లపల్లి గ్రామాల రైతులు, పాల్గొన్నారు.

# కమిషన్ కొంచెం.. కోతలు ఘనం

>> ళ్లుగా రూ. 32 చొప్పున కమీషన్ చెల్లిస్తున్నారు. అందులో 13రూపాయలు కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం ఇతర స్థిర,చర వ్యయాలకు వినియోగించాల్సి ఉంటుంది. మిగిలిన 19 రూపాయలు మహిళా సంఘాలకు దక్కుతాయి. గత మూడు సీజన్లుగా మహిళా సంఘాలకు చెల్లించే కమీషన్‌లలో కోత విధిస్తుండటంతో మహిళలు అసంతృప్తితో ఉన్నారు. గన్నీసంచుల పేరుతో అత్యధికంగా కోత విధిస్తున్నారని కొనుగోలు కేంద్రాలు నిర్వహించే మహిళా సంఘాలు ఆవేదన చెందుతున్నారు. గన్నీ సంచుల విషయంలో ఏలాంటి రాతపూర్వక ఉత్తర్వులు లేకున్నా అనధికారికంగా కోతలు విధిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. గతంలో మహిళా సంఘాలకు గ్రామానికి ఒకటి మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఇచ్చేవారని ఇప్పుడు వాటి సంఖ్యకూడా పెరిగిందని దీనితో కొనుగోలు మొత్తం కూడా తగ్గిపోతున్నది అందువల్ల నిర్వహణ వ్యయాలు పెరిగి లాభం తగ్గిందని మహిళలు అంటున్నారు.గ్రామంలో ఐదువేల క్వింటాళ్ళు ధాన్యం సేకరణచేస్తే లాభనష్ట రహిత బిందువుకు చేరుకొంటామని కొనుగోలు కేంద్రాలు పెరగడంతో అంత మొత్తం ధాన్యం సేకరణ చేయడం కష్ఠంగా మారుతోందని వారు అంటున్నారు. జనగామా జిల్లాలో 99 మహిళా సంఘాల ఆధ్వర్యంలో 10,402 మంది రైతుల నుంచి 46వేల మె.ట ధాన్యం సేకరణ చేశారు. కొనుగోలు చేసిన ఈ ధాన్యంకు కొనుగోళ్ళు ముగిసిన ఏడాది తరువాత డబ్బులు చెల్లిస్తారు. ఇచ్చే రూ.32 కమిషన్ నుంచి మండల,జిల్లా సమాఖ్యకు కూడా చెల్లించాల్సి ఉంటుంది. స్టేషన్‌ఘణపురం నమిలికొండ గ్రామంలోని శ్రీరామా మహిళా సంఘం 294 మందిరైతుల నుంచి 13178 క్వింటాళ్ళధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలలోరూ.3.41కోట్లు వేశారు. ధాన్యం సేకరణ మొదలైనప్పటి నుంచి సమిష్ఠింగా మహిళలు కేంద్రంను సజావుగా నిర్వహించాల్సి ఉంటుంది.జనగామ వ్యవసాయ మార్కెట్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే ఉదయలక్ష్మీ మహిళా సంఘం 110 మంది రైతులనుంచి 9511 బస్తాల ధాన్యం సేకరణ చేసి రూ.90లక్షల డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేయించారు. ఏటా పెరుగు తున్న వ్యయానికి అనుగుణంగా కమీషన్ పెంచకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు అధికంగా వ్యయం అవుతుండంతో మహిళా సంఘాలు ముందుకు రావడంలేదు. మహిళా సంఘాలు ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంది. నిజామా బాద్ కామారెడ్డి నల్లగొండ జిల్లాలోని 778 మంది రైతుల నుంచి రూ.22.99 కోట్ల విలువైన 9,908మెట్రిక్ ధాన్యం సేకరణ చేశారు. ధాన్యం సేకరణచేస్తున్న కమీషన్ సకాలంలో రాకపోవడం వచ్చినా దానిలో సగానికి కోత విధించడం భారంగా మారుతోందని మహిళలు వాపోతున్నారు. జగిత్యాల జిల్లాలో 2024-25 వానాకాలంలో 132 కొనుగోలు కేంద్రాల ద్వారా 9,10556 క్వింటాళ్ళు ధాన్యం సేకరణ చేయగా 2,91,37,792 కమీషన్ అసలే రాకపవోడంతో పాటు గత రెండువానాకాలం,యాసంగి సీజన్‌లలో కేవలం 50శాతం మాత్రమే చెల్లించారని, అంతకు ముందు 30శాతం కోత విధించి సంఘాలకు జమచేశారని మహిళ సంఘాలు వాపోతున్నాయి.

# విజయ డెయిరీ పాల సేకరణ ధర పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్4:** పాల సేకరణ ధరల్లో విజయ డెయిరీ పెంచింది. 7శాతం వెన్న గేదెపాల ధరను లీటర్‌కు 56 నుంచి రూ.59.50కు,10శాతం వెన్న ఉంటే రూ.80 నుంచి రూ.84.60కి పెంచింది. 3శాతం వెన్న ఉన్న ఆవుపాల ధర ఇప్పటి వరకు లీటర్‌కు రూ.40 ఉండగా రూ.36.50కు తగ్గించింది. ఈ ధరలు ఏప్రిల్1 నుంచి అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. గేదె పాలు విక్రయించే రైతులకు లబ్ధి చేకూరనుండగా, ఆవుపాలు అమ్మేవారికి కాస్త నష్టం కలగనుంది.



హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలతో మాట్లాడుతున్న కెసిఆర్

## హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో కెసిఆర్ భేటీ

### సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలి

**మర్కుక్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భేటీ అయ్యారు. బిఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణ, సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగ సభపై చర్చించినట్లు సమాచారం. ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభ కోసం ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని మాజీ మంత్రులు, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలకు సూచించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, వాణీదేవి, దాసోజు శ్రవణ్, కెపి.వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మారావుగౌడ్, మాగంటి గోపినాథ్, బండారి లక్ష్మారెడ్డి, డి.సుధీర్‌రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, కొప్పుల మహేష్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్‌రెడ్డి, మాలిరెడ్డి కిషన్‌రెడ్డి, క్యామ కార్తీక్‌రెడ్డి, మన్నె గోవర్ధన్‌రెడ్డి, జయసింహ, మన్నె క్రిశాంక్, గజ్జల నగేష్, కుమారి నివేదిత సాయన్న, శ్రీశైల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టులో

## శ్రీచైతన్య స్కూల్ 13వసారి వరల్డ్ ఛాంపియన్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** అమెరికా నాసా, ఎన్ఎస్ఎస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్ 2025లో శ్రీచైతన్య స్కూల్ వరుసగా 13వ సారి విజయ దుందుభి మోగించింది. ప్రపంచవ్యాప్తంగా 25 దేశాలు పాల్గొన్న ఈ పోటీలో ఇండియాకు మొత్తం 60 అవార్డులు రాగా అందులో 50 .. అంటే 30 అవార్డులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం ద్వారా ఇండియాను ప్రపంచ నం.1 గా నిలబెట్టారు. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమ మాట్లాడుతూ వరుసగా మూడవసారి కూడా శ్రీచైతన్య స్కూలు క్యాష్ అవార్డులను గెలుచుకోవటం గర్వకారణమన్నారు. ఇంతవరకు ప్రపంచంలో ఏ విద్యాసంస్థ ఇటువంటి ఘనత సాధించలేదని ఆమె అన్నారు. సీమ మాట్లాడుతూ మొత్తంగా శ్రీచైతన్య స్కూలు, ఈ కాంటెస్ట్‌లో ప్రపంచస్థాయిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులతో సహా 30 అవార్డులను గెలుచుకుందని తెలిపారు. ఇండియా గెలుచుకున్న 60 అవార్డులలో సగానికి సగం 30 అవార్డులను శ్రీచైతన్య విద్యార్థులే కైవసం చేసుకున్నారని తెలిపారు. తమ స్కూలు నుండి 30 అవార్డ్ విన్నింగ్ ప్రాజెక్టులలో 369 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. సాధించిన మొత్తం అవార్డుల సంఖ్యలో కానీ, క్యాష్ అవార్డుల సంఖ్యలో కానీ, ప్రపంచంలో మరే ఇతర విద్యాసంస్థ కూడా శ్రీచైతన్య స్కూల్ దరిదాపుల్లో కూడా లేదని తెలిపారు. వరుసగా 13వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థలను ఇంతటి ఘన విజయంతో ప్రపంచ నం.1 గా నిలపటంలో భాగస్వాములైన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బందిని సీమ అభినందించారు.


**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT II)**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001.**

**CASE NO.OA/101/2025**

Punjab National Bank
Vs
Sri Pallapothu Vengala Rào

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**Sri Pallapothu Vengala Rao, S/o. Sri. P.Kondaiah,** Age: 28 Years, Occ: Pvt. Service, R/o. H.No.4-9-523/4, P.No.49, Road No.6, RTC Colony, Vinayaka Nagar, Phase-2, Hayathnagar, R.R. District-501505 ...Defendant

Please take the summons in the above **O.A. No.101/2025** filed by the applicant for recovery of money of **Rs.87,28,977.11 ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 12/05/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **12/05/2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **02nd of April, 2025.**
(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.**

**O. A. No. 620 of 2024**

Between:
Kotak Mahindra Bank Ltd. ...Applicant
And
M/s. JSR Company & Ors. ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **M/s. JSR Company** Rep. by its Proprietor **Mr. Jangam Sudhakar Reddy,** Office at # 3-9-620/1, Plot No.16, Road No.2, Pragathi Nagar, Near Mayuri Bar & Restaurant, Chinthalkunta, L B Nagar, Hyderabad-500068. Also at: **M/s JSR Company,** Office at: Sy.No.128 & 129, Deshmukh Village, Pochampally, Nalgonda-508284.
2. **Mr. Jangam Sudhakar Reddy, S/o. J.Janga Reddy,** Aged about 68 years, Occ: Proprietor of M/s. JSR Company R/o. 3-9-620/1, Plot No.16, Road No.2, Pragathi Nagar, Near Mayuri Bar & Restaurant, Chinthalkunta, L.B.Nagar, Hyderabad-500068.
3. **Mrs. Jangam Jyothi, W/o. J.Sudhakar Reddy,** R/o. H. No. 3-9-620/1, Plot No.16, Road No.2, Pragathi Nagar, Near Mayuri Bar & Restaurant, Chinthalkunta, L.B.Nagar, Hyderabad-500068. ....Defendant/s

Please take the summons in the above O.A. No. 620/2024 filed by the applicant for recovery of money of **Rs.59,92,120.28** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 15/05/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **15-05-2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and seal of this Tribunal on this day 2nd of April, 2025.**
(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons


# బట్టబయలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ ఫెవికాల్ బంధం

### మజ్లిస్‌ను గెలిపించేందుకు పోటీకి దూరమైన రెండు పార్టీలు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనమేం కావాలి?: కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ బిజెపి చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం కొనసాగుతోంది. డీలిమిటేషన్ పేరుతో మొన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటయ్యాయని, త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నాయన్నారు. ఈ బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని అన్నారు. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయి. అట్లాగే నిన్న పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై నిర్వహించిన ఓటింగ్ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసాయన్నారు. తాజాగా జిహెచ్ఎంసి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌కు చివరి రోజు. అయినప్పటికీ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టకుండా మజ్లిస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచాయి. ఇక అవినీతి కేసుల సంగతి సరే సరి. ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా కాంగ్రెస్ నాయకులంతా కోడైకూశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, ధరణి పోర్టల్‌లో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ అవినీతి చేశారని పదేపదే ప్రచారం చేశారు. అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు పంపుతామని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. తీరా గెలిచాక డబ్బు సంచులకు అమ్ముడుపోయి బిఆర్ఎస్‌తో కుమ్మక్కై అవినీతి కేసులన్నీ నీరుగారుస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అంటూ ప్రశ్నించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడంవల్ల గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిసిలు పోటీ చేయాల్సిన 30 చోట్ల మజ్లిస్ పోటీ చేసి గెలిచింది. ఇప్పుడు బిసి జాబితా ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంవల్ల విద్య, ఉద్యోగాల్లో బిసిలకు తీరని అన్యాయం జరగబోతుందని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ చేతుల్లో పెట్టడానికి సిద్ధమయ్యాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలు, కుమ్మక్కు రాజకీయాలపై తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.



### బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్, సైబర్ నేరాల నివారణకు

## నిజామాబాద్ జిల్లా పోలీసుల ఆన్‌లైన్ స్పెషల్‌డ్రైవ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** బెట్టింగ్ యాప్ గోల్‌మాల్, సైబర్ నేరాల నివారణకు నిజామాబాద్ జిల్లా పోలీసులు ఆన్‌లైన్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది లక్షలాది రూపాయలు పోగొట్టుకుని ఆత్మహత్యలకు పాల్పడడం తెలిసిందే. బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేక కుటుంబాలు వీధిన పడడం విదితమే. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రమోటర్లు, సినీ ప్రముఖులు, వీటికి మద్దతు ఇస్తున్న యూట్యూబర్లపై హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్‌లో కేసులు నమోదు చేయగా ఈ కేసులను విచారించేందుకు సర్కారు ప్రత్యేకంగా సిట్‌ను ఏర్పాటు చేసింది. సిఐడి డిజి శిఖాగోయల్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్‌కు ఐజి రమేష్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌లపై ఒకవైపు సిట్ విచారణ చేస్తుండగానే నిజామాబాద్ జిల్లా పోలీసులు ప్రజలను ఈ విషయంలో చైతన్యవరిచేందుకు ఆన్‌లైన్‌లో స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. బెట్టింగ్ యాప్‌ల గోల్ మాల్‌తోపాటు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండా లని, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్లు చేసి తాము పోలీసులమని, ఐటీ అధికారులమని, సిబిఐ అధికారులమని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే 1930 లేదా 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఈ సందర్భంగా తెలిపారు. బెట్టింగ్ యాప్‌లు, సైబర్ నేరాలు ఎన్నో కుటుంబాలను చిధ్రం చేస్తున్న నేపథ్యంలో ఈ విషయంలో అన్ని వర్గాల వారు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. బెట్టింగ్ యాప్‌ల మాయాజాలానికి ఎవరు లొంగిపోవద్దని, లేని డబ్బులకు ఆశపడి ఉన్నదాన్ని పోగొట్టుకోవద్దని ఆయన కోరారు. ఈ విషయంలో అనుమానితుల వివరాలను పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. ఈ తరహా నేరాలపై జిల్లావ్యాప్తంగా అందరు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.


తెలంగాణ ప్రభుత్వం
**బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్ జిల్లా**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Lr.No.MCB/E1/01/2025-26 తేది: 03.04.2025
బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో సాధారణ నిధుల క్రింద వివిధ అభివృద్ధి పనుల కొరకు నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్ ఫారం http://tender.telangana.gov.in పై ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. మరియు క్రింది షెడ్యూల్ తేదీలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నుండి చూడవచ్చును. I. బిడ్ ప్రారంభం: 03.04.2025 మ.12.00గం. II. బిడ్ ముగింపు : 09.04.2025 సా.04.00గం. III. బిడ్ మూల్యాంకనం: 09.04.2025 సా.04.01గం. మరి ఏవైనా వివరాలకు దిగువ సంతకందారుని కార్యాలయ వేళలలో సంప్రదించవచ్చును. నోటీసు బోర్డుపై కాపీ అంటించబడినది.
సం/-. కమిషనర్, బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్.
DIPR.NO. 45-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 04.04.2025



**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
**Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)**
NIT No. 04/CRDA-14023(34)/1/2025-ESM, Dated:03.04.2025
**E Procurement Tender Notice**
**Name of Work** :APCRDA-"Expression of Interest for Establishment and Operation of Construction and Demolition (C & D) Waste Recycling Plant of 50 TPD capacity in Amaravati capital city.
The bid can be downloaded on AP e-procurement portal from 07.04.2025 to 22.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 22.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 22.04.2025 @16.00Hrs.For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada.



**సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్**
భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ
జవహర్‌లాల్ నెహ్రూ భారతీయ చికిత్స మరియు హోమియోపతి అనుసంధాన్ భవన్
నం.61-65, ఇనిస్టిట్యూషనల్ ఏరియా, 'D' బ్లాక్ ఎదురుగా, జనక్‌పురి, న్యూఢిల్లీ-110058
No.2-11/2023-CCRAS/Rectt. తేది:
**ప్రకటన నం. 02/2025**
న్యూఢిల్లీ, CCRAS హెడ్ క్వార్టర్స్‌లో డిప్యుటేషన్ ప్రాతిపదికపై, పే మేట్రిక్స్ లెవెల్-7 వద్ద అకౌంటెంట్ మరియు పే మేట్రిక్స్ లెవెల్-8 వద్ద అకౌంట్స్ ఆఫీసర్ యొక్క ఒక్కొక్క ఉద్యోగం యొక్క భర్తీ నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి. ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన వెలువడిన తేదీ నుండి 60 రోజులలోపుగా (రెండు రోజులు కలిపి) నిర్దేశిత నమూనాలో దరఖాస్తు పంపవలెను. కౌన్సిల్ యొక్క వెబ్‌సైట్ **www.ccras.nic.in** నుండి తదుపరి వివరాలు మరియు దరఖాస్తు నమూనా డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Rectt.)
CBC 17216/11/0020/2425 CCRAS, న్యూఢిల్లీ


# బసవతారకం ఆస్పత్రిలో కేన్సర్ రీసెర్చ్ సెంటర్

### ప్రారంభించిన ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ




**హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్లో కొత్తగా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ప్రారంభమైంది. ఈమేరకు శుక్రవారం ఆసుపత్రి ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ఎన్ఆర్ఐ సుద్నగుంట కళ్యాణి- ప్రసాద్ రూ. 10 కోట్ల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లా డుతూ 'నాన్న ఎన్టీఆర్ గారి ఆశయంతో ఈ హాస్పిటల్ స్థాపించబడింది. క్యాన్సర్ వ్యాధితో బాధపడే వారికి అత్యుత్తమ చికిత్సను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తోంది 2000లో 110 బెడ్లతో ప్రారంభమైన ఈ హాస్పిటల్, నేడు 650 బెడ్ల సామర్థ్యంతో వరల్డ్ క్లాస్ కేన్సర్ హాస్పిటల్‌గా ఎదిగింది ' అని చెప్పారు. కొత్త ఏడాదిలో కొత్త రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, క్యాన్సర్ పరిశోధనలను మరింత అభివృద్ధి చేయడం ఒక శుభారంభంఅని పేర్కొన్నారు. దేశంలో కేన్సర్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, చికిత్సతో పాటు పరిశోధనలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా దాతలు కళ్యాణి- ప్రసాద్ దంపతులకు బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగాన్ని అవమానిస్తున్న రేవంత్

### రాహుల్‌కు రాసిన లేఖలో హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. మీరు రాజ్యాంగ విలువల గురించి దేశం మొత్తం తిరిగి మాట్లాడుతుంటే, రేవంత్ తన అనాలోచిత, అవగాహనరాహిత్యం వల్ల నిత్యం రాజ్యాంగ్యాన్ని అవమానిస్తున్నారని రాహుల్‌గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎంఎల్ఎలు పార్టీ ఫిరాయిస్తే ఆటోమేటిక్‌గా డిస్‌క్వాలిఫై అయ్యేలా చట్టం చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు విరుద్ధంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ఎంఎల్ఎల పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని చెప్పారు. ఇదే విషయంపై సుప్రీం కోర్టును సైతం అవమానపరిచే విధంగా అసెంబ్లీ లోపల,వెలుపల చేసిన రేవంత్ వ్యాఖ్యల పట్ల సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుపట్టిందని లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బుల్డోజర్ రాజ్‌ను వ్యతిరేకిస్తున్న మీరు తెలంగాణలో రేవంత్ రెడ్డి చేస్తున్న బుల్డోజర్ రాజ్ పాలనపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఇక్కడ హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట బుల్‌డోజర్లు పంపి పేద,మధ్య తరగతి ఇండ్లు కూలగొడుతున్నారని లేఖలో పేర్కొన్నారు.


**శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము, కొమురవెల్లి గ్రామము & మండలము, సిద్దిపేట జిల్లా**
**సీల్డు టెండర్ కమ్ బహిరంగ వేలము ప్రకటన**
ఆర్.సి.నెం.యస్.యం.డి.కె/43/2021, తేది: 04.04.2025
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! పెద్యూలులో తెలిపిన వివిధ ఐటమ్‌లకు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము పరిధిలో ఈ క్రింద తెలుపబడిన విధముగా సీల్డు టెండర్ కమ్ బహిరంగ వేలములు కార్యనిర్వహణాధికారి వారిచే తేది: 11.04.2025 రోజున మధ్యాహ్నం 2.00గం.లకు దేవాలయ కార్యాలయము నందు నిర్వహించబడును.
సీల్డు టెండర్ కమ్ బహిరంగ వేలము పెద్యూలు

| క్ర.సం. | వివరములు | ధరావత్తు సొమ్ము | కాలపరిమితి: |
|---|---|---|---|
| 01 | సెల్‌ఫోన్స్ భద్రపర్చుకొను లైసెన్స్ హక్కు | 5,00,000-00 | 12.04.2025 నుండి 31.03.2026 |
| 02 | రాతిగీరల ప్రక్కనగల షాపింగ్ కాంప్లెక్స్‌నందు షాపులలో తాత్కాలిక లైసెన్స్ పద్ధతిపై వ్యాపారము చేసుకొను హక్కు (షాపునెం.2,3,20 మరియు25) | 30,000-00 షాపు ఒక్కంటికి | 12.04.2025 నుండి 31.03.2026 |
| 03 | అన్నదాన సత్రము ముందుగల దేవాలయం షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపులలో తాత్కాలిక లైసెన్స్ పద్ధతిపై వ్యాపారము చేసుకొను హక్కు (షాపు నెం.1 నుండి 10 వరకు) | 30,000-00 షాపు ఒక్కంటికి | 12.04.2025 నుండి 31.03.2026 |
| 04 | పాత ఇనుప సామాగ్రి బహిరంగ వేలము ద్వారా విక్రయము కిలో ఒక్కంటికి హెచ్చున | 10,000-00 | -- |
| 05 | ప్రయివేటు సెక్యూరిటీ నిర్వహణ (సీల్డు టెండర్) | 50,000-00 | 12.04.2025 నుండి 31.03.2026 |

పై వేలములో పాల్గొనువారు పైన తెల్పిన విధముగా ఆయా ఐటమ్‌లకు డిపాజిట్ సొమ్మును ఏదేని జాతీయ బ్యాంక్ నందు కార్యనిర్వహణాధికారి, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము, కొమురవెల్లి వారి పేరున చెల్లుబాటు అయ్యే విధముగా డి.డి.లను తేది: 11.04.2025 రోజున మధ్యాహ్నం 01.00గం.ల వరకు పెద్యూలుకు జతపర్చి టెండర్ బాక్స్ నందు వేయవలెను. సీల్డు టెండర్ కమ్ బహిరంగ వేలమునకు:- పెద్యూలు కొరకు దరఖాస్తు చేసుకొను తేది: 05.04.2025 నుండి 10.04.2025 సాయంత్రం 5.00 గం.ల వరకు. పెద్యూలు జారీ చేయు తేది: 09.04.2025 రోజున సాయంత్రం 5.00గం.ల వరకు. పెద్యూలు ఒక్కంటికి ధర రూ.2,000-00 నగదు చెల్లించి పొందగలరు. గమనిక : హెచ్చుపాటదారులు పాట ముగిసిన తదుపరి (30) రోజులలో మొత్తం పాట సొమ్ము చెల్లించవలెను. లేని యెడల వారి టెండరు రద్దుపరచి, చెల్లించిన సొమ్ము జప్తు చేసి, తిరిగి వేలము నిర్వహించబడును. ఎలాంటి ఆక్షేపణలు చెల్లనేరవు.
సం/-. కార్యనిర్వహణాధికారి, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము, కొమురవెల్లి గ్రా॥ & మం॥, సిద్ధిపేట జిల్లా.
DIPR.NO. 26-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 04.04.2025


## అమెరికా ఎన్ఎస్ఎస్ కాంపిటేషన్‌లో అవార్డులు గెలిచిన నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, నాసా ప్రోత్సహించిన నేషనల్ స్పేస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కాంపిటేషన్ 2024-25 విద్యా సంవత్సరంలో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. వరల్డ్ గ్రాండ్ ప్రైజ్‌తోపాటు వరల్డ్ నెం.1 స్థానంలో 12 సెలక్షన్స్ నారాయణ విద్యార్థులు దక్కించుకున్నారు. ఇండియాలో మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇలాంటి అరుదైన రికార్డ్ సాధించలేదు, వరల్డ్ నెం. 2 స్థానంలో 17, వరల్డ్ నెం.3 స్థానంలో 14 సెలక్షన్స్‌తోపాటు 55 హానరబుల్ ప్రైజ్‌లను నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ సింధూర నారాయణ, శరణి నారాయణ పేర్కొన్నారు. మొత్తం 99 ప్రాజెక్టుల్లో విజయకేతనం ఎగురవేసినట్లు తెలిపారు. విజేతల్లో నారాయణ విద్యార్థుల సక్సెస్ శాతం అంతర్జాతీయ స్థాయిలో 34.1 శాతం ఉండగా, జాతీయస్థాయిలో 58.5 శాతంగా ఉందన్నారు. ఈ ఘనవిజయంతో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ నారాయణ విద్యార్థుల విజయప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోందన్నారు. నేషనల్ స్పేస్ సొసైటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కాంటెస్టులో ప్రపంచవ్యాప్తంగా వందలాది విద్యాసంస్థల నుండి వేలాది ప్రాజెక్టులతో ఈ కాంపిటీషన్‌లో పాల్గొంటాయని తెలిపారు.
ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా ప్రోగ్రామ్స్‌ను అమలుపరుస్తున్న ఏకైక స్కూల్ నారాయణ మాత్రమే అన్నారు. అందుకోసం సిఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్స్‌ను రూపొందించామన్నారు. వాటి ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో సింహాభాగం నారాయణ విద్యార్థులు విజయం సాధించటం అనవాయితీగా కొనసాగుతోందన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలలో నారాయణ విద్యార్థులు సాధిస్తున్న నిరంతర ఘనవిజయాల వెనుక నారాయణ సుపీరియర్ ప్లానింగ్, సూపర్లేటివ్ టీచింగ్ వెన్నుదన్నుగా నిలుస్తున్నాయన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా సిబిఎస్ఈతో కూడిన ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్‌ను ప్రవేశపెట్టి, విద్యనందించటం వలనే ఇలాంటి ఎన్నో అద్భుత ఫలితాలు వెలువడుతున్నాయన్నారు. ప్రాథమిక దశ నుండే శాస్త్ర, సాంకేతిక అంశాలపై పరిజ్ఞానం పెంచుకోవటంతోపాటు, నూతన ఆవిష్కరణలు కనుగొనే దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఘనవిజయం సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె పునిత్ ప్రత్యేకంగా అభినందించారు.


మిగిలిన షేర్‌హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్**
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్
గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: ఫోన్ నం: 0522-3119593
వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscootersindia@gmail.com

[illegible]

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)
(షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : ఏప్రిల్ 05, 2025
ఎక్వైరర్ తరపున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)


# కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ

### కొనసాగుతున్న స్టీల్ వ్యర్థ పదార్థాల తొలగింపు

### నిరంతరాయంగా మట్టి తవ్వకాలు, డి వాటరింగ్ ప్రక్రియ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి టన్నెల్లో యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి నిత్యం సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలును లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ, మట్టి తవ్వకాలు చేపడుతూ 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి, బురదను, బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియజేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సహాయక చర్యల పురోగతిపై ప్రతి రోజూ సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాసులు, జిఎస్ ఐ అధికారులు రాజ్ కుమార్, జెపి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ
అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
NIWAS HOUSING FINANCE

**స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))**

ఇదిలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (చట్టం) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేశారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేది | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNSGRLAP-05230031475 | 1. యాదగిరి కమ్మరి (రుణగ్రహీత) 2. స్వాతి కమ్మరి (సహ-రుణగ్రహీత) | రూ.7,65,803/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే) తేది: 16-జనవరి-2025 | 02-04-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి వున్నది : సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా గజ్వేల్, సిద్ధిపేట జిల్లా, యం.పి.వర్గల్, జి.పి.వేలూరు పరిధిలోని సిద్ధిపేట జిల్లా, T.S వర్గల్ మండలం, వేలూరు గ్రామం వద్ద ఉన్న 1007.00 చ.అడుగుల A.C.C ప్లింత్ ఏరియా కలుపుకుని 422.00 చ.గజాలు లేదా 352.84 చ.మీటర్ల కొలత గల ఇంటి నం. 5-91 (అసెస్‌మెంట్ నం. 491 ప్రకారం) కలిగిన ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు సరిహద్దులవే: తూర్పు : దీర్ల కుమార్ యొక్క ఇల్లు, పడమర : కో-ఆపరేటివ్ బిల్డింగ్, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : కె.యాదగిరి యొక్క బహిరంగ స్థలం.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేది | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNKRN0HL-03230029787 | 1. గీకూరు సాగర్ (రుణగ్రహీత) 2. గీకూరు శ్రీలత (సహ-రుణగ్రహీత) 3. గీకూరు పద్మ (సహ-రుణగ్రహీత) | రూ.7,94,100/- (రూపాయలు ఏడు లక్షల తొంభై నాలుగు వేల ఒక వంద మాత్రమే) తేది: 16-జనవరి-2025 | 02-04-2025 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి వున్నది : సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, కూచనపల్లి గ్రామం వద్ద ఉన్న 375 చ.అడుగులు ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా, 165 చ.గజాలు లేదా 137.94 చ.మీటర్ల కొలత గల భూమిలో ఆర్.సి.సి. ఇంటి నం. 2-45ఎ, కలిగిన ఆస్తి మొత్తం అదంతా, క్రింది విధంగా సరిహద్దులు : తూర్పు : గీకూరు పద్మ యొక్క ఇల్లు మరియు రేగొండ రోడ్డు, పడమర : మడప ప్రమీల భూమి, ఉత్తరం : పేడమకి వెంకటయ్య యొక్క ఇల్లు మరియు 6 అడుగుల దారి, దక్షిణం : తాళ్ళపల్లి సుభాష్ యొక్క ఇల్లు.

ప్రదేశం : సిద్దిపేట, తెలంగాణ
తేదీ : 05.04.2025
సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరవున

వార్త

కృతజ్ఞత మూడు రూపాల్లో ఉంటుంది. అది గుర్తుంచుకోవడంలోనూ, మాటల వ్యక్తీకరణలోనూ, తిరిగి ఇవ్వడంలోనూ కనిపిస్తుంది.

-ఇ. గిబ్బన్

# కాలం కాని కాలంలో..

తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నిన్నటివరకు వడగాల్పులు నేటి నుంచి వడగళ్లు. ఏదిఏమైనా సామాన్యునికి సైతం 'వడ' దెబ్బ తప్పడం లేదు. వేసవి తాపాన్ని ముందుగానే చవిచూసిన వారు అకాలవర్షాలకు ఆశ్చర్య పోతున్నారు. కాలాలు, రుతువులు, కార్తెలు.. ఇవన్నీ ప్రాచీనకాలం నుంచి ఖగోళ శాస్త్రం నుంచి వచ్చినవే. ఉరుములు, మెరుపులు, పిడుగులు ఇవేమీ ఇప్పటివి కాదు. సృష్టితో పాటే పుట్టాయి. అయినా ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధి జరిగాక ఏక్షణాన ఎక్కడ పిడుగులు పడతాయో చెప్పగలుగుతున్నారు. ఒకప్పుడైతే ఆకాశవాణి మాధ్యమంలో వర్షసూచన చెప్పిన సమయానికి వర్షంరాక, ఇక రాదనుకున్న సమయంలో వానచినుకుల గందరగోళం వలన రైతు దిగాలుపడేవాడు. పనల మీద నున్న పంటను జాగ్రతనతపరచుకునే సమయమూ ఉండేదికాదు. ఇప్పుడలాకాదు. చిరుజల్లుల సవ్వడిలు చిటపటలాడకుండానే వాతావరణ సూచన చెవిన పడుతుంది. ఇలా ఉంటే ఎల్‌నినో పుణ్యమా అని కాలంకాని కాలంలో వానలు,ఎండలు జనాన్ని ఇబ్బంది పెడుతున్నాయి.అకాల వర్షాలు వచ్చినప్పుడల్లా జనంపరుగులు తీస్తున్నారు. అయినా తమ పంట ఉత్పత్తులను కాపాడుకోలేకపోతున్నారు. ప్రధానంగా ఈ రోజుల్లో మామిడి తోటలకు బాగా నష్టం వాటిల్లుతోంది. పూత దశ దాటి కోత దశకు చేరుకునే సమయంలో వర్షాల ప్రభావం మామిడి దిగుబడిపై పడింది. అసలే మామిడి పూత ఆలస్యమైన కారణంగా మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. రాబడి మీద ఆశ వదులుకున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లే ఉంది వారి పరిస్థితి. తెలంగాణలో గురువారం నాడు ఉన్నట్టుండి వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో ఒక్కసారిగా పిడుగులు పడి దాదాపు 20 మేకలు మృతిచెందాయి. పిడుగులపై హెచ్చరికలున్నా జీవాల మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యమైన పనికాదు. రెండు,మూడు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. అయినా హైదరాబాద్ నగరం తడిసి ముద్దయ్యింది. ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. పలు చోట్లవృక్షాలు సైతం నేలవాలాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులతో వర్షానికి నేలకొరిగిన చెట్లను డిఆర్‌డిఎ బృందాలు తొలగిస్తే తప్ప ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకోలేకపోయారు. నగరంలోని భారీ సంపుల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడటంతో వరద నీటిలో జనావాసాలు మగ్గిపోయాయి. అటువైపుగా జనం కదలికలు ఆగిపోయాయి. జంట నగరం చాలాసేపు జల దిగ్బంధంలో ఉండిపోయింది. రోడ్లన్నీ ఏరులైపారింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు రైతులు బలయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో చెట్లు కొమ్మలు విరిగి రహదారులను దిగ్బంధనం చేశాయి. కుండపోతవర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్ లోనూ కుంభవృష్టి కురిసింది. ద్రోణి ప్రభావంతో క్యుములో నింబస్ మేఘాలు ఏర్పడినందున వివిధ ప్రాంతాలలో భారీవర్షాలు కురిశాయి. ఈ విషయాన్ని వాతావరణశాఖ ముందుగా చెప్పినా అప్రమత్తమయ్యే అవకాశం లేని చోటల్లా పంటలు నాశనమయ్యాయి.కళ్లాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. మరో మూడు రోజులు ఇలాంటి పరిస్థితులే ఉన్న కారణంగా వాటిని సంరక్షించుకోవడం కష్టమే. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ ఉష్ణోగ్రతల కంటే మూడు డిగ్రీలు సెల్సియస్ మేరతగ్గాయి. నేడో రేపో ఉత్పత్తులు చేతికంది మార్కెట్‌కు తోలితే రాబడి దొరకబుచ్చుకోగలమన్న కన్న ధాన్యం, మామిడి కాయలు నేలనంటాయి. వ్యవసాయ మార్కెట్‌లలో ఎండబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. ఒకవేళ ఎండకు ఎండే పరిస్థితి వచ్చినా మొలకలొచ్చేస్తాయి. కొనేవారెవరూ ఉండరు. ఆరబెట్టిన పొగాకు వానకు తడిసింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యాలన్నీ పాడయ్యాయి. పసుపు,మక్కలు తడిసిపోయాయి. మిర్చిబస్తాలు తడిసాయి. టమోటో తోటల్లోకి చేరిన నీరు ఆ పంట ఉత్పత్తులకు ఏమేరకు నష్టం చేకూరుస్తాయో అప్పుడే చెప్పలేం. ఆంధ్రా ప్రాంతంలో శుక్ర, శనివారాలు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తాజిల్లాల్లో పిడుగులు పడే అవకాశమున్నందున గాలివానకు తడిసి ఏ చెట్టు కిందకో చేరాలనేప్రయత్నం చేయవద్దని విపత్తు నిర్వహణ సంస్థ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఇలాంటి వర్షాలు పంటలకు ఎంత నష్టం కలిగిస్తాయో అంతేస్థాయి నష్టాలను భాగ్యనగర వాసులకు కలిగిస్తాయి. ట్రాఫిక్ రద్దీగా తయారై జనం ముందుకు కదిలేఆస్కారం కనిపించదు. నేలవాలిన చెట్లు, తెగిపడిన విద్యుత్ తీగలు ఇవన్నీ జనజీవనాన్ని స్తంభింపచేసే ఆటంకాలే! వరదనీటిలో మునిగిపోయిన వాహనాలకూ నష్టమే. నగరంలో తెరచి ఉన్నమ్యాన్‌హోళ్ల ఆచూకీ తెలియకపోతే ఆనక ఇబ్బంది పడాల్సిందే.ప్రజలు అందుచే వానాకాలంలో డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర ఖచ్చితంగా ఒక జవాబుదారీ వ్యక్తిని పురమాయించాలి. విశేషంగా చెప్పదగిన విషయం భారీ వర్షాల దెబ్బకు పెద్ద ప్రజలు ఎత్తున గాలి వీచి చార్మినార్ నిర్మాణం ఉంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాకపోవడంతో ఆ ప్రాంతానికి వచ్చిన పర్యాటకులు భయభ్రాంతులయ్యారు.ఇలాంటి భారీవర్షాల వల్లదెబ్బతినకుండా జంట నగరాల్లోని చారిత్రిక కట్టడాలను సంరక్షించేందుకు ప్రత్యేక ఆర్కియాలజీ టీమ్‌ను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

మనుషులను వారి మిత్రుల్ని బట్టి, వారి స్వభావాన్ని బట్టి అంచనా వేయవచ్చు.



స్వీడెన్‌బర్గ్

వయస్సులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.



స్పెన్సర్

## ప్రజావాక్కు



### విద్యా వాక్కులపై ముసురు

**భూములపై** వివాదం మళ్లీఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. గచ్చిబౌలిప్రాంతంలోని విశ్వవిద్యాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించడంతో విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈభూములు మొదట విశ్వవిద్యాలయానికి ఎలా కేటాయించబడ్డాయి? ఇప్పుడు ప్రభుత్వంవాటినిస్వాధీనం చేసుకోవడాన్నిఎలా సమర్థించుకోవచ్చు? ఈ ప్రశ్నలు గంభీరంగా మారాయి. హైదరాబాద్‌విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములు విద్య, పరిశోధన, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలి అనే నిబంధనలున్నాయి.తాజాగా సుప్రీంకోర్టు ఈ భూసేకరణవ్యవహారంపై కీలకతీర్పు వెలువరించింది. విశ్వవిద్యాలయ భూములను మౌలిక సదుపాయాల కోసం వినియోగించడంలో పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని, విద్యార్థులప్రయోజనాలను దృష్టిలోఉంచాలనికోర్టు స్పష్టంగా పేర్కొంది.అంతేకాక, ఈభూముల స్వాధీనంపై తక్షణ స్టేవిధిస్తూ, మరింత విచారణ అవసరమని ప్రకటించింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### కాలనీలలో ఇండ్ల స్థలాల కబ్జాలు?

**గతంలో** ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పేద ప్రజలకు పంచిన ఇండ్లస్థలాలు కబ్జాలుచేస్తున్నారు.ఇంటి ప్రక్కవారు కొంత స్థలాలు ఆక్రమించుకొనికొన్ని గజాలస్థలాలలో మరుగుదొడ్డి స్నానం గదులను నిర్మించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయాలలో ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. వికలాంగులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు ఈవిధంగా కబ్జాలకు జరుగుతున్నాయి. అడిగితే దాడులు దౌర్జన్యాలు గొడవలు దూషణలు చేస్తున్నారు. రెవిన్యూశాఖవికలాంగుల సంక్షేమశాఖ తప్పనిసరిగా కబ్జాలకు గురైన వికలాంగుల భూములను వారికి ఇప్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఉపాధ్యాయుల కొరత

తెలంగాణ ఆదర్శపాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు కూడాలేడు. ఉపాధ్యాయులను వలంటీర్లుగా నియమించుకుని అరకొరజీతాలతో నెట్టుకుస్తుంది ప్రభుత్వం. ఉపాధ్యాయులకొరతవలనవిద్యార్థులలోక్రమశిక్షణ లోపిస్తుంది.

-జి. ప్రశాంత్, గోధుర్, జగిత్యాల జిల్లా

### నేరాలు.. ఘోరాలు

**నవ మాసాలు** మోసి రక్తధారలతో కన్నతల్లికి తన బిడ్డల యోగక్షేమం కోసం ఎటువంటి త్యాగానికైనా తయారుగా ఉంటుందే. ఆ దేవుడు సృష్టించెను తనకు మారుగా అన్న కీర్తిని పొందినది మాత మాత్రమే.అమ్మ మొదటిగురువు, దైవం. తరువాత వరుసగా తండ్రి, విద్య నేర్పిన గురువు, నాలుగవ వారు దేముడు అని అన్ని శాస్త్రాలు విశదంగా చెప్పాయి. అటువంటి తల్లులు ఈ మధ్య తమ వివాహేతర సంబంధాలకు అడ్డు వస్తున్నారని తన పిల్లలను అతి క్రూరంగా చంపి, కట్టుకున్న భర్తను వదిలి లేదా అతన్నికూడా మట్టుబెట్టి పరపురుషుని చెంత చేరుతున్నారు.అలాగే భర్తలు కూడా భార్యలను పిల్లలను అంతమొందించి ప్రియురాళ్ల పాలన పడుతున్నారు. చివరకు జైళ్లకు చేరుతున్నారు. మరి వీళ్ల ఆశించినది దక్కినట్టా?

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### న్యాయ స్వతంత్రతే శ్రీరామరక్ష

**భారత** రాజ్యాంగ లక్షణాలలో ఒకటి న్యాయ స్వతంత్రత కూడా ఒక భాగం అయితే ఇప్పుడు అదే ప్రమాదంలో పడింది. ఎప్పుడెప్పుడు కొలీజియంలో తప్పులు దొరుకుతాయా అని ఎదురుచుస్తున్నట్టు ఉందిప్రభుత్వం పరిస్థితి.ఎందుకంటే జాతీయ న్యాయనియామకాల చట్టంతెచ్చి తలఊపేవాళ్లను నియమించుకోవాలి అని ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నది. తల ఊపి తీర్పులు చెబితే న్యాయమూర్తుల పదవీ విరమణ తరవాత పెద్దల సభకు పంపే ఏర్పాటుచేస్తుంది. ప్రభుత్వం లేదా గవర్నర్ గిరి అయిన ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఇదే ఉదంతాలు జస్టిస్ రంజన్ గొగోయ్ కేస్‌లోను, జస్టిస్‌నజీర్ కేస్‌లోను చూడొచ్చు. రాజ్యాంగ సవరణ చట్టంను కొట్టివేస్తూ జస్టిస్ కెహార్ ఇచ్చిన తీర్పులో రాజ్యాంగం హామీపడిన హక్కులను రక్షించాలంటే న్యాయస్థానాల స్వతంత్రతను కాపాడడం ఒక్కటే మనం చేయాల్సింది.

-మిథునం, హైదరాబాద్

### ప్రమాదకరం !

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూ వారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని జరిమానాలు విధిస్తున్నా కొందరు అసలు లెక్కచేయడం లేదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శాస్త్రం ఒకటే.. భాష్యాలే వేరు!

**సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి కానీ పొగడ్తల్లో కాదు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, వైజ్ఞానిజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతలకోసం కొందరు స్వామిజీలు శాస్త్రాలను వక్రీకరిస్తున్నారనే అనుమానాలకు బలం చేకూర్చేవిధంగా వ్యవహరించకూడదు. ఏదిఏమైనా పంచాంగశ్రవణ కర్తలు శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఏ శాస్త్రమైనా మధించే కొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు, ఇతర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని ఆంతర్యాన్ని, మారిన కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో విషయాలు అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసమే కాదు, ఆరాధన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే పెద్దల పాత్రేకీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమేకాదు వీలైనంతవరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి ప్రవర్తన, వ్యవహార శైలి, వేషభాషలు కూడా వారి గౌరవం పెంచేలా ఉండాలి. అందుకు భిన్నంగా ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు గ్రహిస్తే వారి బోధనలకు ప్రవచనాలకు ఏమాత్రం విశ్వసనీయతఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, స్వామిజీలకు, పీఠాధిపతులకు ఎక్కడలేని ప్రజాదరణ ఉంది, జనం వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా తరలివస్తుంటే మరికొందరు స్వామిజీల ప్రసంగాలకు, రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది.వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొరతలేదు. ఏదిఎప్పుడు ఎలా చేయాలో అనే వివరాలు చాలాస్పష్టంగా మన పూర్వీకులు శాస్త్రాల్లో స్పష్టంచేశారు. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగిఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగలలో పవిత్రమైనది తొలి పండుగ ఉగాది. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా ఈ పండుగకు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవాధారం. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కాదనలేం. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈపండుగ కొంతవరకు ముడిపడి ఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు ఈ పండుగసందర్భంగా స్వామిజీలు, పీఠాధిపతులు, పండితులు చేసే పంచాంగ శ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామంలో సైతం రాబోయేకొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి? ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, ప్రభుత్వాల పరిస్థితి కూడా పంచాంగ శ్రవణంలో పంచాంగం చూసి పండితులు వివరిస్తుంటారు. అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయాల వద్దనో, లేక గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దనో అవీఇవి కాకపోతే రచ్చబండల వద్ద సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో ఆలకిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయడం ఎంతోకాలంగా ఆనవాయితీగా వస్తున్నది. రాష్ట్రం విడిపోయిన తరువాత రెండు తెలుగురాష్ట్రాల్లోనూ ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతున్నాయి. ఎందుకోఏమోకానీ రానురాను పంచాంగ శ్రవణాలు శాస్త్రానికి క్రమేపి దూరంఅవుతున్నా యోమోననే అనుమానాలు సామాన్యుల్లో సైతం రేకెత్తిస్తున్నాయి. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకే అందడంలేదు. ఇక పంచాంగాలు లెక్కకు మించి తయారు చేస్తున్నారు. కానీ ఒక్క విషయం ఎన్ని పంచాంగాలు వచ్చినా, ఎన్నిరకాలుగా అన్వయించినా శాస్త్రం మాత్రం ఒక్కటే. కానీ అన్వయించే శాస్త్రుల ఆలోచనలను, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి.ఇందులో కూడా రాజకీయాలు ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారింది.


ఒక్క మాట

ప్రతి యేడాది ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణం జరిపించుకుంటారు. కానీ ప్రతి పార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురు ఉండదని, ముఖ్యంగా ఆపార్టీ నేత జాతకం ప్రకారం ఆయన మాటకు తిరుగు ఉండదని అధికారంలో ఉన్నవారైతే తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి రావడం ఖాయమని చెబుతుంటారు. ఈసారి కూడా మొన్నటి విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి పంచామాది, సప్తమాధిపతి వెళ్లి బుధ మహాదశ మొన్ననే ప్రారంభమైందని ప్రముఖ పండింతులు తన పంచాంగ పఠనంలో వెల్లడించారు. రిజిస్ట్రేషన్లు పెరిగి రియల్ ఎస్టేట్‌రంగం పరుగులు పెడుతుందని చెప్పారు. రాజు ఒంటిచేత్తో బాధ్యతలు మోస్తారని, సేనాధిపతి శని అయ్యాడని, శాంతిభద్రతల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారని వివరించారు. ఇక బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన పంచాంగ పఠనం కార్యక్రమంలో మరొక ప్రముఖ పండితులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవీగండం ఉంటుందని చెప్పారు. కుజుడు నీచస్థానంలో ఉండటంతో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు నామమాత్రంగానే అమలు అవుతాయని, రైతులను పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. పాలకులు పదవులు కాపాడుకోవడమే ముఖ్యంగా పనిచేస్తారని, ప్రభుత్వం నడిపేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ప్రజాభీష్టం మేరకు ఈ యేడాది ఆయనకు ముఖ్యమంత్రిగా పట్టంకట్టే అవకాశం ఉందని చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పంచాంగశ్రవణ కార్యక్రమంలో ఇంకొక ప్రముఖ పంచాంగ శ్రవణకర్త ఈసారి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, సంక్షేమపథకాలు బాగుగా అమలు అవుతాయని వెల్లడించారు.దేశమంతా గృహనిర్మాణపథకాలు అమల వుతాయన్నారు. ఇక బిజెపి రాష్ట్ర కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పంచాంగ పఠనం కార్యక్రమంలో పంచాంగ కర్త నరేంద్రమోడీ ఈయేడాది చండశాసనుడుగా ఉండబోతున్నారని ప్రపంచానికే దిశానిర్దేశనం చేయనున్నారనిచెప్పారు. భారతదేశ రాశి మకర రాశి. రామనామం దేశానికి అనుకూలమని, ఎంతమంది రామనామం జపిస్తే అంతమంచిదని సూచించారు. ఇక తెలంగాణ టిడిపి తన ప్రతిష్టను పెంచుకుంటుందని జ్యోతిష వాస్తు పండింతులు నాయకంటి మల్లిఖార్జున శర్మపంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ఆధ్వర్యంలో కూటమిగా ఏర్పడి తెలంగాణలో విజయం సాధిస్తుందని చెప్పారు. పంచాంగాలకుమూలమైన శాస్త్రం ఒక్కటే. శాస్త్రులే వేరు.కానీ వారివారిభాష్యాలు పూర్తిగా పరస్పర విరుద్ధంగా సాగాయి. ఇందులో ఏది నిజమో, ఏదికాదో కాలమే నిర్ణయించాలి. అందులో ఒక్కటి మాత్రమే వాస్తవరూపం దాల్చే అవకాశంఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పంచాంగ శ్రవణాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. ఇలాంటి పంచాంగ శ్రవణాలవల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది. రాజకీయ నేతల కోసం కొందరు స్వామిజీలు, పంచాంగ శ్రవణకర్తలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు జనంలో బలపడుతున్నాయి. ముఖ్యంగా హిందూమత సంప్రదాయాన్ని, దైవాలను విశ్వసించేవారిలో ఎలాంటి ప్రభావం చూపుతాయో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం ఇంత పెరుగుతున్నా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి విజ్ఞానం అందుబాటులోకి వస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో మానసిక ఒత్తిడి నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవంపట్ల మొగ్గుచూపేవారి సంఖ్య క్రమేపీ పెరుగుతున్నది. ఇక సంసారమగ్నుడైన మానవుడి మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖ దుఃఖాలను సమానంగా చూసేందుకు, పాపపుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపిసన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నోగ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహ స్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి కానీ పొగడ్తల్లో కాదు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, వైజ్ఞానిజ్ఞా నసంపన్నులు తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు స్వామిజీలు శాస్త్రాలను వక్రీకరిస్తున్నారనే అనుమానాలకు బలం చేకూర్చే విధంగా వ్యవహరించకూడదు. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ కర్తలు శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడొద్దు

డా.పోలం సైదులు

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. అతిత్వరలో పరీక్షా ఫలితాలు రాబోతున్నాయి. అందులో మొదటగా ఇంటర్మీడియట్ ఫలితాలు,ఆతర్వాత పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాబోతున్నాయి. ఈ విద్యాసంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలలో స్వల్ప మార్పులో భాగంగా గ్రేడ్ సిస్టమ్ వదిలేసి మార్కులు ఇవ్వబోతున్నారన్న విషయం అందరికి తెలిసిందే. కావున విద్యార్థులు ప్రణాళికలు రూపొందించుకొని,రేయింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాశారు. తల్లిదండ్రులు సైతం ర్యాంక్‌లు, గ్రేడులు, మార్కులు అంటూపిల్లలపై ఒత్తిడిపెట్టి ఉంటారు.అలాగే కార్పొరేటు పాఠశాల పిల్లలపై వారి తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం ఒత్తిడిపెంచి చదివించి ఉంటారనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. ఆయా పరీక్షలు ఫలితాలొచ్చాక పొరపాటున తమ హాల్ టికెట్ నంబర్ కనబడకపోయినా, అనుకున్నన్ని మార్కులు,గ్రేడులు రాకపోయినా కొంతమంది విద్యార్థులు క్షణికావేశంలో తమ ప్రాణాలను తీసుకుంటుంటారు. గతంలో ఇంటర్మీడియట్ బోర్డులో కంప్యూటర్‌లో వచ్చిన సాంకేతికలోపం వలన జరిగిన నష్టం ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యతో వారిప్రాణాలు తీసుకోవడం,ఆ తర్వాత సరిదిద్ది ఎన్నిమార్కులు వేసినా ఏం లాభం? పోయిన ప్రాణాలు తిరిగివచ్చాయా ?అందుకే అలాంటి సంఘటనలకు గురికాకుండా ముందుజాగ్రత్తతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చొరవతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఎందుకంటే ప్రత్యేకంగా ఎక్కువ ఆత్మహత్యలు పదవతరగతి ఇంటర్మీడియట్ ఫలితాలతో ముడిపడి ఉంటాయి. కావున వీటిని శాశ్వతంగా ఆపుటకు ప్రతిఒక్కరు పాటుపడాలి. మరీముఖ్యంగా ప్రభుత్వంఎస్సెసి బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలను వెలువరించే సందర్భాలలో ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలి.



ఎలాంటి సాంకేతికలోపాలు జరగకుండా ముందుజాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. కారణం ఎవరో ఒకరయ్యి,విద్యార్థుల మరణానికి కారకులయితే,ఆ తరవాత వారు ఎంత సరిదిద్దుకున్న వారిప్రాణాలను వెనక్కితీసుకు రావడం కుదరదు. విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి. తర్వాత ఎంతోజీవితం ఉంటుంది. ఒక్కసారి చరిత్రను తిరగేయండి! ప్రపంచంలో ఎవరైతే ఆవిష్కరణలు గావించారో,ప్రత్యేక ప్రాధాన్యత కలిగివున్నారో,నేడు మనం వారిని ఆదర్శంగా తీసుకుంటూ,మన పాఠ్యంశాలలో వారిగురించి చదువుతున్నామో ..వారందరు ఒకేసారి హఠాత్తుగా విజయ తీరాలకు చేరుకోలేదు. ఎన్నో ఓటములు, ఎంతో కష్టంతో వారు ఆయాస్థానాలను అధిగమించారు. అంతెందుకు మన పాఠశాలలో,కళాశాలలో బోధించే ఉపాధ్యాయులలో కొందరు ఎస్సెసి,ఇంటర్ విద్యలో తప్పిన సబ్జెక్ట్స్‌లలోనే ప్రావీణ్యం గావించి, ఆ సబ్జెక్ట్‌నే బోధించి, ఉత్తమ ఉపాధ్యాయులని అనిపించుకుంటున్నారు. ఈ పోటీప్రపంచంలో ఏదో సాధించుకోవడానికి పరుగులు తీస్తుంటారు. ఆ క్రమంలోనే వివిధ కారణాలతో ఒత్తిడికి గురై ప్రాణం మీదికి తెచ్చుకుంటారు. మనం చదివే బట్టీ చదువుల వలన ఎలాంటి ప్రయోజనం చేకూరకపోగా, అనుకున్నది జరగకపోతే ప్రాణాలను తీసుకోవటానికి ప్రేరేపిస్తుంది. ఏ విషయాన్నైనా విపులంగా అర్థం చేసుకొని చదవండి, పరిశీలన, అన్వేషణలతో పొందేజ్ఞానం మనకెంతో ఉపయోగపడుతుంది. ఇంకా మనకిష్టమైన రంగాన్ని ఎంచుకొని కష్టపడితే అనుకున్నది సాధించవచ్చు. అందులోసైతం మొదట ఓటములు ఉండవచ్చు.గానీ అలుపెరుగకుండా ఇష్టంతో ప్రయత్నమిస్తే గమ్యాన్నీ చేరుకోవచ్చు. జీవితమంటే అకాడమిక్ పరీక్షలలో పాస్,ఫెయిల్‌కాదు.ఎంతో భవిష్యత్తుతో కూడుకొని ఉండి,మీ అభీష్టం మేరకు మీకు, మీతల్లిదండ్రులకు, సమాజానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపలువురికి ఆదర్శంగా నిలవాల్సినఅవసరం ఉంటుంది. కావున ఏవిద్యార్థి కూడా క్షణికావేశానికి గురికాకూడదు. ●

# అసాంఘిక చర్యల కట్టడికి తీర రక్షణదళ సేవలు

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత తీర రక్షణ దళం,నావికాదళం, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ (కస్టమ్స్), కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహాకారంతో పనిచేస్తుంది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీరరక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగష్టు 1971లో, భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణ శక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు,మౌలిక సదుపాయాలు,సిబ్బందిసంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి, భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక,చట్ట అమలు పనుల కోసం భారత నావికాదళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేసారు.రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ ఆవశ్యకతను, దాని స్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై, రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31 న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా, 1974 సెప్టెంబరులో, భారత మంత్రివర్గం ఖుస్రో ఫరాముర్జ్ రుస్తొంజీ అధ్యక్షతన రుస్తొంజీ కమిటీని ఏర్పాటు చేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత చట్ట అమలులో అంతరాలను పరిశీలించడానికిభారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు,బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్ట అమలు రక్షణ సేవఅవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31



జూలై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరా గాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ క్రింద ఉంచడానికి రుస్తొంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977 న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదిలీ చేయబడ్డాయి. కోస్ట్ గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికాదళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి. ఎ. కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ గార్డ్ ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయటానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈ ప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రత్యేక సముద్ర నేవీచట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్‌అండ్ రెస్క్యూఏజెన్సీ. రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. ఇది భారత దేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది, సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐ.సి.జి) ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌తో కలిసి సమన్వయంతో పని చేస్తుంది. మే 2005లో, పాకిస్థాన్ మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీ (పిఎంఎస్‌ఎ) తో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో, ఇండియన్ కోస్ట్ గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబై దాడుల తరువాత, భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమ ద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక అంతర్జాతీయ జలాల్లో చట్ట అమలు, తదితర కార్య క్రమాలను నిర్వహిస్తుంది. ●

# నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి

## స్టాలిన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ




**చెన్నై, ఏప్రిల్ 4:** వైద్యవిద్యలో ప్రవేశాలకోసం నిర్వహించే నీట్ పరీక్షనుంచి తమిళనాడునుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా రాష్ట్రం డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం డిఎంకె ప్రభుత్వం మధ్య వివాదంకొన సాగుతోంది. ఈ పరిణామాలవేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ అంశాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలోనే వెల్లడించారు. ప్రభుత్వం తరఫున అన్ని వివరాలు ఇచ్చినప్పటికీ నీట్‌నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోందని, ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమేనని అన్నారు. అయితే వారు మన అభ్యర్థనను తిరస్కరించినా మన పోరాటం ఆపలేరన్నారు. ఈనిర్ణయాన్ని సవాలొచేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తామని న్యాయనిపుణులను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్‌పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తంచేసారు.

ఎంబిబిఎస్, బిడిఎస్‌కోర్సుల్లోప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధినుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈబిల్లు అప్పటికే 2021, 2022ల్లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. తర్వాత గవర్నర్‌కు పంపగా పలుమార్లు తిరస్కరించారు. దీనితో బిల్లులో కొన్ని మార్పులుచేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. ఇప్పటికే హిందీ వివాదం, డీలిమిటేషన్ వంటి అంశాలపై కేంద్రం తమిళనాడు సర్కారుమధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా నీట్ బిల్లును తిరస్కరించడంతో ఇది మరింత ముదిరేలా కనిపిస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# నేనేమీ ఉగ్రవాదిని కాదు..

## ఏడుగురు ప్రధానులు నాతో చర్చించారు..

### వేర్పాటువాద నాయకుడు, జీవితఖైదు అనుభవిస్తున్న యాసిన్ మాలిక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** తాను రాజకీయ నాయకుడినని, ఉగ్రవాదిని కాదని వేర్పాటువాద నాయకుడు యాసిన్‌మాలిక్ వ్యాఖ్యలు చేసాడు. గతంలో తనతో ఏడుగురు ప్రధానమంత్రులు చర్చలు జరిపారని తెలిపాడు. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చాడనే కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్న మాలిక్ వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా సుప్రీంకోర్టు విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఉగ్రవాది అంటూ సిబిఐ చేసిన ఆరోపణలను మాలిక్‌తోసిపుచ్చాడు. జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్‌ను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందే తప్ప ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చలేదని అన్నాడు. 1994లో తనకు 32 కేసుల్లో బెయిల్ ఇచ్చారని, కేసులను కూడా కొనసాగించలేదని గుర్తు చేసారు. గతంలో ప్రధానులుగా పనిచేసిన పివి నరసింహారావు, హెచ్‌డి దేవెగైడ, ఐకె గుజ్రాల్, వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ హయాంలోనూ తన సంస్థపై ఎలాంటిచర్యలు తీసుకోలేదని అన్నాడు. ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడేళ్లలోనూ ముసుపటి విధానాన్నే అనుసరించారని కానీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 35 ఏళ్లనాటి ఉగ్రవాద కేసుల విచారణను తిరిగిప్రారంభించారని ఆవేదన వ్యక్తంచేసాడు.

1989లో జమ్ములో ఆతడిపై నమోదయిన రెండుకేసుల్లో విచారించడానికి మాలిక్‌ను అక్కడి కోర్టులో హాజరుపరచాలని అధికారులుచేసిన ప్రతిపాదనకు అనుమతి ఇవ్వవద్దని సిబిఐ సుప్రీంకు విజ్ఞప్తి చేసింది. ఆ కేసులకు సంబంధించిన విచారణను జమ్ముకోర్టునుంచి ఢిల్లీకోర్టుకు బదిలీచేయాలని కోరింది. మాలిక్‌కు ఉగ్రవాదులతో సంబంధాలున్నందున అక్కడికి వెళితే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని సిబిఐ తరఫున వాదిస్తున్న సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా సుప్రీంకు విన్నవించారు. ఈ క్రమంలో మాలిక్ మాట్లాడుతూ తానేమి ఉగ్రవాదిని కాదంటూ చెప్పుకొచ్చారు. 1990 జనవరి 25న పాత శ్రీనగర్ ఎయిర్‌ఫీల్డ్‌లో విధుల నిర్వహణకు సిద్ధమైన వాయుసేన సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. మాలిక్ నాయకత్వంలోనే ఈఘాతుకం జరిగిందన్న అభియోగాలున్నాయి. తర్వాత అరెస్టు అయిన ఆతడిపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలుచేసింది.

1994లో మాలిక్‌జైలునుంచి విడుదలయ్యారు. అనంతరం ఉగ్రవాద కార్య కలాపాలకు నిధులు సమకూర్చాడనే ఆరోపణలు రుజువుకావడంతో ఆతడికి శిక్షపడింది. ప్రస్తుతం తీహార్‌జైలులో జీవితఖైదు అనుభవిస్తున్నాడు.

# బావిలో విషవాయువు పీల్చి 8 మంది మృతి



**భోపాల్, ఏప్రిల్ 4:** మధ్యప్రదేశ్‌లో విషాం చోటు చేసుకుంది. బావిలోని విషవాయువు పీల్చి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చైగావ్ మఖాన్‌ప్రాంతంలో గంగౌర్ పండుగ వేడుకల్లో భాగంగా విగ్రహాల నిమజ్జనంకోసం గ్రామస్తులు బావిని సిద్ధం చేస్తుండగా ఈఘటన చోటు చేసుకున్నట్లు ఖాండ్వా కలెక్టర్ రిషవ్ గుప్తా తెలిపారు. బావిలో పేరుకుపోయిన బురదను తొలగించడానికి ముందు ఐదుగురు వ్యక్తులు బావిలోకి దిగారు. వారు అందులోని విషవాయువుల కారణంగా స్పృహకోల్పోయి బురదలో మునిగిపోయారు. వారిని రక్షించేందుకు మరో ముగ్గురు బావిలోకి వెళ్లారు. విషవాయువు ప్రభావంతో వారుకూడా అందులోనే చిక్కుకు పోయి ప్రాణాలు వదిలారని కలెక్టర్ వివరించారు. సమాచారం అందుకున్న జిల్లా యంత్రాం గం, పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. సుమారు నాలుగుగంటల పాటుశ్రమించి ఎనిమిది మృతదేహాలను ఒక్కొక్కటిగా బావినుంచి వెలికితీసారు. మృతులు రాకేశ్‌పటేల్(23), అనిల్‌పటేల్(25), అజయ్‌పటేల్(24), శరణ్ పటేల్(35), వాసుదేవ్ పటేల్ (40), గజానన్ పటేల్ (35), అర్జున్‌పటేల్ (35), మోహన్ పటేల్ (53)గా గుర్తించారు.

# ఉభయసభల్లో వక్ఫ్ సవరణబిల్లు ఆమోదం

## ఇక రాష్ట్రపతి సంతకానికి ఉమీద్ బిల్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** పార్లమెంటులో రెండు రోజులపాటు ఏకధాటిగా చర్చలుజరిగిన తర్వాత వక్ఫ్‌సవరణల బిల్లు ఉభయసభల్లోను ఆమోదం పొందింది. ఈ బిల్లును ఇక కేంద్రం రాష్ట్రపతి ఆమోదానికి పంపించనున్నది. రాష్ట్రపతి సంతకం తర్వాత ఈ బిల్లుచట్టరూపంలోకి వస్తుంది. ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి, ఎన్డీయే మిత్రపక్షాలతోపాటు తటస్థంగా ఉన్న ఎంపీలను సైతం దారికితెచ్చుకుని ఉభయసభల్లో మెజార్టీని కూడగట్టింది. లోక్‌సభలో 288 ఓట్లతో ఆమోదం పొందింది. 232 మంది ఈ బిల్లును వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. అంటే ఇండియా కూటమి పార్టీలు మాత్రమే వ్యతిరేకించాయి. ఇక రాజ్యసభలో చర్చ జరుగుతున్న క్రమంలోనే జెడియు ఈ బిల్లుకు మద్దతు ప్రకటించడంతో ఇద్దరుఎంపిలు రాజీనామా చేసారు కూడా గురువారంరాత్రి పొద్దుపోయేంతవరకూ జరిగినచర్చల తర్వాత రాజ్యసభలో 128మంది సభ్యులు ఈబిల్లుకు ఆమోదం తెలిపారు. 95 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. లోక్‌సభలో ఈ బిల్లుపై ఎనిమిది గంటల కుపైగానే చర్చజరిగితే రాజ్య సభలో అంతకుమించి 13 గంటలపాటు చర్చకొనసాగిం చారు. రాత్రి రెండు గంటలు దాటినతర్వాత ఓటింగ్‌నిర్వహించి ఆమోదం తెలిపారు. దీనితో సభలో వక్ఫ్ సవరణలబిల్లు 2025ను ఆమోదిం చినట్లు ప్రకటించారు. ప్రతి సవరణపైనా ప్రతిపక్షాలు ఓటింగ్‌కు పట్టుబట్టినా వాటన్నింటినీ అటు స్పీకర్ ఓంబిర్లా, ఇటు రాజ్యసభఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌లు తిరస్కరించడంతో వీగిపోయాయి. ఇదిలాఉంటే బెంగాల్, తమిళనాడుల్లో భారీ ఎత్తున ముస్లింలు నిరసనకు దిగారు. వక్ఫ్ సవరణ బిల్లును మేం వ్యతిరేకిస్తున్నామంటూ పలు ముస్లిం సంఘాలు ఆందోళనకు దిగాయి. బెంగాల్‌లోనికోల్‌కత్తా, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లలో భారీ ప్రద ర్శనలు జరిగాయి. తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూరు, తిరుచిరాపల్లి వంటి నగరాల్లో టివికె కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

# బాలివుడ్ సీనియర్ నటుడు మనోజ్‌కుమార్ కన్నుమూత



మనోజ్ కుమార్ (ఫైల్)

**ముంబయి, ఏప్రిల్ 4:** బాలివుడ్ సీనియర్ నటుడు మనోజ్‌కుమార్ 87వ ఏట కన్నుమూసారు. వృద్ధాప్యసమస్యలపై ఆయన ముంబయిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీర్ఘకాలికంగా ఆయన వయోసమస్యలతో చికిత్సలు పొందుతుననట్లు ఆయన కుమారుడు కునాల్‌గోస్వామి తెలిపారు. దేశభక్తి సినిమాల్లో ఎక్కువగా నటించిన మనోజ్‌కుమార్ 1960 నుంచి 1970వరకూ బాలివుడ్‌లో ప్రముఖ నటుడిగా వెలు గొందారు. ప్రధాని నరేంద్రమోడీ తనసంతాప సందేశంలో ఆయన్ను ఇండియన్‌సినిమా ఐకాన్‌గా పేర్కొన్నారు. మనోజ్ కుమార్ అసలుపేరు హరికృష్ణన్ గోస్వామి. 1937లో ఆయన పంజాబ్‌లోని ఉత్తర రాష్ట్రంలో జన్మించారు. తనంతతానుగానే అంచలంచెలుగా ఎదిగారు.

షహీద్, రోడీ కపడా ఔర్‌మకాన్, క్రాంతి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. మాతృభూమిపై ఉన్న మమకారంతో ఆయన ఎక్కువ దేశభక్తి సినిమాల్లోనే నటిం చారు. రైతు పోరా టాలు, భారత స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల చరిత్ర ఉన్న సినిమాల్లో ఆయన ఎక్కువ కనిపించారు. 200 ఏళ్ల బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలన తర్వాత కూడా ఆయన తీసిన చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి. మనోజ్‌కుమార్‌కు బదులుగా ఆయన్ను భారత్‌కుమార్ అని కూడా పిలిచేవారు. నటనలో ఆయనకు అనేక పురస్కారాలు లభించాయి. పద్మశ్రీ పురస్కారం కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. దాదాసాహెబ్ పాల్కే అవార్డుతో కూడా ఆయన్ను సత్కరించారు.

# అమెరికా అధ్యక్షుడికి లండన్‌కోర్టు షాక్

## 7.41 లక్షల డాలర్లు జరిమానా

**లండన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు బ్రిటన్ కోర్టులో చుక్కెదురయింది. యుకెకు చెందిన ఒక మాజి గూఢచారిపై దావా వేసేందుకు ప్రయత్నించిన ఆయనకు లండన్ హైకోర్టుజరిమానా విధించింది ఆరోపణలు నిరూపించడంలో విఫలం అయినందుకుగాను న్యాయఖర్చులకింద ట్రంప్ 7.41 లక్షల డాలర్లు అంటే భారత కరెన్సీలోసుమారు ఆరుకోట్లు చెల్లించాల్సిందేనని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. యుకె సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఎంఐ సంస్థ మాజీ అధికారి అయిన క్రిసోటఫర్‌స్టీల్ 2017లో ట్రంప్‌పై ఓ సంచలన పత్రం విడుదలచేసారు. స్టీల్ డోజియర్‌పేరుతో రూపొందించిన ఆడాక్యుమెంట్‌లో ట్రంప్‌పై సంచలన ఆరోపణలుచేసారు. రష్యా ఏజెంట్లతో ఆయన రాజీపడ్డారని క్రిస్టోఫర్ ఆరోపించారు. 2016లో ఆయన తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయడానికి ముందు మాస్కో ఐదేళ్లపాటు ఆయనకు సాయం చేసిందని పేర్కొన్నారు. ఆ ఆపరేషన్‌ను రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా పర్యవేక్షించారని ఆరోపించారు. అంతేకాకుండా 2013లో ట్రంప్ మాస్కో పర్యటనకు సంబంధించి కొన్ని అభ్యంతర కథనాలురాసారు. 2017లో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేయడానికి ముందు ఈ డాక్యుమెంట్స్ ప్రచురించారు. అప్పట్లో అమెరికా రాజకీయాలను ఈకథనం కుదిపేసింది. దీనిపై ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. లండన్ కోర్టులో క్రిస్టఫర్‌పై పరువునష్టం దావావేసారు. అయితే ఈ ఆరోపణలను రుజువుచేయడంలో అమెరికా అధినేత విఫలం కావడంతో లండన్‌కోర్టు తాజాగా ఆయనకు జరిమానా విధించింది.

న్యాయఖర్చులకింద 6.25 లక్షల యూరోలు అంటే 7.41 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు ఆరు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. క్రిస్టోఫర్ చేసిన ఆరోపణలపై యుఎస్ స్పెషల్ ప్రాసిక్యూటర్ రాబర్ట్ ముల్లర్ అప్పట్లో దర్యాప్తు చేసారు. 2016 అమెరికా ఎన్నికల్లో రష్యా ప్రభుత్వ జోక్యం ఉందని తేల్చారు. అయితే ఈకేసు ఇప్పటికీ కొనసాగు తుండటం గమనార్హం.



# హసీనా అప్పగింతపై బంగ్లా అభ్యర్థన మాత్రమే చేసింది..

### విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ

**బ్యాంకాక్, ఏప్రిల్ 4:** బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొనేందుకు థాయిలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని నరేంద్రమోడీతో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహ్మద్‌యూనస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అప్పగింత గురించి ప్రస్తావనకు వచ్చిందా అన్న ప్రశ్నలపై విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ స్పందించారు. భారత్‌కు బంగ్లాదేశ్ అధికారికంగా అభ్యర్థన చేసింది. అయితే ఇప్పటికిప్పుడు అంతకుమించి మాట్లాడటం సరైందికాదన్నారు. అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు అంశం వారిద్దరిమధ్య చర్చకు వచ్చింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతపై ఆందోళనను ప్రధాని మోడీ యూనస్ దృష్టికి తీసుకెళ్లారని మిస్త్రీ చెప్పారు. గత ఏడాది ఆగస్టులో బంగ్లా తాత్కాలిక కేర్‌టేకర్ బాధ్యతలను యూనస్ తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. మరోపక్క చైనా, పాకిస్థాన్‌తో ఢాకా దగ్గరవుతోంది. ఈ తరుణంలో ఇరువురునేతలమధ్యభేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. పదహారేళ్లపాటు కొనసాగిన షేక్ హసీనా ప్రభుత్వం గత ఏడాది ఆగస్టులోజరిగిన ఉద్యమం కారణంగా పతనం అయింది. దీనితో పదవీచ్యుతురాలైన ఆమె స్వదేశం వీడి భారత్‌కు వచ్చి రహస్యప్రాంతంలో ఉన్నారు. ఆతర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులునమోదయ్యాయి. అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ దౌత్యకార్యాలయం నుంచి లేఖ అందింది. అభ్యర్థనపై భారత్‌నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఇటీవలే యూనస్ అన్నారు. ఆమెను తిరిగి రప్పించేందుకు అవసరమైతే అంతర్జాతీయ మద్దతుకోరతామని కూడా యూనస్ గతంలో వ్యాఖ్యలు చేసారు.



# డ్రగ్స్‌రవాణాతో పట్టుబడిన కానిస్టేబుల్

### ఉద్యోగం నుంచి డిస్మస్ చేసిన హర్యానా సర్కార్

**చండీగఢ్, ఏప్రిల్ 4:** మహిళా పోలీస్ కానిస్టేబుల్ వ్యక్తిగత వాహనాన్ని పోలీసులు తనిఖీచేసారు. డ్రగ్స్‌తో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో ఆమెను అరెస్టు చేసారు. ఈ నేపథ్యంలో సర్వీస్ నుంచి డిస్మిస్‌చేసారు. ఆమె కూడబెట్టిన ఆస్తులపై కూడా దర్యాప్తుచేస్తున్నారు. పంజాబ్‌లోని బటిండాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నారు. ఇందులోభాగంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ అమన్‌దీప్‌కౌర్ తన వాహనంలోడ్రగ్స్ స్మగ్లింగ్‌చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. పోలీసులు యాంటీ నార్కొటిక్స్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కలిసి కౌర్‌డ్రైవ్ చేస్తున్న వాహనాన్ని భటిండాలోని బాదల్ ఫ్లై ఓవర్‌సమీపంలో అడ్డగించారు. తనిఖీచేయగా గేర్‌బాక్స్‌వద్ద దాచిన 17.71 గ్రాముల హెరాయిన్ లభించింది. ఈక్రమంలో మహిళా కానిస్టేబుల్‌ను అరెస్టు చేసారు. అలాగే నిబంధనల ప్రకారం పోలీస్ ఉద్యోగం నుంచి ఆమెను తొలగించారు. మరోవైపు అమన్‌దీప్ కౌర్‌కు మహేంద్ర థార్‌తోపాటు ఆడి, రెండు ఇన్నోవాకార్లు, బుల్లెట్‌బైక్, రెండుకోట్ల విలువైన లగ్జరీ ఇల్లు, ఖరీదైన వస్తువులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీనితో డ్రగ్స్‌స్మగ్లింగ్‌ద్వారా వాటిని కొనుగోలు చేసిందా అన్నది దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ఆమెకు ఎవరైనా అధికారులు సహకరించారా అన్నదానిపై కూడా దృష్టిపెట్టారు.

# కేరళ సిఎం కుమార్తెపై విచారణకు కేంద్రం అనుమతి



**తిరువనంతపురం, ఏప్రిల్ 4:** కేరళ అధికార కూటమి లెఫ్ట్ డెమొక్రటిక్‌ఫ్రంట్(ఎల్డీఎఫ్)కు షాక్ తగిలింది. అవినీతి ఆరోపణలపై సీఎం పినరయి విజయన్ కుమార్తె టి.వీణను విచారించేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. కొచ్చిన్ మినరల్స్ అండ్‌రూటిల్ లిమిటెడ్ అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి. సీరియస్‌ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కొచ్చిన్‌లోని ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీట్ సమర్పించిన నేపథ్యంలో ఈ అనుమతి లభించింది. కొచ్చిన్ మినరల్స్ అండ్‌రూటిల్ లిమిటెడ్‌నుంచి వీణ, ఆమె సంస్థ ఎక్స్‌లాజిక్ సొల్యూషన్స్‌కు రూ.2.73 కోట్లు వచానచయి. దానికి బదులుగా ఎలాంటి ఐటి సేవలు అందించలేదు. రెండుసంస్థలమధ్య అధికారిక ఒప్పందం ఉన్నప్పటికీ అవి మోసపూరితంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐఒ తన అభియోగాల్లో వివరించింది. 2023 ఆగస్టులో వెలుగులోకి రాగా 2017 నుంచి 2020 మధ్యలో సిఎంఆర్ఎల్‌నుంచి రూ.1.72 కోట్లు పొందినట్లు ఈ ఆరోపణల్లో పొందుపరిచారు. ఈక్రమంలోనే పూర్తిస్థాయిలో వీణపై ఈడీ మనీ లాండరింగ్ కేసునమోదు చేసింది. ఇదిలా ఉంటే గతంలో సీఎం ఆయన కుటుంబంపై బంగారం స్మగ్లింగ్ కేసులో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో అవి రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.

# బిజెపి రాష్ట్ర చీఫ్ రేసులో లేను: అన్నామలై



**కోయంబత్తూరు, ఏప్రిల్ 4:** రాష్ట్రాల్లో కొత్త అధ్యక్షుల నియామకాలపై బిజెపి హైకమాండ్ ముమ్మరకసరత్తులుచేస్తున్న వేళ తమిళనాడు పార్టీ అధ్యక్షుడు అన్నామలై తాను బిజెపి రాష్ట్ర అధ్యక్షరేసులో లేనని ప్రకటించేసారు. కోయం బత్తూరులో ఆయన మీడియాతోమాట్లాడుతూ తమిళనాడు బిజెపిలో నాయకత్వం కోసం నాయకులు పోటీపడరు. మేమంతా ఏకగ్రీవంగా నాయకుడిని ఎన్నుకుంటాం. కానీ నేనుకూడా ఈ రేసులో లేను అని అన్నారు. పార్టీకి ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటున్నానని, ఈ పార్టీప్రగతి కోసం ఎంతోమంది తమ ప్రాణాలర్పించారని ఎప్పటికీ పార్టీ బాగుండా లనే పరితపించే వ్యక్తిని నేను అన్నారు. ఎలాంటి రాజకీయ ఊహాగానాల పైనా స్పందించబోనన్న అన్నామలై తాను ఏరేసులోనూ లేనన్నారు. ఇతర పార్టీలమాదిరిగా బిజెపిలో అధ్యక్షపదవికోసం 50 మంది నేతలు నామినేషన్లు దాఖలుచేసే పరిస్థితి ఉండదని స్పష్టంచేసారు. మరోవైపు అన్నామలై ఈనెల 7వ తేదీ ఢిల్లీకి వెళతారని, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాతో భేటీ అయి పలు కీలక అంశాలను చర్చిస్తారంటూ వార్తలు గుప్పుమన్నాయి.

# డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టాక తొలిసారిగా చైనా-యుఎస్ సైనిక చర్చలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** రెండోసారి అధ్యక్షుడి హోదాలో ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టిన తర్వాత తొలిసారి చైనా-అమెరికా మిలిటరీ చర్చలు జరిగాయి. ఈ విషయాన్ని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇరు దేశాలు సైనిక భద్రతపై చర్చలు జరిపాయి. చైనాలోని షాంఘై నగరం వీటికి వేదికగా నిలిచింది. మరోవైపు అమెరికా సైనిక ప్రధాన కార్యాలయమైన పెంటగాన్ కూడా దీనిని ధ్రువీకరించింది. ఇవి వర్కింగ్ లెవల్‌లో జరిగిన చర్చలుగా పేర్కొంది. వీటిని అమెరికా ఇండో-పసిఫిక్ కమాండ్, కోస్ట్‌గార్డ్ నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైనా దళాల దుందుడుకు చర్యలపై దృష్టి పెట్టారు. అమెరికా-చైనా మధ్య సెమీ కండెక్టర్, పెట్టుబడులు, టారిఫ్‌లపై తీవ్ర స్థాయిలో విభేదాలున్న విషయం తెలిసిందే. అయినా, ఇరుదేశాలు మిలిటరీ అధికారులు భేటీ కావడం, పరిస్థితి స్థిరంగా ఉందనడానికి చిహ్నంగా నిలిచాయి. ఓవైపు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తొలిసారి ఆసియా పర్యటనకు వెళ్లి ఇండో-పసిఫిక్‌లో చైనా బలపడకుండా మిత్ర దేశాలతో చర్చలు జరిపారు. అదే సమయంలో చైనా ఈ సమావేశం నిర్వహించడం గమనార్హం. ట్రంప్ వాణిజ్యయుద్ధం మొదలుపెట్టిన నేపథ్యంలో హెగ్సే పర్యటన ఆసియాలో అమెరికా సైనిక మోహరింపులకు సంకేతంగా నిలిచింది. తైవాన్ జలసంధి సహా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దూకుడును కట్టడి చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని జపాన్ పర్యటనలో ఆయన పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో చైనాకు చెందిన నౌకాదళం ఇండో-పసిఫిక్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించింది. ఇక ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా తీరం సమీపంలో అంతర్జాతీయ జలాల్లో లైవ్‌ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. ఈ చర్యలతో ఇండో-పసిఫిక్‌లో రక్షణపై ట్రంప్ కార్యవర్గం ఏమేరకు కట్టుబడి ఉందో పరీక్షించినట్టయింది. ఇక రెండు రోజుల క్రితమే తైవాన్ జలసంధిలో చైనా యుద్ధ విన్యాసాలను ముగించింది.

# గోల్డ్‌కార్డు ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా పౌరసత్వం కావాలని కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల 'గోల్డ్ కార్డు' ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ గోల్డు కార్డ్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను ఆయన విడుదల చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో ఆయన దీన్ని చూపించారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లతో ఎవరైనా సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. దీని తానే మొదట కొనుగోలు చేసినట్లు ప్రకటించారు. అయితే, రెండోది ఎవరు కొంటారనేది తెలియదన్నారు. ఈ గోల్డ్‌కార్డు రెండు వారాల్లో అమ్ముడుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబి-5 వీసా విధానాన్ని రద్దు చేసి రూ.43.5కోట్లు (50 లక్షల డాలర్లు) వెచ్చించేవారికి ఈ గోల్డ్‌కార్డు అందిస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని కొనుగోలు చేసిన వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామి, వారు అమెరికాకు వచ్చి భారీగా ఖర్చు పెడితే స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ కార్డుకు భారీగా గిరాకీ వచ్చిందని, ఒక్కరోజే 1000 కార్డులను విక్రయిం చినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీవల తెలిపారు. వీటి ద్వారా 5 బిలియన్ డాలర్లు సేకరించామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 3.7 కోట్ల మందికి ఈ కార్డు కొనే సామర్థ్యం ఉందన్నారు. ఇబి-5 ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నట్లు తెలిపారు. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఇబి-5 వీసా విధానాన్ని 1990లో తీసుకొచ్చింది. వేలాదిమంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఇటీవల జరిపిన అధ్యయనంలో తేలింది. దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు. తాజా గా దీనిస్థానంలో గోల్డ్‌కార్డును ట్రంప్ ప్రకటించారు.

# లీకయిన యెమెన్ యుద్ధ ప్రణాళికలు

## సిగ్నల్ యాప్ వినియోగంపై పెంటగాన్ విచారణ



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయడానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి లీక్ అయినట్లు బయటికొచ్చిన సంగతి తెలిసిందే. సమాచారం లీక్ విషయంలో యుఎస్ రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ప్రణాళికలపై చర్చించేందుకు వినియోగించిన సిగ్నల్ యాప్‌పై విచారణ జరుపుతున్నట్లు పెంటగాన్ పేర్కొంది. పెంటగాన్ క్రియాశీల ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టెవెన్ స్టెబిన్స్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. హెగ్సెత్ చాట్ కోసం వినియోగించిన సిగ్నల్ యాప్ రహస్య సమాచారం భద్రత, రక్షణ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో, లేదో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక అధికార సంభాషణల కోసం ఇలాంటి కమర్షియల్ యాప్‌ల వినియోగం శ్రేయస్కరమేనా అనేది తమ విచారణ లక్ష్యమని వెల్లడించారు. యెమెన్‌లోని హూతీ రెబల్స్‌కు బలమైన సంకేతాలు పంపాలని అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించిన తర్వాత దాడులకు ప్రణాళిక సిద్ధమైంది. ఈ క్రమంలో వీటిని పర్యవేక్షించేందుకు జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ 'సిగ్నల్‌యాప్'లో రక్షణ మంత్రి పీట్ హెగ్సే, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సహా 19 మందికి యాడ్ చేశారు. ఈ క్రమంలో పొరబాటున అట్లాంటిక్ ఎడిటర్ జెఫ్రీ గోల్డ్‌బెర్గ్ కూడా యాడ్ అయిన వారిలో ఉన్నారు. ఈ గ్రూప్‌లో మెసేజ్‌లు వారం తర్వాత ఆటోమేటిక్‌గా అదృశ్యమై పోయేటట్లు సెట్టింగ్స్‌ను మార్చారు.

ఇటీవల ఈ గ్రూప్ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్లను ఆ పత్రిక బహిర్గతం చేసింది. వీటిల్లో యెమెన్‌పై దాడులకు సంబంధించిన ప్లాన్లు చాలా స్పష్టంగా ఉన్నాయి. యుద్ధ విమానాలు బయల్దేరిన దగ్గర నుంచి అవి దాడులు చేసేవరకు అప్‌డేట్లు పోస్టు అయ్యాయి. హెగ్సెత్ గ్రూప్ చాట్‌లో టార్గెట్స్, అమెరికా ఆయుధాల మోహరింపు, దాడులు చేసే దిశ వంటి అంశాలపై చర్చించారు. ఆవిధంగానే దాడులు సైతం జరిగాయి. అయితే, వాన్స్‌గా గుర్తించిన వ్యక్తి ఈ దాడులను వ్యతిరేకించినట్లు వెల్లడైంది.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం



సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు

## దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ

### కాటారంలో సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌రాబు

**కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్‌ఎం గార్డెన్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన రేషన్ బియ్యం లబ్దిదారులకు జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయా లని చొరవ తీసుకున్న దేశంలో మొదటి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ ఛైర్మన్‌లు, జిల్లా కలెక్టర్‌లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1నుండి పిడిఎస్‌లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమ యిందని తెలిపారు. 3.10కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045మంది కార్డుదారులున్నారని, ఈపథకం అమలుతో 1,17,069మంది లబ్దిదారులకు ప్రయోజనం చూకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలకు 3,500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధిని కల్పించనున్నట్లు తెలిపారు. ఈపథకానికి దరఖాస్తు చేయడానికి ఈనెల 14చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోలు, విడియోల మార్ఫింగ్

## టిజిసిఎస్‌బిలో కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి ఫొటోలతోపాటు విడియోలను కొందరు మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన ఉదంతంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) చర్యలకు ఉపక్రమించింది. దీనిపై తెలంగాణ మత్స్య సహకార సమాఖ్య ఛైర్మన్ మెట్టు సాయికుమార్ చేసిన ఫిర్యాదు మేరకు టిజిసిఎస్‌బి కేసు నమోదు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి ఫోటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి పోస్టు చేసిన సామాజిక మాధ్యమ ఖాతాను పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. ఈ ఖాతాకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధుల వివరాలను పోలీసులు తెలుసుకుని వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

# నెలాఖరులో ఎస్‌ఎస్‌సి ఫలితాలు!

## కొనసాగుతున్న మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 21 నుంచి ప్రారంభమైన ఎస్‌ఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎస్‌ఎస్‌సి పరీక్షల ఫలితా లను నెలాఖరులో విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగుతున్న నేపథ్యంలో.. ఈ నెల 13తో ముగించాలని అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. మార్చి 21 నుంచి జరుగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం(ఏప్రిల్4)తో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 2తో ప్రధాన పరీక్షలు ముగియగా.. ఒకేషనల్, ఓఎస్‌ఎస్‌సి పరీక్షలతో కలిపి శుక్రవారంతో మొత్తం పరీక్షలు పూర్తయ్యాయి. ఎస్‌ఎస్‌సి పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలనను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు. మార్చి 21 నుంచి ప్రారంభమైన 10వ తరగత వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 26 నుంచే ప్రారంభమైంది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా.. లాంగ్వేజెస్ పరీక్షలు ముగియగానే జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మార్చి 26నే ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 సెంటర్లలో స్పాట్ వాల్యుయేషన్ కొనసాగుతోంది. 10వ తరగతి పరీక్షలకు 5.05 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించగా.. వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎస్‌ఎస్‌సి మూల్యాంకనాన్ని ఏప్రిల్ 13 వరకు ముగించాలని అధికారులు భావిస్తున్నారు. మూల్యాంకనం పూర్తయిన తరువాత.. ఏప్రిల్ నెలాఖరులో ఎస్‌ఎస్‌సి ఫలితాలను విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

## డిప్యూటీ సిఎం భట్టిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు జెఎసి నాయకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్‌లో జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందించారు. ఈ అనంతరం ఆయన



మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగులు సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలో పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్ బిల్లులకు త్వరలో మోక్షం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎంను కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ కార్యదర్శి కె. రామకృష్ణ, టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఒల సేవలను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయం

## టివిఆర్‌ఒ జెఎసి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రద్దయిన వీఆర్వోలు మరియు వీఆర్‌ఏలను గ్రామస్థాయి ఉద్యోగులుగా జిపిఒలుగా నియమించేందుకు ప్రభుత్వం ప్రక్రియను ప్రారంభించినా, ఈ నియామక ప్రక్రియలో విఆర్‌వో, విఆర్‌ఏల గత సేవలను పరిగణించకపోవడం, పరీక్ష నిర్వహణ విధానాన్ని ప్రవేశపెట్టడం అన్యాయమని టివిఆర్‌వో జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాపంల్లిలోని టిఎన్జీవో భవన్‌లో టివిఆర్‌వో జేఏసీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు జీవో నెం 129పై పూర్తి స్థాయిలో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 129ను సవరించి, ఎలాంటి పరీక్షలు లేకుండా, గత సర్వీసును పూర్తిగా గుర్తించి, రెవెన్యూ శాఖలో నియామక ప్రక్రియను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ సతీష్, హారాలే సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు అందజేస్తున్న దరఖాస్తుదారులు

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 244

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 244 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 53 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 30 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 47 దరఖాస్తులు, హోంశాఖ సమస్యలకు సంబంధించి 21 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణి 1 దరఖాస్తు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం 199 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

# ఫార్మాసిటీ రైతుల భూముల జోలికి వెళ్లొద్దు

## రైతు పోరాటాలకు సంపూర్ణ మద్దతు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఫార్మాసిటీ రైతుల భూముల జోలికి వెళ్ళొద్దని.. రైతు పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణ మద్ధతు ఉంటుందని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మేడిపల్లి తదితర గ్రామాల్లోని దాదాపు 800 మంది రైతులు 2000 ఎకరాల భూములను ఫార్మాసిటీకి ఇవ్వబోమని సుప్రీంకోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. కోర్టు కూడా రైతులకు అనుకూలంగానే తీర్పునిచ్చిందని.. అయినప్పటికీ గురువారం వందలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆ భూముల్లోకి ప్రవేశించి బలవంతంగా కంచె వేసి, అడ్డుకున్న రైతులను అరెస్టు చేస్తున్నారని జాన్‌వెస్లీ మండిపడ్డారు. పోలీసుల చర్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రైతులు చేస్తున్న పోరాటాలకు సంపూర్ణ మద్దతునిస్తుందని స్పష్టం చేశారు. ఫార్మాసిటీ కోసం భూమి కోల్పోయిన రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని.. రైతుల సమస్యలు పరిష్కరించకుండా, రైతులతో చర్చించలేదన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూములకు ఎకరాకు కేవలం రు. 8లక్షల నుండి రూ. 16 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. భూములను రైతుల నుంచి లాక్కుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే పనికి పూనుకున్నదని.. ఎకరాకు 120 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని నమ్మించి కేవలం పట్టాలిచ్చారు తప్ప.. నేటికీ స్థలాలు చూపించలేదని జాన్‌వెస్లీ మండిపడ్డారు. రైతులకు పరిహారం పెంచాలని, ఇంటి స్థలాలు వెంటనే చూపాలని బాధితులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఫార్మాసిటీని రద్దుచేసి, సేకరించిన భూములను కూడా తిరిగి రైతులకే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీనిచ్చారని.. కానీ ఇప్పుడు ఆ భూములను మళ్ళీ లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ భూములను గుంజుకోవడానికి రికార్డుల్లో రైతుల పేర్లు లేకుండా చేసి, వారికి ఎలాంటి రాయితీలు రాకుండా, వారి భూములను అమ్ముకోకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ఇదే పద్ధతిలో నియంతృత్వ ధోరణికి పూనుకుంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని జాన్‌వెస్లీ హెచ్చరించారు.

# తూప్రాన్‌లో ట్రామా కేంద్రం ఏర్పాటు

## ప్రైవేటు దవాఖానకు దీటుగా ప్రభుత్వాస్పత్రులు ఉండాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ దవాఖానలు ప్రైవేటు దవాఖానకు ధీటుగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం జరగాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం తూప్రాన్‌లోని ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల రోగులకు మంచి జరుగుతుందన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందన్నారు. ప్రభుత్వ ధవాఖనలు ప్రైవేటు ఆసుపత్రుల కంటే ధీటుగా ఉండాలన్నారు. ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం జరగాలన్నారు. సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించారని, ఇంకా కూడా తగ్గాలని వైద్యులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రీజినల్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని దృష్టి సారించమన్నారు. రోగులను డాక్టర్లు కష్టమర్లుగా ట్రీట్ చేయాలన్నారు. రోగులను ఏ సందర్భంలోనైనా ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించొద్దని అధికారులకు సూచించారు. ఇంకేదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. తూప్రాన్ ఆసుపత్రిలో 05 డయాలసిస్ యూనిట్స్ 80 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరిగిందని, సిబ్బంది నియామక విషయంలో ముగ్గురు టెక్నీషియన్స్, స్టాఫ్ నర్స్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో ప్రతిరోజు 20 మందికి డయాలసిస్ సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, వైద్య విధాన పరిషత్ కమాషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్‌ఓ శివ దయాల్, మెడికల్ సూపరింటిండెంట్ అమర్ సింగ్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట ఆసుపత్రుల సూపరింటిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన ఎంపి ఈటల

## మల్కాజిగిరి సమస్యలను పరిష్కరించాలంటూ వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సుచిత్ర ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్‌కి మిలిటరీ ల్యాండ్ అనుకొని ఉన్నదని, అక్కడి ప్రజలకు రహదారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిఫెన్స్ స్థలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఎంపి ఈటల రాజేందర్ కోరారు. శుక్రవారం ఢిల్లీలో ఉన్న ఎంపి ఈటల రాజేందర్ నియోజకవర్గ సమస్యలపై పలువురు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందించారు. రైల్వే మంత్రిని అశ్వినీవైష్ణవ్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆర్‌యుబి, ఆర్‌ఓబిలు నిర్మాణాలు పూర్తికాకపోవడంతో గంటల తరపడి లక్షల మంది ఇబ్బందిపడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒక్క చోట వందేభారత్ ట్రైన్ ఆగడం లేదని వివరించారు. దీంతో పాటు చర్లపల్లి రైల్వే టర్మినల్ పలు రైళ్లు ఆగడం లేదని,అన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మల్కాజగిరి పార్లమెంట్ పరిధిలో చెరువులన్నీ మంచి నీటితో ఉండేది, ఇప్పుడు దుర్గాంధపూరితంగా మారిపోయియని, రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, జలశక్తి మిషన్ ద్వారా డ్రైనేజి, డ్రింకింగ్ వ్యవస్థ కోసం, చెరువులోకి వచ్చే డ్రైనేజి డైవర్ట్ చేసే దాని కోసం 133 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిని సంపూర్ణంగ వినియోగించాలని జల శక్తి మంత్రిని కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధిచినటువంటి భూముల విషయంలో అప్పనంగా, అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా అమ్ముకునే ప్రయత్నం చేస్తే ఊరుకోమన్నారు.

# హెచ్‌సియు భూములపై ప్రభుత్వం పునరాలోచించాలి

## వక్ఫ్ బిల్లు ఆమోదంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సియూ భూముల అంశంపై పునరాలోచన చేయాలన్నారు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ. పార్లమెంటులో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణ ఢిల్లీలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో పలు అంశాలను ప్రస్తావించారు.
సుప్రీంకోర్టు దాకా హెచ్‌సియూ భూముల అంశం వచ్చిందని.. కోర్ట్ దీనిపై ఎటువంటి తీర్పు ఇస్తుందో చూడాలన్నారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ హయాంలో హెచ్‌సియూకి భూములు కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో అందరి కన్ను సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పడిందన్నారు. దివంగత నేత వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేర్ ఆస్పత్రి యాజమాన్యం అక్కడ ఆసుపత్రి కోసం సహకరించాలని కోరిందని.. అయితే విద్య వ్యవస్థకే ఆ భూములని కొనసాగించాలని తాము అప్పట్లోనే స్పష్టం చేశామని నారాయణ గుర్తు చేశారు. ఎడ్యుకేషన్ కోసం కేటాయించిన భూములను అందుకోసమే ఉపయోగించాలన్నారు. విద్య వ్యవస్థ విస్తృతానికి ఈ భూములను ఉపయోగించాలన్నారు. జనం పెరుగుతారు కానీ.. భూమి పెరగదు కదా.. ప్రభుత్వ భూములు అమ్మకూడదని నారాయణ అన్నారు.
గత ప్రభుత్వాలు అమ్మారు అనినప్రస్తుత పాలకులు అంటున్నారని... వాళ్ళు ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నారని నారాయణ గుర్తు చేశారు. చట్ట ప్రకారం ప్రభుత్వానికి ఈ భూములు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి భూములు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం హెచ్‌సియూ భూముల విషయంలో పునరా లోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ భూముల జోలికి పోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను వ్యాపార వస్తువుగా చూడొద్దన్నారు. విద్యార్థులను కొడుతుంటే.. భూముల అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా అని నారాయణ ప్రశ్నించారు. రాజకీయ మిత్ర బంధాలు వేరు.. ప్రస్తుత సమస్య వేరని స్పష్టం చేశారు. ఎవరికీ ఎవరు శాశ్వత మిత్రులు కాదని.. శాశ్వత శత్రువులు కాదని అన్నారు.
పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు ఆమోదం రావడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి రెండు సభలను బుల్డోజు చేశారని..రాజ్యాంగానికి ఏం విలువ ఉందని ప్రశ్నించారు. మతపర ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ ఏనాడు స్వాతంత్రం కోసం కొట్లాడలేదని నారాయణ అన్నారు.



# ఎంఐఎంకు భయపడి పోటీ చేయని కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీకి భయపడి కాంగ్రెస్ పోటీ చేయడం లేదని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. అదేవిధంగా బిఆర్‌ఎస్ పార్టీ ఓట్ల సంతుష్టీకరణ రాజకీయాల నేపథ్యంలో మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయడం లేదన్న భావన స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా డా.ఎన్.గౌతంరావును ప్రకటించిన నేపథ్యంలో పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ కలెక్టరేట్ పరిధిలోని 84 కార్పొరేటర్ అభ్యర్థులు, 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, నలుగురు పార్లమెంటు సభ్యులు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఇద్దరు ఎమ్మెల్సీలు కలుపుకొని సుమారు 117 మంది ఓటర్లు ఈ ఎన్నికలో పాల్గొంటారన్నారు. పార్టీ పేరులోనే మతాన్ని ఉంచుకున్న ఎంఐఎం పార్టీ ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా బిజెపి మొదటి నుంచి నిరంతర పోరాటం చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో వత్తాసు పలికి అంటకాగడం ఎంఐఎంకు పరిపాటే అన్నారు. సంతుష్టీకరణ రాజకీయాలకు తలవంచేలా కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మద్దతు ఇస్తోందన్నారు. నిజాం పాలనలో ఫైర్ సర్వీస్ స్టేషన్‌గా ఉన్న భవనం, కాంగ్రెస్ హయాంలో ఎంఐఎంకు మద్దతు తెలిపే చర్యల కారణంగా, దారుస్సలాం కేంద్రంగా మారిందన్నారు. మతోన్మాద మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలందరూ ఒక్కటవ్వాలి. మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల కోసం రాజకీయాలు చేసే పార్టీలకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం కొనసాగుతుంది. ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని కోరుతున్నామని, ఏప్రిల్ 23న జరగనున్న హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డా. ఎన్.గౌతమ్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# కృష్ణా వివాదాల పరిష్కారానికి కేంద్రం చొరవ తీసుకోవాలి

## కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** కృష్ణానది వివాదాలు పరిష్కారం కోసం కృష్ణాపరివాహక రాష్ట్రాలతో కేంద్రం వెంటనే ఒక సమావేశం నిర్వహించాలని కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికెశివకుమార్ డిమాండ్ చేశారు. కృష్ణానదిపై న్యాయబద్ధంగా నిర్మించే ప్రాజక్టులకు మాత్రమే ఫండ్స్ ఇవ్వాలని అదే విధంగా అన్ని క్లియరెన్సులు ఇవ్వాలని ఆయన కోరారు.

# మూల్యాంకనంలో ఇంటర్‌బోర్డు ముందస్తు రీవెరిఫికేషన్

## 4 శ్లాబుల్లో నిర్వహిస్తున్న బోర్డు

### సున్నా మార్కులతోపాటు 90కిపైగా మార్కుల పేపర్ల రీవెరిఫికేషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సంస్కరణల పరంపరను కొనసాగిస్తున్న ఇంటర్ బోర్డు.. మూల్యాంకనంలోనూ అదే విధానాన్ని కొనసాగిస్తోంది. ఇంటర్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండాలని భావించిన ఇంటర్ బోర్డు.. ముందుగానే మూల్యాంకనంలో రీవెరిఫికేషన్‌ను ప్రారంభించింది. మొదటిసారిగా ఇంటర్ బోర్డు ఈ విధానాన్ని కొనసాగిస్తోంది. విద్యార్థులకు వచ్చిన మార్కులను నాలుగు స్లాబుల్లో పునః పరిశీలన చేస్తోంది. ఫలితాలు వెలువడిన తరువాత మార్కులు రాలేదని, అధ్యాపకులు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆందోళన చెందకుండా.. ఇతర ప్రయత్నాలు చేసుకోకుండా ఉండాలనే ఉద్దేశంతో.. ముందుగానే రీవెరిఫికేషన్ చేస్తే విద్యార్థులు నష్టపోకుండా ఉండాలని ఈ విధానాన్ని ప్రారంభించినట్టు ఇంటర్ బోర్డు వర్గాలు తెలిపాయి. రీవెరిఫికేషన్‌లో సున్నా మార్కులు వచ్చిన వారివి.. 25 నుంచి 35 మార్కులు వచ్చిన వారివి.. అలాగే 50 నుంచి 60 మార్కులు వచ్చినవి దాంతోపాటు 90 నుంచి 99 మార్కులు వచ్చిన వారివి రాన్‌డమ్‌గా రీవెరిఫికేషన్ చేస్తున్నట్టు తెలిసింది. సున్నా మార్కులు వచ్చిన వారివి.. అలాగే 35 కంటే తక్కువ మార్కులు వచ్చిన వారి జవాబుపత్రాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి తుది మార్కులను ఇచ్చేలా చూస్తున్నారు. వారితోపాటు 90 నుంచి 99 మార్కులు వచ్చిన వారి జవాబు పత్రాలను కూడా రీవెరిఫికేషన్ చేస్తున్నారు. వారికి నిజంగానే అన్ని మార్కులు వచ్చాయా? లేదా? అనేది రీవెరిఫికేషన్‌ను చెక్ చేయనున్నారు. ఇలా నాలుగు స్లాబుల మార్కులను రీవెరిఫికేషన్‌ను చేస్తే.. తప్పులు ఏమైనా దొర్లితే ఫలితాల ప్రకటన కంటే ముందుగానే సరిచేసుకోవడానికి వీలుంటుందని ఇంటర్ బోర్డు భావిస్తోంది. అందుకే మొదటిసారిగా మూల్యాంకనంలో రీవెరిఫికేషన్‌ను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 25తో ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మార్చి 21 నుంచి ప్రారంభమైన మూల్యాంకనం ఈ నెల 10తో ముగియనుండటంతో ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 24లోపు విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తున్నారు. మూల్యాంక కేంద్రాల్లో సిబ్బందికి మొదటిసారి ఈ ఏడాది నుంచి ఆధార్ బయోమెట్రిక్‌ను అటెండెన్స్‌ను అమలు చేస్తున్నారు.

# భళా.. ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

## సమయస్ఫూర్తితో ఒకరి ప్రాణాలను కాపాడిన వైనం



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమయస్పూర్తితో పలువురు రాజకీయ నాయకులు, ప్రజలచే భళా అనిపించుకున్నారు. వివరాలలోకి వెళితే.. భద్రాచలం శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా అనేకమంది పార్టీ కార్యకర్తలు, ప్రజలు భద్రాద్రికి చేరుకుని పర్యటనలో పాల్గొన్నారు. ఈ తరుణంలో ఒక కార్యకర్త అసౌకర్యానికి గురై ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలగా గమనించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వెంటనే స్పందించి సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడారు. అనంతరం సదరువ్యక్తికి పలు ఆరోగ్యసూచనలు చేశారు. ఈ ఘటన చిత్రీకరించి ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ సమాచారం వైరల్ కావడంతో నెటిజెన్లు భళా వెంకట్రావు అంటూ కొనియాడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును అభినందించారు.



## చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లోగోను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంగాధర్, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సమానమే కాంగ్రెస్ విధానం

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సర్వమతసమానత్వమే కాంగ్రెస్ విధానమని మానవీయ విలువలతో ప్రజల్లో శాస్త్రీయభావాజాలం పెపొందించేదుకు కృషిచేస్తుందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం నేతృత్వంలో ఢిల్లీలో జరిగిన ఈద్ మిలాప్‌లో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. మత విశ్వసాలు వ్యక్తిగతం అని, లౌకిక విధానమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతామని టీపీసీసీ అధ్యక్షులు అన్నారు. దేశ అభివృద్ధికి, సమగ్రతకు అంత కలిసి పని చేయాలని ఆయన సూచించారు.

## కళాత్మక పోటీల్లో ఎస్సీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

### గోల్డ్‌మెడల్ సాధించిన ఉప్పల్ గురుకుల విద్యార్థులు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ముంబయికి చెందిన డ్రీం ఫ్యామిలి కళారంగ సంస్థ నిర్వహించిన వివిధ కళాత్మక పోటీల్లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ విద్యార్థులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొత్తం 29 మంది విద్యార్థులు అవార్డులను సాధించగా.. వారిలో గోల్డ్‌మెడల్‌ను సైతం సాధించారు. అవార్డులను సాధించిన విద్యార్థులను గురుకుల సొసైటీ కార్యదర్శి విఎస్ అలుగు వర్షిని అభినందించారు. గురుకులబాలుర కళాశాల ఉప్పల్ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల సొసైటీ కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి హర్షం వ్యక్తం చేశారు. గురుకుల విద్యార్థులు విద్యతో పాటు పలు రంగాలైన క్రీడలు, కళలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో పోటీ పడి అవార్డులు సాధించడం పట్ల విద్యార్థులను, కళాశాల ప్రిన్సిపాల్, ఆర్ట్ టీచర్‌లను అభినందించారు.

ముంబయికి చెందిన డ్రీం ఫ్యామిలి కళారంగ సంస్థ ప్రతి ఏడాది వివిధ కళలకు సంబంధించి పోటీలను నిర్వహిస్తోంది. విద్యార్థుల్లో దాగి వున్న వివిధ కళలను, కళా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పలు రకాల పోటీలను నిర్వహించి.. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పలు అవార్డులను అందిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది మార్చి నెలలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా మొత్తం 271 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 29మంది తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల(ఉప్పల్) విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి అవార్డులను కైవసం చేసుకున్నారు.

పోటీల్లో చేతిరాత, డ్రాయింగ్, కలరింగ్, కొలెజ్(ఛాయా చిత్రాలు, కాగితం ముక్కలు, ఫ్యాబ్రిక్ ఇతర వస్తువులు వంటి వివిధ పదార్థాలను కలిపి కొత్త చిత్రాన్ని రూపొందించడం) బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్, కార్టూన్ డ్రాయింగ్ వంటి 6 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఉప్పల్ గురుకుల విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని, విశేష ప్రతిభ కనబరచడంతో ఈ అవార్డులను కైవసం చేసుకున్నట్టు డ్రాయింగ్ టీచర్ స్నిగ్ధ తెలిపారు.

## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రి అమిత్‌షాకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** కేంద్రంలో ప్రత్యేక మంత్రి శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అమిత్‌షాను రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కోరారు. ఈమేరకు శుక్రవారం ఢీల్లీలోని అమిత్‌షా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జాతీయ బి.సి కార్పొరేషన్ ద్వారా బి.సి కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ఈ దేశంలో గత కేంద్ర ప్రభుత్వాలు గత 76 సంవత్సరాలుగా బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. విద్యా,ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదని ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కోరారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని కోరారు.

## మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

### పట్టుబడితే వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మైనర్లు వాహనాలను నడుపుతుండడం వల్ల కలుగుతున్న దుష్పరిణామాలను నివారించేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు మరింత క ఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ఎంత చైతన్యం తెస్తున్నా ఆశించిన మేరకు ప్రభావం లేక పోవడం, వారి తల్లిదండ్రుల్లో కూడా పెద్దగా మార్పు లేక పోవడంతో ఇకముందు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దొరికిపోతే వాహనాల యజమానులను బాధ్యులు చేయడంతో పాటు సదరు వాహన రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేయాలని నిర్ణయించారు. దీంతో పాటు వాహనాలు నడిపే మైనర్లు 25 ఏళ్లు వచ్చే వరకు ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా చట్టపరంగా చ ర్యలు తీసుకుంటారు. మైనర్ డ్రైవింగ్ వల్ల అనేక మంది చనిపోతుండడం, ఎన్నో కుటుంబాలలో విషాదం నెలకొనడంతో ట్రాఫిక్ పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు వాహనాలు నడిపే మైనర్లపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటారు.

## వినియోగదారుల సంక్షేమమే ఎల్ఐసి లక్ష్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సాధారణ బీమా కంపెనీల మాదిరిగానే ఎల్ఐసి కూడా నిబంధనలకు లోబడే పని చేస్తుందని, ఎల్ఐసి అధికారులు ఒక ప్రకటనలో తెలిపింది. 1956లో స్థాపించిన ఎల్ఐసి అనేక జాతీయ అవార్డులను కూడా పోందిందన్నారు.యుఎస్ ట్రేడ్ రిప్రజంటేటివ్ (యుఎస్‌టిఆర్) ఎల్ఐసిపిఐ ఇచ్చిన నివేదికలో పేర్కొన్న విధంగా ఐఆర్‌డిఏఐ,సెబీ నుంచి నుంచి ఎటువంటి ప్రయోజనాలను పొందలేదని పేర్కొంది.తాము ఎవరి ప్రయోజనాల కోసం పని చేయడం లేదని, కేవలం ఎల్ఐసి వినియోగదారుల నమ్మకం మీద గత 25 సంవత్సరాలుగా ఎల్ఐసి 24 ప్రైవేట్ జీవిత బీమా కంపెనీలతో పోటీ మార్కెట్‌లో పనిచేస్తోంది. దీనిపై ఎవరికి ఎటువంటి అధికారం లేదని,తాము ఎవరి ఆదేశాలతో పని చేయడం లేదని పేర్కొంది. బీమా రంగంలో పాలసీదారులు నమ్మకం , సేవ, నైపుణ్యం, నిబద్ధత, అత్యున్నత విలువలతో పాదర్శకంగా పని చేస్తోందిని వెల్లడించింది.ఎల్ఐసికి ఉన్న పారదర్శకత కారణంగానే దేశంలో 69 సంవత్సరాలకు,30 కోట్లకు పైగా వినియోగదారులకు అంకిత భావంతో పని చేస్తుందని పేర్కొంది. ప్రైవేట్ సంస్థల పోటీని తట్టుకుంటూ మార్కట్‌లో అగ్రగామిగా నిలిచిందని పేర్కొంది.ఎల్ఐసి ఎప్పుడు కూడా మార్కెటింగ్ సాధనంగా ఉపయోగించలేదని, అనవసరమైన ప్రయోజనాన్ని అందించలేదని పేర్కొంది.పాలసీదారుల రక్షణ,విశ్వాసం చూరగొనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పేర్కొంది. వినియోగదారులు అత్యున ప్రమాణాలను నిలబెట్టేందుకు కట్టుబడి ఉన్నట్లు సంస్థ సిఈవో, ఎండి సిద్ధార్థ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వయం ఉపాధికి రూ.9 వేల కోట్లు కేటాయించడం కొత్త చరిత్ర

### 59వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందజేసిన ఘనత మా ప్రభుత్వానిదే

### ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### అర్హులైన వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన డిసిఎం భట్టి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం సైబర్ గార్డెన్‌లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్‌తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలను భట్టి విక్రమార్క అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం రూ.9 వేల కోట్లు కేటాయించడం చరిత్రలో లేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు. లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి సిఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష రూ.84 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన చేయాల్సి న అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందు కెళ్తున్నదని వివరించారు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన గత పాలకులు చాలా సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్‌కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయడానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం,15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎంగా నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.

## మెరుగైన విద్యావ్యవస్థ కోసం విధానపత్రం రూపొందించండి

### జీవన నైపుణ్యాలు పెంపు దిశగా విద్యావిధానం ఉండాలి

### భాష, విషయ పరిజ్ఞానం రెండూ ప్రధానమే

### విద్యా కమిషన్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సి న సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహిం చారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం,అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సి న మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సి న చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** తెలంగాణలో అకాల వర్షాలపై అధికారులకు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల పట్ల సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న పంటను పరిశీలించి వెంటనే నివేదిక అందించాలన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వడగండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో మంత్రి సంబంధిత అధికా రులను అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వాటి అంచనాలను రూపొందించాలని చెప్పారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## సన్నబియ్యంతో నిరుపేదలందరికీ ఆహార భద్రత

### లబ్ధి పొందనున్న 80 శాతం పేదలు

### పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దు

### కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భోజనం చేయబోతున్నారని అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కూడా ఆరోజు వారి నియోజకవర్గాల పరిధిలో చౌక ధరల దుకాణాల లబ్దిదారుల ఇంట్లో కలిసి భోజనం చేయబోతున్నారని పౌరసరఫ రాలు, నీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి శాంతకుమారితో కలసి జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ సచివాలయం నుంచి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు ఆహారభద్రత కలుగుతోందని తెలంగాణలో ఈ పథకం అమలు చేస్తున్నామని మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ పేర్కొన్నారు.దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని ఆయన చెప్పారు.అటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులందరిని భాగస్వామ్యం చెయ్యా లనిఅధికారులకు పిలుపు నిచ్చారు.ఈ పథకంలో 80 శాతానికి పైచిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు లబ్ది పొందనున్నారని ఆయన వెల్లడించారు.మార్చి 30 ఉగాది పర్వదినం రోజున తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినామని వివరి ంచారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమా నికి ప్రజల నుండి విస్తృతమైన ఆదరణ లభించడం ఆనందదాయకమన్నారు.ఇప్పటికే కొన్ని జిల్లాల్లో 99 శాతం మేర పూర్తి కాగా మరొకొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు. అదే సమయంలో అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ ననిర్వహించాలని,బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.అంతే గాకుండా సన్నబియ్యం లబ్ధిదారు ల ఇండ్లలో లబ్ధిదారుడితో కలసి ప్రజాప్రతినిధులు భోజనం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకీ విరివిగా తీసుకు పోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఆయన కోరారు.అదే సమయంలో సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడ్డట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని,చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.గతంలో సంవత్సరానికి 10,665 కోట్లు ఖర్చు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసినా ప్రభుత్వం ఆశించిన మేరకు ప్రయోజనం జరగక పోగా బియ్యం పక్కదారి పట్టి అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయాన్నారు.కిలో ఒక్కింటికీ 40 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేసిన ప్రజలు తినడానికి అనాసక్తత చూపడంతో సాలీనా ఏడు వేల నుండి ఎనిమిది వేల రూపాయల విలువైన బియ్యం దుర్వినియోగం పాలయ్యాయన్నారు.వీటన్నింటినీ గమనించిన మీదట సిఎం రేవంత్ రెడ్డితో పలు దఫాలుగా చర్చలు జరిపిన మీదట కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అభీష్టానికి అనుగుణంగా సన్నబియ్యం పంపిణీతో పేద ప్రజలందరికీ ఆహారభద్రత కల్పించాలన్న సాహసోపేత నిర్ణయానికి శ్రీకారం చుట్టామన్నారు. సంవత్సరానికి రూ.13,000 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదప్రజలందరికీ అందిస్తున్నామన్నారు.అంతే గాకుండా అర్హులైన నిరుపేదలందరికి త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉంటుందని ఆయన ప్రకటించారు.బి.పి.ఎల్ కుటుంబాలకు అందించే తెల్ల రేషన్ కార్డులు త్రివర్ణములో ఏ.పి.ఎల్ కుటుంబాలకు అందించే కార్డులు గ్రీన్ కలర్ లో రూపొందించబడుతున్నాయన్నారు.

## బాబూజగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు.పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న బాబూజీ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా సేవలు అందించారని.. కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. బాబూజీ స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే ప్రజా ప్రభుత్వం కులగణన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణను అమలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు.

## గిరిజన బాలికపై అత్యాచారయత్నం


### నిందితుడిపై పోక్సో కేసు నమోదు

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం). ప్రభాతవార్త:** ములుగు జిల్లా వెంకటాపురం (నూగురు) మండలంలో దారుణం జరిగింది. పొట్టకూటి కోసం వలస వచ్చిన మైనర్ గిరిజన బాలికపై అత్యాచార ప్రయత్నం జరిగింది. బీజాపూర్ జిల్లా భైరంగడి గ్రామానికి చెందిన వలస కూలీలతోపాటు బాలిక (13) వెంకటాపురం మండలం, బెస్తగూడెం గ్రామానికి చెందిన రైతుకు వలస కూలీగా వచ్చినది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం (31 మార్చి 2025) 6 గంటలకు స్థానికంగా ఉన్న కిరాణా షాపునకు నిత్యావసర వస్తువులు కొనుగోలుకు వెళ్తుంటే రామెళ్ల రాజశేఖర్ అనే వ్యక్తి మధ్యలో తారసపడి ద్విచక్ర వాహనంపై ఎక్కించు కున్నాడని బాధిత బాలిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాలికను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్న తరువాత వాహనాన్ని దారి మళ్లించిన విషయం గ్రహించిన బాలిక వాహనం నుండి కిందికి దూకినట్టు ఫిర్యాదులో తెలిపింది. తను అరిచి కేకలు పెడుతుంటే తనపై అత్యాచారానికి యత్నించాడని తెలిపింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఎస్సై కొప్పుల తిరుపతి వెల్లడించారు.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీతాదయాకర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్‌గా కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో శుక్రవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. సీతా దయాకర్రెడ్డితో పాటు ఆరుగురు సభ్యులను నియమించింది. సభ్యుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కంచర్ల వందనగౌడ్, మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి.వచన్ కుమార్లను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి మూడు సంవత్సరాలు లేదా వారికి 60 ఏళ్ల వయసు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా 1994లో రాజకీయాలలోకి ప్రవేశించిన సీత 2001 లో దేవరకద్ర జడ్పీటీసీ సభ్యురాలుగా విజయం సాధించి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పనిచేశారు. అప్పట్లో అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష నేతల అభినందనలు అందుకునేలా విధులు నిర్వహించారు. 2009లో దేవరకద్ర ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అదే సమయంలో ఆమె భర్త దయాకర్‌రెడ్డి మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఒకే సమయంలో భార్యాభర్తలు అసెంబ్లీలో ప్రవేశించిన ఘనతను సాధించారు.

## సైబర్ క్రైం బాధితులకు రూ.3.38 కోట్లు అందజేత



బాధితులకు పోగొట్టుకున్న డబ్బులను అందజేస్తున్న కొత్వాల్ ఆనంద్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు నగర సైబర్ క్రైం పోలీసులు భారీ ఊరట అందించారు. గత మార్చి నెలలో 54 కేసుల్లో పలు రకాల నేరాల్లో బాధితులు పోగొట్టుకున్న డబ్బుల్లో నేరగాళ్ల ఖాతాల నుంచి జప్తు చేసిన మూడు కోట్ల 28 లక్షల ఒక వెయ్యి 875 రూపాయలను బాధితు లకు శుక్రవారం అందించారు. కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్వాల్ ఆనంద్ ఈ డబ్బులను బాధితులకు అందించారు. బాధి తులకు అందిన డబ్బుల్లో స్టాక్ ట్రేడింగ్ కేసులకు సంబంధించి 32 మంది బాధితులకు కోటీ 62 లక్షల 19 వేల 544 రూపాయలు కాగా ఫెడెక్స్, మనీలాండరింగ్ కేసుల్లో 14 మంది బాధితులకు కోటీ 57 లక్షల 25 వేల 141 రూపాయలు వుంది. క్యూ ఆర్ కోడ్ కేసుల్లో ఒక బాధితుడికి 43 వేల 310 రూపాయలు, క్రెడిట్ కా ర్డు స్కాంలో ఒక బాధితుడికి 88 వేల 591 రూపాయలు, కస్టమర్ కేర్ స్కాం కేసులో నలుగురు బాధితులకు మూడు లక్షల 70 వూల 391 రూపాయలు, ఎపికె ఫై ల్ కేసులో ఇద్దరు బాధితులకు మూడు లక్షల 39 వేల 700 రూపాయలు అందించారు. కాగా శుక్రవారం నాడు జనిగిన మరో ఓటిపి స్కాం కేసులో 52 ఏళ్ల ఓ బాధితుడు 47 లక్షల రూపాయలు పోగొట్టుకోగా దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన పోలీసులు నేరగాళ్ల ఖాతాలను నిలుపుదల చేసి బాధితుడు పోగొట్టుకు న్న డబ్బులను వెంటనే వెనక్కు వచ్చేలా చేసి అతనికి అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) విశ్వప్రసాద్, డిసిపి కవిత, ఎసిపి శివమారుతి తదితరులు పాల్గొన్నారు.

# 'చౌర్యపాఠం' నుంచి సాంగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లాంచ్ చేసిన ఇంద్రా రామ్, నిఖిల్ గొల్లమారి, త్రినాథరావు నక్కిన, నక్కిన నెరేటివ్ చౌర్య పాఠం ఒక్కసారిగా సాంగ్ బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన



నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఆడ పిశాచం సాంగ్ వైరల్ అయ్యింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ సినిమా నుంచి ఒక్కసారిగా సాంగ్ లాంచ్ చేశారు. దావ్‌జాంద్ ఈ సాంగ్ లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి సాంగ్‌ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తు న్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటర్. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్యపాఠం ఏప్రిల్ 18న థియేటర్లలోకి రాబోతోంది. తారాగణం: ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ, రాజీవ్ కనకాల, మస్త్ అలీ, మాడి మానేపల్లి, అంజి వల్లుమాన్, ఎడ్వర్డ్ పెరెజీ, సుప్రియ ఐసోలా, క్రిష్ రాజ్, సహదేవ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: నిఖిల్ గొల్లమారి, నిర్మాత: నక్కిన త్రినాథరావు, బ్యానర్, నక్కిన నెరేటివ్, కథ అండ్ డీవోపీ: కార్తీక్ ఘట్టమనేని, ప్రొడక్షన్ డిజైన్: శ్రీ నాగేంద్ర తంగాల, సంగీతం: దావ్‌జాంద్ ఎడిటర్: ఉత్తర, సహ నిర్మాత: వి చూడామణి సాహిత్యం: బాస్కర బట్ల, కళ్యాణ చక్రవర్తి, రోల్ రైడా, కృష్ణకాంత్(కెకె), నిఖిల్ గొల్లమారి, కొరియోగ్రఫీ: విజయ్ బిన్ని, విజయ్ పోలాకి పీఆర్వో: వంశీ శేఖర్.

# 'హోం టౌన్' స్పెషల్ ప్రివ్యూ షో

ఆహా సబ్‌స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ నెల 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. మీడియా మిత్రులకు హోం టౌన్ వెబ్ సిరీస్ స్పెషల్ ప్రివ్యూ ప్రదర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ, హోం టౌన్ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. ఈ సిరీస్‌ను బిగ్ స్క్రీన్ మీద మీతో పాటే నేనూ చూస్తున్నా. మిగతా ఎపిసోడ్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ఈ ప్రివ్యూ చూసిన వారిలో కొందరికి తమ సొంత ఊరు, మరికొందరికి తమ గత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉంటాయి. ఈ సిరీస్‌లో పిల్లల అల్లరి చూస్తుంటే 35 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఫీలింగ్ కలిగింది. నవీన్ మేడారం హోం టౌన్ వెబ్ సిరీస్‌కు బ్యాక్ బోన్‌గా ఉండి నడిపించారు. అలాగే మా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లె అందరికీ కనెక్ట్ అయ్యేలా సిరీస్ రూపొందించారు. టెక్నికల్ సైడ్ మంచి క్వాలిటీతో ఈ సిరీస్ తెరకెక్కింది. నాతో పాటు కలిసి నటించిన ఝాన్సీకి ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత నవీన్ మేడారం మాట్లాడుతూ, 90ఎస్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా సంస్థలో చేసిన వెబ్ సిరీస్ హోం టౌన్. 90ఎస్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్‌లో ఆ ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్ స్టార్స్ ఎలా అయ్యారో ఖిహోం టౌన్ఖి సిరీస్ రిలీజ్ తర్వాత కూడా ఇక్కడున్న ఈ ముగ్గురు పిల్లలకు కూడా అలాంటి గుర్తింపు వస్తుంది. ఈ సిరీస్ ను చేసే అవకాశం ఇచ్చిన ఆహా ఓటీటీకి థ్యాంక్స్. హోం టౌన్ ప్రొడ్యూస్ చేయడంలో దేవ్ దీప్ గాంధీ కుందు సినిమాటోగ్రాఫీ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్..ఇలా నా టెక్నికల్ టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. హోం టౌన్ మా ఎంఎన్ ఓపీ బ్యానర్‌కు మంచి పేరు తీసుకొస్తుందని ఆశిస్తున్నా అన్నారు. డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లే మాట్లాడుతూ మనలో చాలా మంది ఊరి నుంచి సిటీకి వచ్చిన వాళ్లమే. విదేశాలకు వెళ్లినా మనకంటూ ఓ స్పెషల్ ప్లేస్ ఉంటుంది. అదే మన సొంతూరు. సొంతూరుతో ముడపడిన జ్ఞాపకాలను మర్చిపోలేం. అలాంటి ఎమోషన్స్ అన్నీ హోం టౌన్ వెబ్ సిరీస్‌లో మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. చివరి ఎపిసోడ్ మాత్రం మిస్ కావొద్దు. ఈ సిరీస్ చేసే అవకాశం ఇచ్చిన నా ప్రొడ్యూసర్ నవీన్‌కి, ఆహాకు థ్యాంక్స్ చెబుతున్నా. మొదటి రోజు నుంచే నన్ను రాజీవ్ కనకాల గారు సపోర్ట్ చేశారు. ప్రజ్వల్ నటుడిగానే కాదు రైటింగ్ సైడ్ కూడా అసిస్ట్ చేశాడు. ప్రతిఆర్టిస్ట్ తమ బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ అన్నకు, మిగతా టీమ్ అందరికీ థ్యాంక్స్ అన్నారు.



మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ, హోం టౌన్ వెబ్ సిరీస్ ఈవెంట్‌కు వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న అందరికీథ్యాంక్స్. ఈ సిరీస్‌కు వర్క్ చేయడం హ్యాపీగా అనిపించింది. డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డిని చూస్తే సందీప్ రెడ్డి వంగాలా అనిపించారు. చివరి ఎపిసోడ్‌లో ఎన్నో ట్విస్ట్స్ ఉంటాయి. మిస్ కాకుండా చూడండి అన్నారు. యాక్టర్ ప్రజ్వల్ యాద్మ మాట్లాడుతూ, హోం టౌన్ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశం కల్పించిన నవీన్ మేడారంకి ఆహాకు థ్యాంక్స్. డైరెక్టర్ శ్రీకాంత్ నేను కొత్త యాక్టర్ అని చూడకుండా ఆడిషన్ చూసి అవకాశం ఇచ్చారు. ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నా. రాజీవ్ కనకాల మమ్మల్ని ఎంతో ఎంకరేజ్ చేశారు. మమ్మల్ని ఈ వెబ్ సిరీస్‌లో చూస్తే మన ఫ్రెండ్స్ బ్యాచ్‌లో ఉండే క్యారెక్టర్స్ అన్నీ మీకు గుర్తొస్తాయి. ఝాన్సీతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. 90ఎస్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్‌కు వచ్చిన గుర్తింపు మాలాంటి కొత్త నటీనటుల్లో ఎంతో నమ్మకాన్ని తీసుకొచ్చింది. ఒక వెబ్ సిరీస్‌తో కూడా సినిమా కంటే ఎక్కువగా పేరు తెచ్చుకోవచ్చనే ఆశ కలిగించింది. ఆ సిరీస్ చేసిన సంస్థలో నాకు అవకాశం వచ్చింది, హోం టౌన్ సిరీస్ మా అందరికీ మంచి గుర్తింపు తెస్తుందని ఆశిస్తున్నాం అన్నారు.

# 'సింగిల్' ఫస్ట్ సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ అండ్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ శిల్పి ఎవరో రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడిగా తన వెర్సటాలిటీని ప్రజెంట్ చేసే ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీని కంపోజ్ చేశారు.



శ్రీమణి రాసిన సాహిత్యం, హీరో శ్రీ విష్ణు తన జీవితంలోని ఇద్దరు స్పెషల్ అమ్మాయిలు కేతిక శర్మ, ఇవానా అందం పట్ల ప్రశంసలను కురిపిస్తూ పాట ఆకర్షణను పెంచుతుంది. యాజిన్ నిజార్ సోల్ ఫుల్ వోకల్స్ తో సాంగ్‌ని అద్భుతంగా ఆలపించారు. బ్యూటీఫుల్ విజువల్స్‌తో కూడిన ఈ సాంగ్‌లో శ్రీ విష్ణు క్యారెక్టర్ చార్మ్ అద్భుతంగా వుంది. శిల్పి ఎవరో యువతకు ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతోంది. మోడరన్ వైబ్, థీమ్ యూత్‌ని మెస్మరైజ్ చేశాలా వున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. సింగిల్ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ,ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి, బ్యానర్లు:గీతాఆర్ట్స్, కళ్యాఫిల్మ్స్.

# 18న 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా అర్జున్ S/O వైజయంతి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా టీజర్‌కు ఇప్పటికే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నాయల్ది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మూవీ టీం దూకుడుగా ప్రమోషన్లు చేస్తోంది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాకి రాబోయే వేసవి సెలవుల అడ్వాంటేజ్ కానున్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించ బోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ ను ఇంతకు ముందెన్నడూ చూడని మాస్, యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నారు. తన ఇంటెన్స్ ప్రజెన్స్ సినిమాలోని క్యారెక్టర్ పవర్ ఫుల్ వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది, కళ్యాణ్ రామ్ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారు. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. రిలీజ్ డేట్‌ని లాక్ చేయడంతో మేకర్స్ ప్రమోషనల్ యాక్టివిటీస్‌ని మరింత ముమ్మరం చేయనున్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డిఒపి: రామ్ ప్రసాద్, బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్ పీఆర్వో: వంశీశేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 25న 'సోదరా' విడుదల

క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై సంపూర్ణేష్ బాబు,సంజోష్ హీరోలుగా, బాబు మోహన్, ప్రాచీ బంసాల్, ఆర్తి గుప్తా ప్రధాన పాత్రలో మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో చంద్ర చాగండ్ల నిర్మిస్తున్న అన్నదమ్ముల అనుబంధ కుటుంబ కథ చిత్రం "సోదరా". ఈ చిత్రం అని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది. కాగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని సంపూర్ణేష్ బాబు, సంజోష్, దర్శకుడు మోహన్ మేనం పల్లి, ఇతర సోదర టీమ్ సభ్యులు ఇటీవల గౌరవ ప్రదంగా కలిశారు. వారిని కలిసి సోదరా చిత్ర విశేషాలు తెలియజేసి "ఏప్రిల్ 25న మా సోదరా చిత్రం విడుదల అవుతుంది, మా చిత్రాన్ని తప్పక చూడాలి" అని విన్నపించుకున్నారు యూనిట్ సభ్యులు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చిత్ర కథ విన్నీ "ఇలాంటి పల్లెటూరి కుటుంబ కథలు, అన్న దమ్ముల విలువలుఖచ్చితంగా తెలుగు ప్రేక్షకులకి అందించాలి, ఇలాంటి చిత్రాలు మంచి విజయం సాధించాలి అని కొనియాడారు. ఆయన సోదరా చిత్రాన్ని తప్పక చూస్తాను" అని భరోసా ఇచ్చారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆర్తి గుప్తా, బాబా భాస్కర్, బాబు మోహన్, గెటప్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, దర్శకత్వం: మోహన్ మేనంపల్లి, నిర్మాణ సంస్థ: క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రొడ్యూసర్: చంద్ర చాగండ్ల సంగీతం: సునీల్ కశ్యప్ డిఒపి: జాన్, ఎడిటర్: శివశర్వాణి లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ మరియు పూర్ణ చారి పి ఆర్ ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు.



# 'విశ్వంభర'తో ప్రవీణ్ కల నెరవేరింది

తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ తరం నటులు, దర్శకులు, టెక్నిషియన్స్‌లో చాలా శాతం మంది అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి అనటంలో అతిశయోక్తి లేదు. దిల్ రాజు నిర్మించిన కొత్తబంగారు లోకం చిత్రం నుండి కొత్త టాలెంట్ ఆర్టిస్ట్‌గా ప్రవీణ్ తన నట జీవితాన్ని మెదలుపెట్టారు. ఆచిత్రం తరువాత చాలా చిత్రాల్లో గొదారి స్లాంగ్‌తో కామెడి చేసి తెలుగు ప్రేక్షకుల్ని అలరించాడు. దర్శకుడు మారుతి దర్శకత్వంలో ప్రేమ కథా చిత్రమ్‌లో మరొక్కసారి ప్రేక్షకుల్ని తన నటనతో తన టైమింగ్ కామెడిలో నవ్వించాడు. అంతే కాదు దాదాపు ప్రతి చిత్రం విభిన్న పాత్రలు చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ప్రవీణ్ స్వతహాగా మెగాస్టార్ అభిమాని, కాని మెగాస్టార్‌తో ఖైదీ నెంబర్150, వాల్తేరు వీరయ్యలో నటించిన ఆశించినంత స్క్రీన్ స్పేస్ రాలేదు. ఎవరు ఊహించని విధంగా విశ్వంభర చిత్రంలో దాదాపు మెగాస్టార్‌తో ఎక్కువ స్క్రీన్ స్పేస్ పంచుకుని అవకాశం దక్కింది. దానికి ప్రవీణ్ ఆనందానికి అవధులు లేవు. అంతేకాదు మెగాస్టార్‌తో తన అభిమాన ముచ్చట్లు షాట్ గ్యాప్‌లో పంచుకున్నాడని ఆయనతో యాక్ట్ చేయడం అంటే అది తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపాడు. కేవలం నటించే అవకాశమే కాదు ఆయనతో కామెడి చేసే ఛాన్స్ వచ్చిందని రేపు థియేటర్స్ ఆ కామెడీ చూసి ప్రేక్షకులు నవ్వుకుంటారని తెలిపాడు.






# ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'లెవెన్'

తెలుగు, తమిళ సినిమాల్లో ప్రేక్షకాదరణ పొందిన ట్యాలెంటెడ్ యాక్టర్ నవీన్ చంద్ర అప్ కమింగ్ బైలింగ్వల్ థ్రిల్లర్ లెవెల్‌లో లీడ్ రోల్‌లో నటించారు. గతంలో సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఒక ఇంటెన్స్ కథనాన్ని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర, శశాంక్, ఆడుకలం నరేన్ పోలీసులుగా, ముసుగు ధరించిన వ్యక్తిగా ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ చాలా క్యూరియాసిటీని పెంచుతోంది. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించించారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటర్‌గా వ్యవహరించడం, ఈ చిత్రం సాంకేతిక నైపుణ్యాన్ని మరింత పెంచుతుంది. ఈ చిత్రం వచ్చే నెలలో విడుదల కానున్నందున, నిర్మాతలు ప్రమోషన్స్ దూకుడు పెంచబోతున్నారు.



# 'ఒక బృందావనం' నుంచి లిరికల్ సాంగ్

ఈ మధ్య కాలంలో హృదయానికి హత్తుకునే సాహిత్యంతో.. మనసును తాకే స్వరాలతో.. మైమరిపించే నేపథ్య గానంతో వచ్చే పాటలు చాలా అరుదుగా ఉంటున్నాయి. సరిగ్గా ఇలాంటి ఓ బ్యూటిఫుల్ అండ్ హార్ట్‌టచ్చింగ్ సాంగ్ ఒకటి ఒక బృందావనం నుంచి విడుదలైంది. పసి పసి తనమే... ఎలా.. పరుగులు తీసే ఏరులా అని కొనసాగే ఈ పాటకు ప్రముఖ గీత రచయిత ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. చిన్మయ శ్రీపాద ఆలపించిన ఈ పాటకు సన్ని అండ్ సాకేత్ స్వరాలను అందించారు. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. తాజాగా విడుదల చేసిన ఈ పాట అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఎంతో హాయిగా కొనసాగే ఈ పాట థియేటర్‌లో ప్రేక్షకులకు కూడా మంచి అనుభూతి నిస్తుంది. ఈ చిత్రంలో వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్‌ను తీసుకువస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు మరియు సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు మరియు సంగీత దర్శకులు సన్నీ మరియు సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు. చంద్రబోస్, రామజోగై శాస్త్రి, శ్యామ్ కాసర్ల, శ్రీనివాస మౌళి, కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యంతో, ఈ పాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.



# పచ్చదనంలోనే ఆనందం

చాలామంది ఇప్పుడిప్పుడే సస్టైనబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ ఆయు త్రిపాఠి చిన్నప్పట్నుంచే దాన్ని వింటూ పెరిగారు. ఆచరణలోనూ పెట్టారు. మరి ఆయు త్రిపాఠి గురించి తెలుసుకుందాం. ముందుముందు స్వచ్ఛమైన గాలి కొనుక్కోవాల్సి ఉంటుంది. నీళ్ల కూడా



ఖరీదవుతాయి, అంటూ గతాన్ని, భవిష్యత్‌ను పోల్చుతూ చెప్పేవారు త్రిపాఠి తాతయ్య. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు. అంతేకాక ప్రకృతి ప్రేమికుడు. దాంతో ఆయన ఏది చెప్పిన మంచికే చెబుతారని ఆమె నమ్మకం. అందుకే చెప్పినవి పాటించేది. చిన్నప్పటి నుంచి మొక్కలు పెంచడం, నీటిని పొదుపుగా వాడటం. సేంద్రియ ఎరువు తయారీ వంటివి చేసేది. త్రిపాఠి తాను చేయడమే కాక తన తోటి పిల్లలకు తాను ఏం చేసింది, ఎలా చేసింది వివరించేది. త్రిపాఠి వాళ్లది ఉత్తరాఖండ్‌లోని నైనితాల్. నాన్న వ్యాపారి. ఆయన కూడా తండ్రి బాటలోనే నడిచారు. ఎప్పుడూ వారి చుట్టుపక్కల ప్రజలు, వారి బాగోగులు, వారికి ఉపాధి వంటి విషయాలే ఆలోచించేవారు. అందుకే జిమ్ కార్బెట్ ప్రాంతంలో 13.5 ఎకరాల భూమిని కొన్నారు. అక్కడ ఒక రిసార్టు కట్టాలన్నది ఆయన ఆలోచన. అక్కడి వారికి ఉపాధి దొరికితే వలసలు వెళ్లరని అనేవారు. అయితే ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కోరుకునేవారు. తండ్రి కొన్నది బీడు భూమి. అక్కడ చెట్లు పెంచి చిన్న అడవి సృష్టించాలనుకున్నారు. చుట్టుపక్కలంతా గడ్డి కూడా పెరగని ఈ ప్రాంతంలో మొక్కలా అంటూ అంతా నవ్వారు. ఆ ప్రాజెక్టుకు త్రిపాఠి చెల్లి అహానా అని పేరు పెట్టుకున్నారు. అలా మొదలైన ప్రాజెక్టులో 80 శాతం మొక్కలకూ, 20 భవన నిర్మాణానికి కేటాయించారు. రెండేళ్లు నిర్విరామంగా శ్రమించారు. స్కూల్ అవగానే రిసార్టుకు వెళ్లి అక్కచెల్లెల్లు నాన్నకు సాయం చేసేవారు. శ్రమకు ప్రతిఫలం లభించింది. అహానా రిసార్టు ప్రకృతి వనాన్ని తలపించింది. ప్రస్తుతం ఇక్కడ దాదాపు 4,500 వృక్షాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు ఔషధ మొక్కలే ఎక్కువ. 200 రకాల పక్షులు విడిదిగా వచ్చేవి. చదువు పూర్తయ్యాక రిసార్టు బాధ్యత తీసుకున్న త్రిపాఠి పట్టణాల నుండి వచ్చినవారంతా చెట్లను, మొక్కలను చూసి ప్రశంసిస్తుంటే ఎంతో ఆనందించేది.

## ఆధ్యాత్మికం

# కఠోపనిషత్తు

కఠోపనిషత్తు - శాశ్వత ఆనందం పరీక్షల్లో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులవుతాం, సంతోషం కలుగుతుంది. ఉద్యోగం వస్తుంది. వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మంచి ఇల్లు కొంటాం. అయితే ఇన్ని రకాలుగా కలిగే ఈ సంతోషం కేవలం తాత్కాలికమే, కొద్ది క్షణాలు మాత్రమే ఉంటుంది. ఇది మన అందరికీ అనుభవపూర్వకంగా తెలిసిన విషయమే. మరి శాశ్వత ఆనందం, నిరాటంకమైన ఆనందం లేదా? అది ఎవరికి, ఎప్పుడు కలుగుతుంది? సమాధానం కఠోపనిషత్తులో కనబడుతుంది.

**ఏకోవశీ సర్వభూతాంతరాత్మా**
**ఏకం రూపం**
**బహుధాయః కరోతి**
**తమాత్మస్థం యేను**
**పశ్యంతి ధీరా**
**స్తేషాం సుఖం శాశ్వతం**
**నేతరేషామ్**



ఇది కఠో పనిషత్తులోని పంచమవల్లి 12వ శ్లోకం. భావం: ఆ ఒక్క జగన్ని యామకుని సకల జీవుల అంతరాత్మను తన ఒక్క రూపాన్నే అనేక విధాలుగా కల్పించే దానిని, తమ ఆత్మ యందే ఉన్నదని దర్శించే ప్రాజ్ఞులదే శాశ్వతమైన ఆనందం, ఇతరులది కాదు. (పుట 92 - కఠ ఉపనిషత్తు - శ్రీరామకృష్ణమఠం, మద్రాసు).

పూజలు, పునస్కారాలు, హారతులు, అర్చనలు, యజ్ఞాలు, యాగాలు, దానాలు, ధర్మాలు చేసినా పుణ్యం రావచ్చు.

మనం స్వర్గానికి వెళ్లవచ్చు. అయితే స్వర్గసుఖాలు కూడా తాత్కాలికమే. క్షీణపుణ్యేమర్త్యలోకం విశంతి - పుణ్యంక్షీణిస్తానే మళ్లీ ఈ లోకంలోకి వచ్చి పడతాం. కష్టాల పాలవుతాం.

శాశ్వత ఆనందాన్ని పొందాలంటే మాత్రం సర్వభూతాంతరాత్మలలో ఉన్న ఆ పరమాత్మ మన ఆత్మయేయని గ్రహించి జీవించాలి. అంతర్ముఖులమైతేనే అలా గ్రహించగలం.

**- రాచమడుగు శ్రీనివాసులు**

## మొక్కజొన్నలో పోషకాలెన్నో..

మొక్కజొన్న చౌకగా లభించే పోషకాహారం. ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. మొక్కజొన్న పొత్తులను బొగ్గుల మీద కాల్చినా, నీళ్లలో ఉడికించినా అవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో! సీజన్‌లో లభించే మొక్కజొన్న గింజలు తినడం వలన శరీరానికి లినోలిక్ యాసిడ్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు, ఎ,ఇ, బీ1, బీ6. రైబోఫ్లవిన్, థయమిన్ అనే విటమిన్లు అందుతాయి. మధుమేహం నియంత్రణలో ఉంటుంది. రక్తహీన తగ్గి ఎర్ర రక్తకణాలు వృద్ధి చెందుతాయి. కంటిచూపు మెరగవుతుంది. మొక్కజొన్నలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం మీద ముడతలు రాకుండా చేస్తాయి. ఈ గింజల నుంచి తీసిన నూనె చర్మవ్యాధులకు ఔషధంలా పని చేస్తుంది. మొక్కజొన్న గింజల నుంచి తయారు చేసే పాప్‌కార్న్, కార్న్ ఫ్లేక్స్ పిల్లలలే కాదు పెద్దలూ ఇష్టంగా తింటారు.

## ఆరోగ్య భాగ్యం

# పెరి ఆనల్ ట్యూబర్ క్యులోసిస్ - ఆసన క్షయ



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ఆసనం చుట్టు ఉండే ప్రాంతాన్ని పేరిఆనల్ రీజన్ అంటారు.

క్షయవ్యాధి పెరిఆనల్ రీజన్‌లో రావడం వల్ల దీన్ని పెరిఆనల్ ట్యూబర్ క్యులోసిస్ లేదా ఆనోరెక్టల్ ట్యూబర్ క్యులోసిస్ అని అంటారు. ఇది అరుదుగా 1% మందిలో కన్పించే క్షయవ్యాధి అని చెప్పవచ్చు. ఇది సెకండరీ పల్మోనరీ టివి వల్ల వస్తుంది. ఇది స్త్రీలలో కన్నా పురుషుల్లోనే ఎక్కువగా (4:11) కన్పిస్తుంది. ముఖ్యంగా 5-65 సంవత్సరాల మధ్య వారిలో కన్పిస్తుంది. ఇంతకు ముందు ఆక్టివ్ పల్మోనరీ ఇన్ఫెక్షన్ లేకపోయినా ఇది వచ్చే అవకాశముంది. ఇది ఇన్ఫెక్షవాస్ గ్రాన్యులోమాటస్ డిసీజ్, ట్యూబర్ క్యులార్ భాగంలో వాపు నొప్పితో గట్టిగా ఉన్న నోడ్యుల్ ఏర్పడి తర్వాత అబ్సెస్, కేషియోషన్, సైనస్, ఫిస్టులా ఏర్పడుతుంది.ఇది టి.బి. ఎక్కువగా ఉండే ఎండమిక్ ఏరియాలో వస్తుంది.

ఆసన క్షయ ఏర్పడే ప్రాంతాన్ని బట్టి ఆనల్ ట్యూబర్ క్యులోసిస్, పెరిఆనల్ ట్యూబర్ క్యులోసిస్ అని, ఆంటిరియర్/ పోస్టిరియర్ ఆనల్ ట్యూబర్ క్యులోసిస్ అని, సింగిల్ లేదా మల్టీఫుల్ పిస్టులా అని గుర్తించవచ్చు.

దీన్ని 1970లో మొదట గుర్తించమైనది. ఇంతవరకు ప్రపంచ వ్యాప్తంగా 58-60 కేసుల్ని గుర్తించడమైనది.

ఇది శరీరంలో ఎక్కడైనా టిబి ఉన్నా (ఉదర క్షయ జనేంద్రియా క్షయ) రావచ్చు.

బాసిల్లై ఉన్న స్రావాల్ని (కఫం,మ్యూకస్) బైటికి ఉమ్మివేయకుండా మ్రింగి వేయడం వల్ల వస్తుంది. సెల్ఫ్ ఇనీక్యులేషన్ వల్ల, డైరక్ట్‌గా,రక్తం, లింఫాటిక్స్ ద్వారా రోగ గ్రస్తులతో సన్నిహితంగా ఉండడం వల్ల వ్యాప్తిస్తుంది.

ఆసన చీము మలద్వారం చుట్టు ప్రక్కల ఉన్న కణజాలంతో బాక్టీరియా సంక్రమణ వల్ల కలిగే బాధాకరమైన చీముతో కూడిన గాయమే ఆసన క్షయ అని చెప్పవచ్చు. చూడటానికి ఆసనం దగ్గర రంధ్రం ఏర్పడుతంది. ఇది లోపలి నుంచి బైటికి, బైటి నుంచి లోపలికి 3 %-10 సెం.మీ. ద్వారంగా ఉంటుంది. కొన్ని సార్లు బైట రంధ్రం మూసుకొని ఉంటుంది. దీన్ని బట్టి క్లోజ్డ్ టైప్ లేదా ఓపెన్ టైప్ అని అంటారు. ఇది చికిత్స తీసుకున్నా తగ్గక తరుచుగా వస్తుంటే దాన్ని రికరెంట్‌టైప్ అని అంటారు. ఇది శరీరంలో మూడు విధాలుగా ఏర్పడే అవకాశం ఉంది.

1. హేమరాయిడ్‌లో నోడ్యుల్స్
2. పెరిఆనల్ అబ్సెస్.
3. ఆనల్ ఫిస్టులా (80-90%)

ఇది ఏర్పడే విధానాన్ని బట్టి 3 రకాలుగా ఏర్పడతాయి.

1. అల్సరేటివ్ టైప్: ఇది సర్వసాధారణంగా వచ్చే రకం. బాహ్యంగా కన్పించే అల్సర్స్‌తో అంచులు క్లియర్‌గా ఉంటాయి. ఇది నాన్ హీలింగ్ టైప్. ఇది ఊపిరితిత్తులు, ప్రేవుల్లో ట్యూబర్ క్యులార్ బాసిల్లై ఉన్నప్పుడు వస్తుంది.

2. వెర్యుకస్ టైప్ : ఇది పెరిఆనల్ రీజన్ నుంచి ఆనల్ రీజన్‌కి వ్యాపిస్తుంది. ఇది చూడటానికి పులిపిరిలాగా ఉంటుంది.

3. ల్యూపాయిడ్ టైప్ : ఇది శరీరంలో టి.బి. ఇన్ఫెక్షన్ ఎక్కడున్నా సెకండరీ ట్యూబర్ క్యులోసిస్ వల్ల వస్తుంది. మొదట చిన్నగా గుండ్రంగా ఉండే ఎర్రటి, మెత్తటి నోడ్యుల్ (కాయలాంటి ) ఏర్పడుతుంది. ఈ నోడ్యుల్ మధ్యభాగంలో అల్సర్ ఏర్పడుతుంది.

కారణాలు : (కోన్స్ డిసీజ్, హైడ్రా డెనిటస్, అన్నకోశం యొక్క ఆసన ఫిస్టులా, డైవర్టిక్యులైటిస్, కార్టికోస్టీరాయిడ్స్, ఆంటిబయాటిక్స్ వాడకం, రేడియేషన్ థిరపీ, పోర్టల్ హైపర్ టెన్షన్, ఇన్ఫెక్షువస్ మోనోన్యూక్లియోసిస్, సిరోసిస్, సైటో మెగలేవైరస్, ఆనల్ డిజార్డర్స్, (మొలలు, ఫిషర్, అల్సరేటివ్ కొలైటిస్, పాలిప్స్, ఎడినోమా వంటి ఇదర వ్యాధులు, పల్మానరీ ఇన్ఫెక్షన్ లేకపోయినా వచ్చే అవకాశముంది.

వ్యాధి లక్షణాలు : కూర్చున్నప్పుడు, కదులుతున్నప్పుడు, మలం విసర్జించేటప్పుడు విపరీతమైన నొప్పి రావడం, ఆసనం చుట్టు వాపు, ఎరుపు ఉండి చర్మంలో రంధ్రం వలె కన్పించవచ్చే. ఇవి బల్ మూవ్‌మెంట్స్ వల్ల ఎక్కువవుతాయి. తరుచూ విరేచనాలు కావడం నీరసం, అలసటగా ఉండడం, పొడి దగ్గు తరుచుగా రావడం ఉంటుంది. ఆసనం దగ్గర దురద, ఇరిటేషన్ ఉండడం. మలవిసర్జన ఉంటుంది. ఆసనం దగ్గర దురద, ఇరిరేటేషన్ ఉండడం. మలవిసర్జన బాధకరంగా ఉండడం, చలి జ్వరం, అధిక చెమటలు, ఆయాసం, బరువు తగ్గడం ఉంటుంది. సైనస్, ఫిస్టులా వెర్పడడం , దాని నుండి చీము, మ్యూకస్ కారడం ఉంటుంది. తరచు మలవిసర్జన చేయడం ఉంటుంది. చీము, మ్యూకస్ కారడం ఉంటుంది. తరచు మలవిసర్జర చేయడం ఉంటుంది.

కాంప్లికేషన్స్ : ఆనల్ స్టెనోసిస్, కాంప్లెక్స్ ఫిస్టులా , హేమరాయిడీల్ (తాంబోనిస్, రెక్టల్ సబ్ మ్యూకోసల్ ట్యూమర్, పెరిఆనల్ సెప్సిస్ ఆనల్ ఫిషర్, మలకేన్సర్, ఆనల్ (స్టిక్చర్, ఆనల్ అల్సరేషన్, ఇంగ్వైనల్ ఎడినోపతీ, అప్రయత్నంగా మ్యూకస్, రక్తంతో కూడిన మలవిసర్జన జరగడం ఉంటుంది. నడుం నొప్పివంటి అనేక కాంప్లికేషన్స్ వెర్పడతాయి.

# దహీ బెండీ



**కావాల్సిన పదార్థాలు:**
బెండకాయలు (250గ్రాములు), పెద్ద టమోటాలు- రెండు, పెరుగు (ఒక కప్పు), ఉల్లిపాయలు ముక్కలు ఒక కప్పు, అల్లం వెల్లులి పేస్ట్ - ఒక స్పూను, శనగపిండి-మూడు స్పూన్లు, జీలకర్ర అరస్పూను, కాశ్మీరీ కారం - ఒక స్పూను, పసుపు- పావు స్పూను,గరం మసలా- ఒక స్పూను, క్రీమ్ - రెండు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు, నెయ్యి- ఒక స్పూను, మెంతి పొడి-పావు టీ స్పూను, ఉప్పు - తగినంత, నీళ్లు - తగినన్ని.

**తయారీ విధానం :**
. బెండకాయలను బాగా కడిగి తుడిచి, చిన్నముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను ఒక మూడుడులో నూనెలో వేసి మూతబెట్టాలి. పది నిమిషాల తర్వాత ఈ ముక్కలు మెత్త పడతాయి. మూకుడులో నుంచి బయటకు తీసి చల్లార్చాలి.
. టమోటాలను చిన్న ముక్కలుగా చేయాలి. వీటిని, జీడిపప్పులను ఒక మిక్సి జార్‌లో వేసి ముద్దగా చేయాలి.
.పెరుగును ఒక గిన్నెలో వేసి ఒక స్పూనుతో బాగా తిప్పాలి.
. బెండకాయ ముక్కలు వేయించిన మూకుడులో నెయ్యి వేయాలి. ముందు జీలకర్రను దానిలో వేసి వేయించాలి. ఆ తర్వాత దానిలో ఉల్లిపాయ ముక్కలు వేయాలి. ఉల్లిపాయ ముక్కలు బాగా వేగిన తర్వాత దానిలో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయాలి. ఆ తర్వాత టమోటా, జీడిప్పు ముద్దను వేసి వేయించాలి.
.ఈ మిశ్రమంలో మసాలా, శనగపిండి, ధనియాల పొడి, కారం, పసుపు వేయాలి,ఈ మిశ్రమాన్ని కొద్దిసేపు మగ్గనివ్వాలి. ఆ తర్వాత చల్లార్చిన బెండకాయ ముక్కలు వేయాలి.
. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత దానిలో పెరుగు కలపాలి. అవసరమైతే కొన్ని నీళ్లు కూడా కలపుకోవచ్చు.ఈ మిశ్రమంలో ఉప్పు వేసిన తర్వాత మళ్లీ స్టౌమీద పెట్టి ఇంకొంత సేపు ఉడకనివ్వాలి.
.ఈ మిశ్రమంలో క్రీమ్, తరిగిన కొత్తిమీర వేయాలి. అంతే బెండకాయ పెరుగు కూర రెడీ..
బెండకాయలను ఎక్కువగా వేయించకూడదు. ఎక్కువగా వేగితే రుచి పోతుంది. కూర చల్లారాకే పెరుగు కలపాలి.

# జిపిఒ పోస్టులపై ప్రభుత్వం కసరత్తు

## పూర్వ విఆర్‌ఒ, విఆర్‌ఎల నుంచి మళ్లీ ఆప్షన్లు

**హైదరాబాద్,ఏప్రిల్ 4 ,ప్రభాత వార్త :** గ్రామ పాలన అధికారుల నియమాకానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది, ఇందులో భాగంగా 10,954 పోస్టుల కోసం పూర్వ విఆర్వో, విఆర్‌ఏల నుంచి మళ్లీ ఆప్షన్లు తీసుకుంటోంది. గూగుల్ ఫామ్స్ దరఖాస్తులు పూర్తి చేసి 16వ తేదీలోపు సమర్పించాలని సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ప్రకటన జారీ చేశారు. స్వయంగా సంతకం చేసిన కాపీని సంబంధిత కలెక్టర్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు పూర్తి సమాచారం వెబ్‌సైట్( హెచ్‌టిటిపిఎస్. సి సి ఎల్ ఎ. తెలంగాణ, జివోవి. ఇన్ )లో సభిస్తాయనామ్నరు.జిపివో పోస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే పూర్వ విఆర్వో, విఆర్‌ఏల నుంచి ఆప్షన్లు తీసుకుంది. అయితే ఇప్పుడు మరో సారి గూగుల్ ఫామ్ నింపి సమర్పించాలన్న సూచనల నేపథ్యంలో వారి మధ్య చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వం జీవో నెం 129 జారీ చేయగా పాత సర్వీసులను పరిగణలోకి తీసుకోమని తేల్చి చెప్పింది. దాంతో ఆప్షన్లు ఇచ్చి పూర్వ విఆర్‌వోలు, విఆర్‌ఏలు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు. ఏదో శాఖలో పని చేస్తున్న నేపథ్యంలో సర్వీసు జీరో చేసుకుని రెవెన్యూ శాఖలోకి వెళ్ళడం ద్వారా వచ్చే ప్రతిఫలం ఏమి ఉంటుందని ఆలోచిసునతన్నారు. అనేక మంది విఆర్‌ఏలు కొంత కాలమే పర్మినెంట్ అయ్యారు. ఇందులో ఉన్నత విద్యావంతులు,ఏపిపిఎస్సి ,టిఎస్‌పిఎస్సి ద్వారా పరీక్ష రాసి విఆర్‌ఏలుగా డైరక్టు రిక్రూట్ అయిన వారు కూడా ఉన్నారు. అలాంటి వారు ఇప్పుడు తమ ఉద్యోగ అనుభవాన్ని కోల్పోయేందుకు సిద్దంగా లేరని తెలిసింది. జిపివో పోస్టులకు ఇంటర్‌తో పాటు ఐదేండ్ల రెగ్యులర్ సర్వీసు కూడా ఉండాలని నిబంధన విధించారు. మరి ఐదేండ్ల సర్వీసును పరిగణలోకి తీసుకోక పోవడం ద్వారా ఎంత నష్టం వాటిల్లుతోందో అధికారులు ఆలోచించాలని కోరుతున్నారు. ఈ క్రమంలోనే జిపివో పోస్టులకు ఎంత మంది గూగుల్ ఫామ్ ద్వారా ఆప్షన్లు ఇస్తారో వేచి చూడాలి. జీవో,నియమాక ఉత్తర్వుల్లో గ్రామ పాలనాధికారులకు 9 రకాల విధులను డిజైన్ చేశారు.గతంలో విఆర్‌వో, విఆర్‌ఏలుగా ఉన్నప్పుడు నిర్వహించినవే కావడం గమనార్హం. ప్రభుత్వం రెండు నెలల క్రితమే పూర్వపు విఆర్‌వో, విఆర్‌ఏల నుంచి ఆప్షన్లు స్వీకరించింది. 33 జిల్లాల నుంచి 9654 మంది గూగుల్ ఫామ్‌ల ద్వారా ఆప్షన్‌ళ ఇచ్చారు. 5130 మంది విఆర్‌వోలలో 3534 మంది,16 వేల మంది విఆర్‌ఏలలో 5987 మంది రెవెన్యూలోకి వచ్చేందుకు సిద్దం అయ్యారు. వారందరి వివరాలను సంబంధిత జిల్లా కలెకర్టు పరిశీలించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల గూగుల్ ఫారాలను పరిశీలించి అనుభవజ్ఞులను గుర్తించారు. అయితే రెవెన్యూ పని చేసేందుకు చూపలేదని తెలుస్తోంది. ఇతర శాఖల్లో వివిధ హోదాల్లో రీ ఎంప్లాయిమెంట్ అయిన వారు రెవెన్యూలో మళ్ళీ ఇబ్బందులు ఎదుర్కోవడం దేనికన్న అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. మరి కొందరేమో రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్న తాము ఇప్పుడు శాఖ మారడంతో ఎటువంటి సమస్యలు వస్తాయో అన్న అనుమానంతో ఉన్నారు. ఇప్పుడు సర్వీసు జీరో అనే సరికి గతంలో ఆప్షన్లు ఇచ్చిన వారు పునరాలోచనలో ఉన్నట్లు సమాచారం.



# ఇక 'తిరుమల విజన్-2047' పక్కాగా అమలు!

**- అన్యమతస్థ ఉద్యోగులను బయటకు పంపండి**

**- యేళ్లతరబడి తిష్టవేసిన, తెల్లఏనుగులకు తక్షణం స్థానచలనం**

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్‌టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియను వేగవంతం చేసేదిశగా తిరుమలతిరుపతిదేవస్థానం అడుగులేయనుంది. ఏడుకొండలపై ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించడమే దీని లక్ష్యంగా నిర్ధేశించారు. తిరుమలలోమరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దే పనులు మొదలుకానున్నాయి. రానున్న వార్షిక బ్రహ్మోత్సవాల సమయానికి ఈ ప్రణాళికలు ప్రారంభమయ్యే దిశగా టిటిడి అధికారులు కదలనున్నారు. మహిమాన్వితమైన కలియుగప్రత్యక్షదైవం,కులదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత విశ్వాసం, భక్తిశ్రద్ధలు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ విషయాలపై బుధవారం అమరావతిలోని సచివాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ వి.హర్షవర్ధన్‌రాజు, జెఇఒ వీరబ్రహ్మం, ఎప్‌ఎసిఎ బాలాజీ ఇతర అధికారులతో సుధీర్ఘ సమీక్షలో కీలక నిర్ధేశం చేశారు.

ఇప్పటికే తిరుమలపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించడానికి వీల్లేకుండా చేశారు. రాజకీయనాయకులు ,ప్రజాప్రతినిధులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు వస్తే ప్రత్యేక ప్రోటోకాల్,హంగు ఆర్భాటం ఉండకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని మార్పులు తీసుకువచ్చారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత ,సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు ,వసతి,దర్శనాలను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి టిటిడి అధికారులకు దిశానిర్దేశం కూడా చేయడం విశేషం. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై సిఎం స్పష్టమైన నిర్ధేశం చేశారు. వారిలో మరింతగా ఆనందం కనబడాలని స్పష్టం చేయడం సిఎం ఆశయాలకు దర్పణం, రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలనేది యాక్షన్‌ప్లాన్ . క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందిస్తున్నారు.

**- విజన్‌డాక్యుమెంట్ 2047 లక్ష్యాలు :**

ఆధునిక పట్టణప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళికలు ,వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం ,ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది.

తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా పనిచేయాలనేది సిఎం సూచనలు. తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. దళారీవ్యవస్థను కట్టడిచేసిన విజిలెన్స్ వింగ్ అధికారులు , తిరుమలకు వచ్చే భక్తులు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, పలు రకాల ఆర్జిత సేవలు,అన్ని రకాల దర్శన టిక్కెట్లు, టోకెన్లు సహా తిరుమల,తిరుపతిలో ఉండే వసతి భవన సముదాయాల్లో గదులు బుకింగ్, పొందడం వాటికి ఈకెవైసి ఆధార్ అథెంటిషికేషన్ వ్యవస్థ అమలుచేయాలని సూచించారు.

**- అన్యమత ఉద్యోగులకు కాలం చెల్లినట్లే!:**

హిందూ ఆలయంలో హిందుమతంపై విశ్వాసమున్నవాళ్ళే, ఆచరిస్తున్నవాళ్ళే పనిచేయాలని, దీనికి విరుద్దంగా ఉండేవారిని తక్షణం బదిలీ చేయడానికి సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. టిటిడిలో క్రిందిస్థాయిలో అటెండర్ నుండి డిప్యూటీ ఇఒ హోదా అధికారుల వరకు, టిటిడికి చెందిన పలు కళాశాలలు, విద్యాసంస్థల్లో అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ళు, వైస్‌ప్రిన్సిపాళ్ళు, హాస్టల్ వార్డెన్‌లు ఇలా దాదాపు 300మంది ఉన్నట్లు సర్కార్‌కు నివేదిక,ఇప్పటికే 18మంది అన్యమతస్థులైన ఉద్యోగులను బదిలీ చేసినా కొందరు కుర్చీలు వీడకపోవడంపై సిఎం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం అన్యమతస్థులను సాగనంపాలని ఆదేశించడం ప్రత్యేకత సంతరించుకుంది.

**- తిష్టవేసిన వారిని పంపేయండి:**

టిటిడి నిబంధనల మేరకు దేవుని చెంత భక్తివిశ్వాసాలతో సేవచేసుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి డిప్యూటేషన్ పై వచ్చే ఐఏఎస్, ఐపిఎస్,అటవీశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు, వైద్యఆరోగ్యశాఖలకు చెందిన ఉద్యోగులు రెండేళ్ళపాటు సేవ చేసుకోవాలి. ఆపై వారందరినీ తిరిగి వారివారి మాతృశాఖకు సాగనంపాలనేది ఉత్తర్వులు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో,

వైసిపి టిటిడి పాలకమండలి పెద్దల అడుగులకు మడుగులు వత్తిన, తానా అంటే తందానా అని వంతపాడిన ఉన్నతాధికారులు, అధికారులు ఇంకా కూటమి ప్రభుత్వంలో పదినెలలుగా తిష్టవేసుకుని టిటిడి లో జరిగే అభివృద్ధి, అన్యాయాలు,అక్రమాలపై చర్యలు సమాచారాన్ని వైసిపి పెద్ద లకు(విశ్వాస పాత్రు లుగా )చేరవేస్తున్నారు.

టిటిడి ఉద్యోగులు దీనిపై ఆగ్రహం చెందారు. ఇప్పుడు తాజా సమీక్షలో అలాంటి వారందరికీ, తిష్టవేసిన వైసిపి అధికారులను పంపేయాలని స్పష్టంగా ఆదేశాలివ్వడంతో తిరుపతి జెఇఒ,తిరుమలలో రెవెన్యూ అధికారి, అటవీశాఖ అధికారి, తిరుపతి విఎస్‌ఒ, ఎస్వీబిసిలో తెల్ల ఏనుగులు, టిటిడిలో విశ్రాంత అధికారులు, తెల్ల ఏనుగులు పదుల సంఖ్యలో కుర్చీలు వదలాల్సి వచ్చింది.

# ప్రభుత్వానికి, మావోయిస్టులకు మధ్య చర్చలు జరగాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం



**రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్**

**సైఫాబాద్, ఏప్రిల్ 4 ప్రభాత వార్త:** ప్రభుత్వానికి, మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరగాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. శాంతి చర్చలు జరిగితే పౌర సమాజానికి, దేశానికి మేలు జరుగుతుందని వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పీస్ డైలాగ్ కమిటీ (శాంతి-చర్చల కమిటీ) ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'కేంద్ర ప్రభుతా ్వనికి, మావోయిస్టు పార్టీ మధ్య చర్చలు' అనే అంశంపై జస్టిస్ బి.చంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, సాధినేని వెంకటేశ్వర్‌రావు, జీవన్, గాదె ఇన్నయ్య, చంద్రశేఖర్, ప్రొఫెసర్ తిరుమల్, బాలకిషన్‌రావు, తిరుపతి, ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ తదితరులు ప్రసంగించారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ నాడు రాజ్యం అమాయక పౌరులను కాల్చి చంపి భూటకపు ఎన్‌కౌంటర్లుగా చిత్రికరించిందని ఆరోపించారు. నేడు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీల ఆధీనంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడానికి అమాయకులైన ఆదివాసీలను మావోయిస్టు పేరుతో రాజ్యం హత్యలు చేస్తున్నదని ఆరోపించారు. కార్పోరేట్ సంస్థలకు ఖనిజ సంపదను దోచిపెట్టడం కోసమే కేంద్ర హోం శాఖ మంత్రి అమితషా 2026 నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని బహిరంగంగా పార్లమెంట్ వేదిక ప్రకటన చేయడం దారుణమన్నారు. నక్స్‌లిజాన్ని నిర్మూలిస్తామనే హక్కు రాజ్యానికి లేదన్నారు. ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి కలయిక చర్చలకు అమోదిస్తారా అన్న విషయం అనుమానంగా ఉందన్నారు. చర్చలు ప్రభుత్వం చేస్తుందో, లేదో తెయదు కాని పౌర సమాజం, మేధావులు, కవులు సమాజంలోకి లోతుగా తీసుకువెళ్ళినప్పుడే శాంతి చర్చలు జరిగే అవకాశం ఉందన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న పరిణామాలు తీవ్ర నిర్భంధం నేపథ్యంలో చర్చల ప్రతిపాదన వస్తున్నదని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్య వాతావరణ వస్తుందనే ఒక ప్రయత్నం మాత్రమే చేస్తున్నామని, మనకు మావోయిస్టులు, ప్రభుత్వంపై ప్రేమలు లేవని దీనిని మధ్యవర్తులుగానే చూద్దామని, ప్రభుత్వంతో చర్చలు జరగలన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కాల్పుల విరమణ మాత్రమే అని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.

కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిసు ్టలతోపాటు ఆదివాసీలు, సామాన్య ప్రజలు ఎన్‌కౌంటర్లకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రాణాలను రక్షించేందుకు అనే ప్రాతిపదికన చర్చలు జరగాలన్నారు. జస్టిస్ బి .చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో శాంతి చర్చలు జరగాలనేది తన అభిప్రాయమన్నారు.

# సన్ రైజర్స్ 300 దమ్ము ఏమైంది?



## ఐపిఎల్‌లో ఆదుకోని విధ్వంసకర బ్యాటింగ్ లైనప్

### మూడు సార్లు మట్టికరిచిన టీమ్

**ఢిల్లీ:** ఐపిఎల్-2025 ఆరంభంలో మూడొందలు కొట్టే దమ్మున్న జట్టుగా గుర్తింపు పొందిన సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడు ఓటములను చవిచూసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విధ్వంసకర బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్లలో సన్ రైజర్స్ హైదరాబాద్ టాప్‌లో ఉంటుంది. క్లాసేన్ బ్యాట్ పడితే బంతి మైదానం అవతల పడాల్సిందే, భారీ షాట్లతో బౌలర్లకు హెడెక్ తెప్పించే హెడ్, అభిషేక్ శర్మ, మిడిల్ ఆర్డర్‌లో ఇరగదీసే ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డి, కమిన్స్, ఈ సీజన్‌లో రెచ్చిపోతున్న యువకెరటం అనికేత్ వర్మ ఇలాంటి పటిష్ట బ్యాటింగ్ మిగతా ఏ జట్టులో లేదు. దీంతో ఐపిఎల్ 2025లో 'అబ్ కీ బార్... 300 పార్' (ఈసారి 300+ స్కోరు) ఖాయమని హైదరాబాద్ ఫ్యాన్స్ మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు భావించారు. సన్ రైజర్స్ ఆరంభం అదిరినా తర్వాత మ్యాచుల్లో ప్రదర్శనే ఆందోళన కలిగిస్తోంది. ఈ ఐపిఎల్‌ని 286 పరుగులతో ప్రారంభించింది సన్ రైజర్స్, దీంతో ఈసారి 300 పరుగుల రికార్డు ఈ టీంతోనే సాధ్యమని వాదనకు మరింత బలంపెరిగింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్ టీం ఆటచూసి అందరూ అవాక్కవుతున్నారు. 300 కాదుకదా కనీసం 200 పరుగులు చేయడానికి ఆ టీం ఆపసోపాలు పడుతోంది. ఇలా మూడొందల స్కోరు చేస్తుందనుకున్న హైదరాబాద్ మూడుసార్లు మట్టికరిచింది. వచ్చాడు, కొట్టాడు, వెళ్లాడు యాటిట్యూడే సన్ రైజర్స్ కొంప ముంచుతోంది.

హిట్టింగ్ ఒక్కటి చాలు తమను గెలిపిస్తుందనే మైండ్‌సెట్‌ను సన్ రైజర్స్ మార్చుకోవాలి. సమయోచితంగా ఆడటం నేర్చుకోవాలి. ఇక ఎస్ఆర్‌హెచ్ ఓ ముగ్గురు నలుగురిపైనే ఆధార పడుతుంటుంది. మరీముఖ్యంగా ఓపెనర్ల హెడ్, అభిషేక్ శర్మ, మిడిల్ ఆర్డర్‌లో క్లాసేన్, కమిన్స్, నితీష్ కుమార్‌ల పైనే ఆ జట్టు ఆశలన్నీ. ఈ సీజన్‌లో ఇషాన్ కిషన్‌కూడా ఈ జాబితాలో చేరిపోయారు. వీరిలో ఎవరో ఒకరు బాగా ఆడితే చాలనుకుంటోంది ఎస్ఆర్‌హెచ్. కానీ అందరూ సమిష్టిగా ఆడితే విజయాలని, ఒకరిద్దరి వల్ల వచ్చే అరకొర విజయాలు తాత్కాలికమే తప్ప శాశ్వతం కాదనేది గుర్తెరగాలి. ఇక గతేడాది రికార్డులు కొల్లగొట్టిన ఓపెనర్లు ఈ ఏడాది ఆశించినస్థాయిలో ఆడటంలేదు. మొదటి మ్యాచ్‌లో బాగా ఆడారు కాబట్టే భారీస్కోరు సాధ్యమయ్యింది. కానీ తర్వాత వారు విఫలమవడంతో వరుస ఓటములు చవి చూస్తోంది. దీన్నిబట్టి ప్రత్యర్థులకు ఎస్ఆర్‌హెచ్ బలం ఓపెనర్లే అని అర్థమయ్యింది. అందువల్లే వారి వికెట్లు త్వరగా తీయడం ద్వారా జట్టును దెబ్బతీయవచ్చని తెలిసింది.

దీంతో ఓపెనర్లను టార్గెట్ చేసి హైదరాబాద్ టీంను మట్టికరిపిస్తున్నారు. ఇక వరల్డ్ క్లాస్ బౌలర్లు ఉన్నప్పటికీ సన్ రైజర్స్ బౌలింగ్ విభాగంలో ఇప్పటికీ బలహీనమే. టీమిండియా బౌలర్లు మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆసిస్ బౌలర్లు పాట్ కమ్మిన్స్, ఆడమ్ జంపా వంటివారు ఉన్నా ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించేలా సత్తాచాటడం లేదు. అందువల్లే బౌలింగ్ కంటే ధనాధన్ బ్యాటింగ్ పైనే సన్ రైజర్స్ ఆధారపడుతోంది. ఈ తీరు మారకుంటే ఎస్ఆర్‌హెచ్ గెలవడం చాలా కష్టమనే చర్చ క్రికెట్ వర్గాల్లో సాగుతోంది.



## వరల్డ్ ర్యాంకింగ్స్‌లో.. 127కు దిగజారిన

# భారత్ ఫుట్‌బాల్ జట్టు

### ఫలితాల సాధనలో పురుషుల టీమ్ విఫలం

**న్యూఢిల్లీ:** భారత్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు పరిస్థితి నానాటికి దిగజారుతోంది. ఏడాది కాలంగా అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌ల్లో ఆశించిన ఫలితాలు సాధించడంలో భారత్ పరుషుల జట్టు విఫలమవుతోంది. ఈ నిరాశజనక ప్రదర్శన ప్రభావం ప్రపంచ ర్యాకింగ్స్‌లో భారత్ జట్టుపై చూపించింది. తాజాగా విడుదల చేసిన ప్రపంచ ఫుట్‌బాల్ ర్యాకింగింగ్స్‌లో భారత్ జట్టు 127వ స్థానానికి పడిపోయింది. క్రితం సారి భారత్ జట్టు 126వ స్థానంలో ఉంది. ఇటీవల షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన ఆసియా కప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకుంది. తమ కంటే మెరుగైన స్థానంలో ఉన్న భారత్ జట్టుతో మ్యాచ్‌ను 0-0తో డ్రా చేసుకోవడం బంగ్లాదేశ్ జట్టుకు కలిసొచ్చింది. ర్యాంకింగ్స్‌లో బాంగ్లాదేశ్ రెండు స్థానాల పురోగతి సాధించి 183వ ర్యాంకులో నిలిచింది. అలాగే ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుత విశ్వవిజేత అర్జెంటీనా టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, స్పెయిన్ ఒక స్థానం మెరుగుపరచుకుని 2వ ర్యాంక్‌కు చేరుకుంది. ఇక ఫ్రాన్ ఒక స్థానం పడిపోయి 2వ ర్యాంక్‌లో నిలిచింది. ఇప్పటికే 2026 ప్రంచ కప్ టోర్నీకి అర్హత సాధించిన ఆసియా దేశాలు జపాన్ 15వ స్థానంలో, ఇరాన్ 18వ స్థానంలో ఉన్నాయి. కాగా గత ఏడాది జూన్‌లో భారత్ స్టార్ ప్లేయర్ సునీల్ ఛెత్రి అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుండి వీడ్కోలు తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఫలితంగా సునీల్ జట్టుకు గుడ్ బై చెప్పిన తరువాత భారత్ ప్రదర్శన తీసికట్టుగా మారింది. దాంతో గత నెలలో సునీల్ రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుని మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చాడు. బంగ్లాదేశ్ మ్యాచ్, అంతకు ముందు మాల్దీవులతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టుకు సునీల్ నాయకత్వం వహించాడు. కొత్త కోచ్ మనోలో మార్క్వెజ్ వచ్చాక భారత్ జట్టు ఆడిన 13 మ్యాచ్‌ల్లో ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. భారత్ 1996లో తమ అత్యుత్తమ ర్యాంక్ 94ను సాధించింది. ఆ తర్వాత టీమిండియా తమ అత్యుత్తమ ర్యాంక్‌ను అధిగమించడంలో విఫలమవుతోంది.

## పాకిస్థాన్‌కు భారీ జరిమానా

### ఇప్పటికే వరుస ఓటములతో పరాభవం



**ఢిల్లీ:** వన్డే సిరీస్‌ను కోల్పోయిన బాధలో ఉన్న పాకిస్తాన్‌కు మరో భారీ షాక్ తగిలింది. పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉంది. అయితే పాక్ జట్టుకు ఏదీ కలిసిరావడంలేదు. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను 41తో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తరువాత వన్డే సిరీస్‌లోనూ వరుసగా మ్యాచ్‌లు ఓడిపోతోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే పాక్ కోల్పోయింది. సిరీస్‌ను కోల్పోయిన బాధలో ఉన్న పాకిస్తాన్ ఐసిసి షాక్ తగిలింది. రెండో వన్డేలో పాకిస్తాన్ జట్టు స్లో ఓవర్‌రేటును కొనసాగించింది. నిర్ణీత సమయంలో ఓవర్ల కోటాను పూర్తి చేయనందుకు మ్యాచ్ రిఫరీ పాక్ జట్టుకు మ్యాచ్ ఫీజులో 5 శాతం ఫైన్ పడింది. పాకిస్తాన్ నిర్ణీత సమయానికి కన్నా ఓ ఓవర్ తక్కువగా వేసింది. పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ నేరాన్ని అంగీకరించాడు. శిక్షను అంగీకరించాడు. దీంతో అధికారిక విచారణ అవసరం లేదని ఐసిసి గురువారం ధృవీకరించింది.

# ఇంగ్లాండ్‌కు వరుస షాక్‌లు

## టీమిండియాతో టెస్టు సిరీస్‌కు కష్టాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాతో టెస్టు సిరీస్‌కు సన్నద్ధమవుతున్న ఇంగ్లీష్ జట్టును కష్టాలు వెంటాడుతున్నాయి. టీమిండియాతో స్వదేశంలో జరుగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ పేసర్ మార్క్ వుడ్, స్టోక్స్ సేవలకు దూరమైన ఇంగ్లండ్ తాజాగా మరో ఫాస్ట్ బౌలర్ ఈ జాబితాలో చేరాడు. ఓలీ స్టోన్ గాయం కారణంగా భారత్‌తో సిరీస్‌కు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ధృవీకరించింది. స్టోన్ ఇంగ్లండ్ తరపున ఇప్పటి వరకూ ఐదు టెస్టులు ఆడాడు. గత వేసవిలో ఇంగ్లండ్ జట్టులో రెగ్యులర్‌గా స్టోన్ ఉన్నాడు. అయితే గత నెలలో అతడి కుడి మోకాలికి గాయమైంది. దీంతో రాబోయే 14 వారాల పాటు ఆటకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి తప్పడం లేదు. కానీ భారత్-ఇంగ్లండ్ మధ్య సిరీస్ అగస్టు 4తో ముగియనుంది. మరోవైపు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఫిట్‌నెస్ కూడా ఇంగ్లండ్ జట్టును కలవరపెడుతోంది. స్టోక్స్ ప్రస్తుతం తొడకండరాల గాయంతో బాధపడుతున్నాడు. గత ఏడాది చివరిలో తన గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దీంతో అతడు ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించ లేదు. ఈ పరిస్థితుల్లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాతో తలపడటంపై ఇంగ్లండ్ జట్టు కలవరపాటుకు గురవుతోంది.

# వరల్డ్ బాక్సింగ్ కప్..

# సెమీఫైనల్లోకి భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్-2025 భారత్ బాక్సర్లు దూసుకుపోతున్నారు. బ్రెజిల్‌లో జరిగిన వేర్వేరు బరువు విభాగాల్లో మనీష్ రాథోడ్, హితేష్, అభినాష్ జామ్వాల్ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ ఆధిపత్య విజయాలతో సెమీఫైనల్లోకి చేరుకున్నారు. బ్రెజిల్ జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్ పురుషుల 65 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ అభినాష్ జర్మనీకి చెందిన డేనిస్ బ్రిల్‌ను ఏకగ్రీవ నిర్ణయంతో అలవోక విజయాన్ని సొంతం చేసుకున్నాడు. అలాగే 70 కిలోల విభాగంలో మరో భారత్ బాక్సర్ హితేష్ ఇటలీకి చెందిన గాబ్రియెల్ గైడి రోంటానిని అదే స్కోరుతో ఓడించాడు. ఇక 55 కిలోల విభాగం ఆస్ట్రేలియాకు చెందిన పారిస్ ఒలింపియన్ యూసుఫ్ చోదియాపై భారత్ జాతీయ ఛాంపియన్ మనీష్ రాథోడ్ విజయం సాధించాడు. మూడు రౌండ్లలో ఈ ఇద్దరు బాక్సర్లు హోరా హోరీగా సాగిన ఈ పోటీలో ఉభయులూ సమాన పాయింట్లు సంపాదించారు. దీంతో ఇందులో చూపించిన ప్రతిభ ఆధారంగా ముగ్గురు న్యాయ నిర్ణేతలు మనీష్ గెలుపొందినట్లు ప్రకటించారు. సెమీ ఫైనలోలన రాథోడ్ కజకిస్తాన్‌కు చెందిన నూర్సుల్తాన్ అల్టిన్‌బెక్‌తోను, హితేష్ మకాన్ ట్రోర్‌తోను, జమ్వాల్ ఇటలీకి చెందిన జియాన్‌లుయిగి మలంగాతో తలపడనున్నారు.

# వాణిజ్యం

# ఇన్వెస్టర్లకు రూ.9.5 లక్షల కోట్లు లాస్

**ముంబై, ఏప్రిల్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో భారీ నష్టాలను చవిచూశాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లనూ కుదిపేశాయి. ముఖ్యంగా మెటల్, ఐటి, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లవెత్తాయి. దీంతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 23 వేల దిగువకు చేరింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9.5 లక్షల కోట్లు క్షీణించి రూ.403 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు క్షీణించి 75,364.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 345.65 పాయింట్లు నష్టపోయి 22,904 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.22గా ఉంది. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, అదానీ పోర్ట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. వివిధ దేశాల నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా వాణిజ్య యుద్ధానికి తెరతీశారు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.



ఇప్పటికే కెనడా టారిఫ్‌లను ప్రకటించగా, చైనా, యూరోపియన్ యూనియన్ దేశాల ప్రతీకార సుంకాలకు సిద్ధమవుతున్నాయి. వాణిజ్య యుద్ధాలు ప్రపంచ ఆర్థికంగా ప్రభావం చూపుతాయని, దాని ప్రభావం భారత్‌పైనా ఉంటుందన్న ఆందోళనలు మన మార్కెట్‌లను పడేశాయి. ప్రతీకార సుంకాల మూలంగా అగ్రరాజ్యం మాంద్యంలోకి వెళుతుందన్న భయాలు నెలకొన్నాయి. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసిజి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ 6శాతం, నిఫ్టీ ఫార్మా 4శాతంతో పాటు ఐటి, ఆటో, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి.

## భారీగా పెరగనున్న ఐఫోన్ ధరలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం దెబ్బకు ఆపిల్ సంస్థ విలవిల్లాడనుంది. ఐఫోన్ ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడల్‌ను బట్టి వీటి ధరలు 30-40శాతం వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఐఫోన్లు చైనాలో తయారవుతాయి. దీంతో ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు వీటిపై పడతాయి. ఈ నేపథ్యంలో సంస్థ వీటిని భరించడమా, లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది. చాలా మందికి అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 డాలర్లు అంటే రూ.68 వేలు. ఆపిల్ కనుక పన్నుల భారం వినియోగదారుల పైకి బదలాయిస్తే, ఇది 1,142 డాలర్లకు అంటే రూ.97వేలకు చేరవచ్చని అంచనా. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ 2,300 డాలర్లకు అంటే రూ.2లక్షలకు చేరవచ్చు. గతంలో ఆపిల్ అదనపు పన్నులు తప్పించుకొనేందుకు ప్రత్యేక మినహాయింపులు పొందింది. కానీ ఈసారి అనేవీ లభించేలా లేవు. అమెరికా వ్యాపారసంస్థలు చైనా నుంచి తమ ఫ్యాక్టరీలను తరలించేలా ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అదనపు పన్నులు విధించారు. ఇప్పటికే ఐఫోన్ల విక్రయాలు ప్రధాన మార్కెట్లలో అనుకున్న స్థాయిలో లేవు. దీనికి తోడు తాజా పన్నుల కారణంగా ధరలు పెరిగితే, వాటిపై మరింత ప్రతికూల ప్రభావం పడొచ్చు. దీంతో కస్టమర్లు ఇతర ఆప్షన్లపై దృష్టిపెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆపిల్ ప్రధాన పోటీదారు శాంసంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ఢంకా మోగించిన విషయం విదితమే. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువుపైనా కనిష్టంగా 10శాతం నుంచి గరిష్టంగా 49శాతం వరకు సుంకాలు విధించారు. మనదేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. చైనాపై 34శాతం బాదేశారు. ఐరోపా దేశాలపై 20 శాతం విధించారు.


## ఫార్మా స్టాక్ డీలా

**ముంబై, ఏప్రిల్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగాయి. ఈ నేపథ్యంలో ఫార్మా స్టాక్స్ కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. త్వరలో ఫార్మా ఉత్పత్తులపై సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ ఏకంగా 4.2శాతం పతనమైంది. ఇంట్రాడేలో 20,521.70 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై ఇప్పటికే సుంకాల్ని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో ఫార్మా ఉత్పత్తులు, సెమీ కండక్టర్లపై కూడా పన్ను విధిస్తానని వ్యాఖ్యానించారు. ఫార్మా ఒక ప్రత్యేక వర్గం అని పేర్కొన్న ట్రంప్ ఈ రంగంపై టారిఫ్ అంశం పరిశీలనలో ఉందని తెలిపారు. త్వరలో దీనిపై ప్రకటన వెలువడనుందని పేర్కొన్నారు. పరస్పర సుంకాల్లో ఫార్మాకు మినహాయింపు లభించిందన్నకారణంతో గురువారం ఔషధ రంగ స్టాక్స్ తాజా ప్రకటనతో కుదేలవుతున్నాయి. అరబిందోఫార్మా 6.25శాతం, ఐపిసిఎ లేబొరేటరీస్ 6.51శాతం, లూపిన్ 5.35శాతం, బయోకాన్ 5.05శాతం నష్టపోయాయి. సిప్లా, దివీస్ లేబొరేటరీస్, డాక్టర్‌రెడ్డీస్, సన్‌ఫార్మా షేర్లు దాదాపు 3శాతంమేర నష్టాల్లో ట్రేడయ్యాయి.



## బిలియనీర్లకు రూ.17 లక్షల కోట్ల నష్టం

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు అంతర్జాతీయంగా అనేక ఎక్స్ఛేంజీ మార్కెట్లు కుదేలైన విషయం విదితమే. అటు అమెరికా మార్కెట్లు కూడా భారీగా పతనమయ్యాయి. ఈ ఎఫెక్ట్ బిలియనీర్లపైనా తీవ్రంగానే పడింది. ప్రపంచవ్యాప్తంగా 500 మంది కుబేరుల మొత్తం సంపద 208 బిలియన్ డాలర్లు కరిగిపోయింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.17 లక్షల కోట్లకు పైమాటే. సంపన్నుల సంపద ఈ స్థాయిలో తరగడం గత దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి. ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడైన ఎలాన్ మస్క్ ఆస్తి కూడా భారీగా తగ్గడం విశేషం. ఈ జాబితాలో అత్యధికంగా నష్టపోయింది మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్. ఆయన సంపద ఏకంగా 17.9 బిలియన్ డాలర్ల మేర ఆవిరైంది. జుకర్‌బర్గ్ మొత్తం సంపదలో ఈ నష్టం 9శాతానికి సమానం. ఇక అమెజాన్ షేర్లు 9శాతం మేర కుంగాయి. 2022 ఏప్రిల్ తర్వాత ఈ కంపెనీ షేర్లు ఇంత భారీగా తగ్గడం ఇదే తొలిసారి. దీంతో సంస్థ అధినేత జెఫ్ బెజోస్ వ్యక్తిగత నికర సంపద 15.9 బిలియన్ డాలర్లు తరిగి పోయింది.



టెస్లా షేర్లు 5.5శాతం మేర తగ్గడంతో ఎలాన్ మస్క్ సంపద 11 బిలియన్ డాలర్లు మేర కరిగిపోయింది. డెల్ సిఇఒ మైఖేల్ డెల్ సంపద 9.53 బిలియన్ డాలర్లు, ఒరాకిల్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ల్యారీ ఎలిసన్ ఆస్తి 8.1 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. ఎన్విడియా సిఇఒ జేసెన్ హువాంగ్‌కు 7.36 బిలియన్ డాలర్లు, గూగుల్ మాజీ సిఇఒ ల్యారీ పేజ్‌కు 4.79 బిలియన్ డాలర్లు, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్‌కు 4.46 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటి ల్లింది. ఫ్రాన్స్ సంపన్నుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 6 బిలియన్ డాలర్లు తరిగిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ సూచి వెల్లడించింది.

# బ్యాంకుల ఎఫ్‌డి రేట్లలో కోత

**ముంబై, ఏప్రిల్ 4:** గత కొన్ని నెలలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీరేట్లను అందించిన బ్యాంకులు, ఇప్పుడు రేట్లు తగ్గించడం మొదలుపెట్టాయి. ప్రముఖ బ్యాంకులు ఇప్పటికే వడ్డీ రేట్లను సవరించాయి. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజంహెచ్‌డిఎఫ్‌సి సవరించిన వడ్డీరేట్లు అమల్లోకిరాగా, ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసింది. 2023 ఏప్రిల్‌లో 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను అందిస్తున్న విషయం విదితమే. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ వచ్చే వారం భేటీ కాబోతోంది. 7వతేదీన ఈ భేటీ ప్రారంభమైన 9వ తేదీన నిర్ణయం వెలువడనుంది. రెండునెలల క్రితం జరిగిన ఎంపిసీ భేటీలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గించిన ఆర్‌బిఐ, వృద్ధికి ఊతం ఇచ్చే ఉద్దేశంతో మరోమారు రెపో రేటును తగ్గించే అవకాశం ఉందనన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగ బ్యాంకులైన హెచ్‌డిఎఫ్‌సి, ఎస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింధ్, బంధన్ బ్యాంకులు ఎఫ్‌డి రేట్లను సవరించాయి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెండు ఎంపిక చేసిన కాలవ్యవధులపై ఎఫ్‌డి రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డిపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డిపై 40బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్లలోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్టంగా 7శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. ఎస్‌బ్యాంకు కూడా ఎంపిక చేసిన కాలవ్యవధులపై 0.25శాతం వడ్డీరేట్ల లో కోత పెట్టింది. 12 నుంచి 24 నెలల మధ్య ఇంతకుముందు 8శాతం వడ్డీని అందించగా, ఇకపై 7.75శాతం మాత్రమే ఆఫర్ చేయనుంది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు స్పెషల్ ఎఫ్‌డిలపై అందిస్తున్న వడ్డీరేట్లలో కోత



పెట్టి వాడి గడువును ఈ యేడాది జూన్ 30 వరకు పొడిగించింది. సవరించినరేట్లు అమల్లోకి వచ్చాయి. 333, 555 రోజుల ఎఫ్‌డిలను నిలిపివేసింది. 444 రోజుల కాలవ్యవధిపై వడ్డీరేటును 7.30శాతం నుంచి 7.10శాతానికి, 777 రోజుల కాలవ్యవధిపై 0.75శాతం వడ్డీని తగ్గించి 6.50 శాతానికి, 999రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 30బేసిస్ పాయింట్లు కోతపెట్టి 6.35 శాతానికి పరిమితం చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.